ఈనాడు
కామారెడ్డి
శుక్రవారం 5 జనవరి 2018 16 పేజీలు

విద్యా, వైద్య రంగాలకు ప్రాధాన్యం

బోధన్ సబ్ కలెక్టర్ అనురాగ్ జయంతి

బోధన్, న్యూస్‌టుడే: డివిజన్‌లో విద్య, వైద్య రంగ సమస్యలపై ఎక్కువ దృష్టి సారిస్తానని బోధన్ కొత్త సబ్ కలెక్టర్ అనురాగ్ జయంతి వెల్లడించారు. గురువారం ఆయన ఇక్కడ బాధ్యతలు స్వీకరించి విలేకరులతో మాట్లాడారు. సర్కారు ప్రాధాన్యాలను కొనసాగిస్తూనే తన ప్రాధాన్యాలను అమలు చేస్తానన్నారు. అన్ని మండలాలు పర్యటించి అవగాహన ఏర్పర్చుకుంటానన్నారు. పనిచేసే అధికారులు, ఉద్యోగులకు అండగా ఉంటానని తెలిపారు. 2015 బ్యాచ్ ఐఏఎస్‌కు చెందిన అనురాగ్ జయంతి శిక్షణ ముగించుకొని బోధన్‌లో మొదటి ఉప కలెక్టర్ పోస్టింగ్ పొందారు. బాధ్యతలు స్వీకరించడానికి బుధవారం రాత్రి వచ్చిన ఆయన నీటిపారుదల శాఖ అతిథి గృహంలో బసచేశారు. ఉదయం బదిలీపై వెళుతున్న సిక్తాపట్నాయక్ ఆయన్ను కార్యాలయానికి (మిగతా 2లో)



కొత్త సబ్ కలెక్టర్ అనురాగ్‌ను కరచాలనంతో ఆహ్వానిస్తున్న సిక్తాపట్నాయక్



లూయిస్ బ్రెయిలీని స్ఫూర్తిగా తీసుకొని అంధులు ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని జిల్లా పాలనాధికారి సత్యనారాయణ పేర్కొన్నారు. బ్రెయిలీ జయంతి సందర్భంగా గురువారం అంధులకు పరికరాలు అందజేశారు.


– న్యూస్‌టుడే, కామారెడ్డి కలెక్టరేట్

ఇసుకాసుర రాజ్యం

◆ వాగులను పిండేస్తున్నారు
◆ నిత్యం రూ.71 లక్షల దందా

ఈనాడు, నిజామాబాద్

ఉమ్మడి జిల్లాల్లో ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. మంజీర నదిని ఛిద్రం చేస్తున్నారు. అనుమతుల ముసుగులో కొంత, అనుమతులు లేకుండా మరి కొంత అక్రమ రవాణా చేస్తూ రూ. కోట్లు కొల్లగొడుతున్నారు. ప్రభుత్వ అనుమతుల ముసుగులో ఒకే వే బిల్లుపై కనీసం మూడు, నాలుగు ట్రిప్పుల ఇసుక అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. రెవెన్యూ అధికారుల పర్యవేక్షణ లేక పోవడంతో అక్రమార్కుల ఆగడాలకు అడ్డే లేకుండా పోతోంది. అధికారులు వే బిల్లులు జారీ (మిగతా 2లో)



ఉమ్మడి జిల్లాలో రోజు వారీ ఇసుక దందా

ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల సంఖ్య : 2805
ఒక్క ట్రాక్టరు ఇసుక విలువ : రూ. 3,500
ఖర్చులు పోనూ గిట్టుబాటు అయ్యేది : రూ. 2 వేలు
అక్రమార్కుల జేబుల్లోకి వెళ్తున్నది : రూ. 56.10 లక్షలు


ఇసుక తరలిస్తున్న టిప్పర్ల సంఖ్య : 185
టిప్పరు ఇసుక విలువ : రూ. 10 వేలు
ఖర్చులు పోనూ మిగులుతున్నది : రూ. 8 వేలు
కలుగుతున్న లబ్ధి : రూ. 14.80 లక్షలు



సగమే సాగు

వివరాలు..3లో...

రాశికో మొక్క.. పెంచుకో ఎంచక్కా



వివరాలు..మధ్యపేజీల్లో...



ఈ చెట్లకు సిగ్గెక్కువ!

వివరాలు..14లో...



జాతరొస్తోంది

◆ మేడారం జాతరపై ఆర్టీసీ దృష్టి
◆ ఆదాయం పెంచుకోవడానికి కసరత్తు

న్యూస్‌టుడే, కామారెడ్డి పట్టణం

జన జాతర(మేడారం)కు ఆర్టీసీ సమాయత్తమవుతోంది. రెండేళ్లకోసారి జరిగే మేడారం జాతరకు అధికారులు కసరత్తు ప్రారంభించారు. లక్షలాది మంది భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోంది. ఈసారి ఆదాయాన్ని పెంపొందించుకునేందుకు ప్రత్యేక దృష్టి సారించింది. రెండేళ్ల క్రితం ఉమ్మడి జిల్లాలో రూ. 30.67 లక్షల ఆదాయంతో కామారెడ్డి ఆర్టీసీ డిపో ప్రథమ స్థానంలో నిలిచింది. మిగతా డిపోలు రూ. 15-20 లక్షల మధ్య ఆదాయం సమకూర్చుకున్నాయి. ఈసారి మరింత ఆదాయాన్ని రాబట్టేందుకు కసరత్తు చేస్తోంది.

లక్షలాది మంది భక్తులు హాజరయ్యే మేడారం జాతర ఆర్టీసీకి ఆదాయ వనరు. ఇష్టదేవతల చెంతకు తీసుకెళ్లే క్రమంలో భక్తులు ఆర్టీసీ ప్రయాణాన్ని కోరుకుంటున్నారు. ఈ క్రమంలో రూ. లక్షల (మిగతా 2లో)

ఉద్రిక్తత

కారేగాంలో ఒకరి మృతి

కామారెడ్డి జిల్లా పిట్లం మండలం కారేగాం శివారులో బుధవారం రాత్రి ట్రాక్టర్ ఢీకొనడంతో బోయిని సాయిలు(40) మృతిచెందిన ఘటన తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది.

..వివరాలు.. ప్రధాన సంచిక 3లో...



ఘటన ప్రదేశంలో ఆందోళన చేస్తున్న గ్రామస్థులు



రోదిస్తున్న సాయిలు కుటుంబికులు

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

ఇసుకాసుర రాజ్యం

(మొదటిపేజీ తరువాయి) చేసి తమ పని అయిపోయిందన్నట్లుగా ఉంటున్నారు. వాస్తవానికి వీఆర్వో, సంబంధింత ప్రభుత్వ పనుల పర్యవేక్షణ అధికారి ఇసుక క్వారీ వద్ద మకాం వేసి ఇసుక పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకోవాలి. ఒక వే బిల్లుపై ఒకే ట్రిప్పు ఇసుక తీసుకెళ్లేలా చూడాలి. అయితే ఇందుకు భిన్నంగా వీరు ఇసుక క్వారీల వద్దకు వెళ్లడం లేదు. దీంతో అక్రమార్కులు చెలరేగిపోతున్నారు. ప్రతి ఫలంగా వీరికి టంచనుగా మామూళ్లు ముట్టజెబుతున్నారు.

అక్రమార్కుల దూకుడు

కొన్ని ప్రాంతాల్లో గ్రామాభివృద్ధి కమిటీలు రంగంలోకి దిగి ఇసుక అక్రమ రవాణాదారుల నుంచి ట్రిప్పునకు రూ. 100 చొప్పున వసూలు చేస్తున్నాయి. పలు చోట్ల క్వారీలకు అనుమతులు ఇవ్వకున్నా నిరంతరాయంగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నా అడ్డుకునే నాథుడు లేడు. నీతి, నిజాయితీ ఉన్న రెవెన్యూ సిబ్బంది ఎవరైనా అడ్డుకునేందుకు ప్రయత్నిస్తే దాడులు చేసేందుకు వెనుకాడటం లేదు. ఇసుక దందాలో ఇటు తెరాస, అటు కాంగ్రెస్ నేతలు మిలాఖత్ అయ్యారు. అధికారులు చర్యలకు ఉపక్రమిస్తే బడా నేతల పేరు చెప్పి హల్‌చల్ చేస్తున్నారు. దీంతో వీరు చర్యలు తీసుకునేందుకు వెనుకడుగు వేస్తున్నారు. ఇదే అదునుగా భావించి అక్రమార్కులు చెలరేగిపోతున్నారు.

కొరెగాం ఘటనే ఉదాహరణ

కామారెడ్డి జిల్లా పిట్లం మండలం కొరెగాం వద్ద గురువారం ఇసుక ట్రాక్టరును అడ్డుకునేందుకు ప్రయత్నించిన ఓ వ్యక్తిపై ట్రాక్టరు దూసుకుపోయి దుర్మరణం చెందినట్లుగా గ్రామస్థులు చెబుతున్నారు. రహదారి పక్కన ఉండగా ట్రాక్టరు ఢీకొట్టినట్లుగా కేసు నమోదైనప్పటికీ ఈ వ్యవహారంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ప్రగతి పేరు చెప్పి

నాళేశ్వర్ వాగు నుంచి నిజామాబాద్ అర్బన్‌లో రెండు పడకల ఇళ్ల నిర్మాణానికి, జిల్లా కేంద్రంలో కలెక్టరు కార్యాలయం నిర్మాణానికి, నిజాంసాగర్ కాలువల ఆధునికీకరణ పనులకు రోజూ 60 టిప్పర్ల ఇసుక కేటాయించారు. అయితే ఇది కాదని అక్రమంగా 150 ట్రిప్పుల ఇసుక అక్రమంగా తరలిస్తున్నారు.



బీర్కూరు మండలం కిష్టాపూర్ వద్ద మంజీరలో ఇసుక తరలిపోగా ఏర్పడిన గోతుల్లో చేరిన నీరు

బురిడీకొట్టించి

మాక్లూరు మండలం వల్లభాపూర్ వద్ద ఇసుక తవ్వకాలను అడ్డుకునేందుకు అధికారులు వెళితే ఇసుకాసురులు చురుగ్గా వ్యవహరించి 150 మీటర్ల దూరంలో జన్నపల్లి శివారులోకి వాహనాలను మళ్లిస్తున్నారు. జన్నపల్లి నవీపేట మండలంలో ఉండటంతో మాక్లూరు అధికారులు తమ పరిధి కాదని వెనుతిరుగుతున్నారు. జన్నపల్లి వద్ద తవ్వకాలు చేస్తుండగా నవీపేట మండల అధికారులు వస్తే పక్కనే ఉన్న వల్లభాపూర్ శివారుకు తరలిస్తున్నారు. అక్కడి అధికారులు తమ పరిధి కాదని వెనక్కు వస్తున్నారు. ఒకవేళ వారు ప్రశ్నిస్తే తమ పరిధి కానప్పుడు ఎందుకు జోక్యం చేసుకుంటున్నారంటూ దురుసుగా వ్యవహరిస్తున్నారు. దీంతో అధికారులు నిస్సహాయస్థితిలో ఉంటున్నారు. వాగులోకి వెళ్లేందుకు వీలుగా ఏకంగా రహదారి నిర్మించడం గమనార్హం.

ఇసుక తరలింపు కేసులు..జరిమానా

ఏడాది	కేసుల సంఖ్య	జరిమానా వసూలు (రూ.)
2015-16	331	51,66,514
2016-17	119	12,98,630
2017-18	148	19,59,476

కామారెడ్డి జిల్లాలో 2016 అక్టోబరు 11 నుంచి ఇప్పటి వరకు 25 కేసులు నమోదు చేశారు. రూ. 25 లక్షల జరిమానా విధించారు.

కాపు కాసి వసూళ్లు

మోర్తాడ్ మండలం సుంకేట్, ధర్మోర సమీపంలో ఉన్న వాగు నుంచి ఇసుక తీసుకెళ్లే ట్రాక్టర్ల నుంచి ఈ గ్రామాలకు చెందిన కొందరు వ్యక్తులు ముఠాగా ఏర్పడ్డారు. పెద్దవాగు వద్ద కాపు కాసి ఒక్కో ట్రిప్పునకు రూ. 1000 చొప్పున వసూలు చేస్తున్నారు. రసీదు ఇచ్చి ఇసుక నింపుకొని గ్రామం నుంచి బయటకు వెళ్లేటప్పుడు వెనక్కు తీసుకుంటున్నారు. వాగులోకి ట్రాక్టర్లు వెళ్లేందుకు వీలుగా రహదారి సౌకర్యం ఏర్పాటు చేసినందుకు వసూళు చేస్తున్నట్లు బాహాటంగా చెబుతున్నారు.

* ధర్పల్లి మండలం మైలారం వాగు నుంచి ప్రభుత్వ పనులకు ఇసుక తరలింపు అనుమతులు ఇచ్చారు. అనధికారికంగా 20 ట్రిప్పులు తరలిపోతుంది. ఒక్కో ట్రిప్పునకు రూ. 600 చొప్పున గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ముఠాగా ఏర్పడి వసూళు చేస్తున్నారు. ఇప్పటి వరకు రూ. 40 లక్షల వరకు వసూలు చేశారు.

రాత్రివేళ రెచ్చిపోతున్నారు

ప్రభుత్వ పనులకు సంబంధించిన నిర్మాణాలకు బిచ్కుంద మండలం హస్గుల్ క్వారీలో ఇసుక తరలింపునకు అనుమతులు ఇస్తున్నారు. మంగళ, శుక్రవారాల్లో తరలించాలి. నిబంధనలకు విరుద్ధంగా రోజూ చీకటి పడగానే అక్రమ రవాణా సాగుతోంది. అనుమతులు ఇచ్చిన రోజున కూడా రాత్రివేళ్లలో తరలింపు జరుగుతోంది. ఖత్‌గాం, కుర్లా, సిర్పూరుల నుంచి రాత్రి, పగలు తేడా లేకుండా ఇసుక అక్రమ రవాణా కొనసాగుతోంది.

బాన్సువాడలో చోటా నాయకుడి ఆగడాలు

బాన్సువాడ పట్టణంలో ప్రైవేటు నిర్మాణాలు చేపట్టేవారు ఎవరైనా సరే అధికార పార్టీకి చెందిన ఓ చోటా నాయకుడిని కలిస్తే క్షణాల్లో ఇసుక ఇంటి ముందు ఉంటుంది. ఈయన ప్రభుత్వ పనుల పేరుతో అడ్డగోలుగా అనుమతులు తీసుకుని వీటి ముసుగులో ఇసుకను బయట విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ట్రాక్టరు ఇసుక రూ. 3,500 చొప్పున విక్రయిస్తున్నారు. బీర్కూరు, కిష్టాపూర్‌లకు చెందిన పలువురు ట్రాక్టర్ల యజమానులతో ఈయన కుమ్మక్కై దందా సాగిస్తున్నారు.

మరో సారి పరిశీలన చేస్తాం:

రవీందర్‌రెడ్డి, ఇన్‌ఛార్జి కలెక్టర్, నిజామాబాద్

నిజామాబాద్ జిల్లాలో అనుమతి ఉన్న చోట మాత్రమే ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయి. అక్రమంగా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవు. మరోసారి అధికారులతో సమావేశమై ఈ విషయంపై చర్చిస్తాం.

రెండు చోట్ల మాత్రమే అనుమతి

సత్యనారాయణ, కలెక్టర్, కామారెడ్డి

కామారెడ్డి జిల్లాలో తుజాల్‌పూర్, బీర్కూర్ మండలంలో మాత్రమే అనుమతి ఉంది. జిల్లాలో ఇసుక అక్రమ రవాణా కొనసాగడం లేదు.



ఇసుక తరలించే కాకి వాగు



సాయిలు మృతి సంఘటన ప్రదేశం



కాకి వాగులో ఇసుక తరలించే ప్రాంతాన్ని పరిశీలిస్తున్న బాన్సువాడ గ్రామీణ సీఐ శ్రీనివాస్‌రావు

జాతరొస్తోంది

(మొదటిపేజీ తరువాయి) ఆదాయాన్ని ఆర్జించేందుకు ఆర్టీసీకి కలిసి వచ్చే అంశం. ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి 2 వరకు జరగనున్న జాతరకు ఆయా ప్రాంతాల నుంచి భక్తులు తరలి వస్తుంటారు. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలతో పాటు పొరుగు జిల్లాల నుంచి ఉభయ జిల్లాల మీదుగా ప్రయాణం చేస్తుంటారు. నిజామాబాద్, కామారెడ్డి, ఆర్మూర్, బోధన్ డిపోల పరిధిలో మేడారం జాతరకు వెళ్లేవారు తక్కువే అయినా తిరుగు పయనంలో ఆర్టీసీ బస్సులను ఆశ్రయిస్తున్నారు. మేడారం నుంచి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాకేంద్రాలకు వెళ్లేందుకు వేల సంఖ్యలో ప్రయాణికులు వస్తుంటారు. 8 ఏళ్ల నుంచి మేడారం జాతరకు వెళ్లేవారి సౌకర్యార్థం ఆర్టీసీ పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోంది.

ఉభయ జిల్లాల్లో పరిస్థితి ఇదీ

☛ 6 డిపోలు, 650 బస్సులు ఉన్నాయి.

☛ రెండేళ్ల క్రితం కామారెడ్డి, నిజామాబాద్ డిపోల పరిధిలో 78 బస్సులను ఏర్పాటు చేశారు.

☛ ఆర్మూర్, బోధన్ పట్టణాల పరిధిలోని డిపోల్లో 40 బస్సులను తిప్పారు.

☛ ఈసారి పరిస్థితిని బట్టి వాటి సంఖ్యను పెంచనున్నారు.

ప్రాంతీయ అధికారులతో సమీక్ష

☛ ఆయా డిపోల మేనేజర్లతో ప్రాంతీయ కార్యాలయంలో ఉన్నతాధికారులు సమీక్ష నిర్వహించనున్నారు.

☛ ఏ మార్గాల్లో ఎన్ని బస్సులను తిప్పాలో నిర్దేశించనున్నారు.

☛ గత లోటుపాట్లను అధిగమించేందుకు ప్రణాళిక రచించనున్నారు.

☛ ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా సేవలందించేందుకు అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లలో నిమగ్నమైంది.

ఈ నెల 27 నుంచి

☛ మేడారం జాతరకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం బస్సుల రాకపోకలు సాగించేందుకు ఈ నెల 27 నుంచి ఆర్టీసీ ఆపరేషన్ ప్రారంభించనుంది.

☛ ఆయా డిపోలకు నిర్ణీత లక్ష్యాలను నిర్దేశించనుంది.

☛ ఆదాయం ఎక్కువ తెచ్చే డిపోలకు ప్రోత్సాహకాలను ఇవ్వనుంది.

☛ ఉత్తమ సేవలందించే సిబ్బందికి తగిన గుర్తింపు ఇవ్వడానికి సమాయత్తమవుతోంది.

పక్కాగా ఏర్పాట్లు : జనార్దన్, డీఎం

ఈసారి మేడారం జాతరకు పక్కాగా ఏర్పాట్లు చేస్తున్నాం. ఆయా మార్గాల్లో బస్సులను తిప్పడానికి ముందే ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నాం. ఈ విషయంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పకడ్బందీ చర్యలు చేపడతాం.

వివరాలివి

★ ఉభయ జిల్లాల నుంచి తరలే భక్తులు:	1.2లక్షలు(అంచనా)
★ ఏర్పాట్లు చేస్తున్న మొత్తం బస్సులు:	168
★ 2016లో కామారెడ్డి డిపో ఆదాయం:	రూ. 30.67 లక్షలు
★ నిజామాబాద్1 డిపో:	రూ. 26.52 లక్షలు
★ నిజామాబాద్2 డిపో:	రూ. 15లక్షలు

విద్యా, వైద్య రంగాలకు ప్రాధాన్యం

(మొదటిపేజీ తరువాయి) తోడ్కొని వచ్చారు. ఛార్జి అప్పగించాక శుభాకాంక్షలు తెలిపి విధుల నుంచి రిలీవ్ అయ్యారు. కార్యాలయం ఉద్యోగులను కొత్త సబ్ కలెక్టర్‌కు పరిచయం చేశారు. డివిజన్‌లోని తహసీల్దార్లు ఉన్నారు. రోజంతా ఆయా శాఖల అధికారులు వచ్చి అనురాగ్‌ను కలిసి పరిచయం చేసుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

పోసానిపేట్(రామారెడ్డి), న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన రామారెడ్డి మండలం పోసానిపేట్ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం సదాశివనగర్ మండలం అమర్లబండ గ్రామానికి చెందిన బల్వంత్(32) రామారెడ్డిలోని బంధువుల ఇంటికి ద్విచక్రవాహనంపై బయలుదేరాడు. పోసానిపేట్ గ్రామ శివారులో డబుల్ రోడ్డు పనులు కొనసాగుతున్నాయి. పనుల్లో భాగంగా కల్వర్టుకు గుంతను తీయడంతో రాత్రి సమయంలో కనపడకపోవడంతో గుంతలో పడి మృతి చెందాడు. గుంతకు ముందు భాగంలో సూచిక బోర్డులు లేకపోవడం ప్రమాదం జరిగిందని స్థానికులు వాపోయారు.



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బల్వంత్

సగమే సాగు

- ఆరుతడి అందనంత దూరం
- ఆలస్యంగా నీరు వదలడమే కారణం
- ఊపందుకుంటున్న వరినాట్లు

– న్యూస్‌టుడే, నిజామాబాద్ వ్యవసాయం

యాసంగి సీజన్ ప్రారంభమై మూడు నెలలు కావస్తోంది. ఇప్పటికీ ఇంకా సాగు పుంజుకోలేదు. వ్యవసాయశాఖ ప్రాథమిక అంచనాలు కూడా తలకిందులయ్యాయి. జిల్లావ్యాప్తంగా 1.60 లక్షల హెక్టార్లలో సాగు చేస్తారనుకుంటే కేవలం 53 వేల హెక్టార్లలోనే పంటలేశారు. ఆరుతడి పంటలు ఆశించినంత పండించడం లేదు. ఇక అంచనాలకు మించి అనుకున్న వరి సాగు ఇప్పుడిప్పుడే ఊపందుకుంటోంది. మరో పక్షం రోజుల్లో పూర్తినాట్లు పడిపోతే ఎంతవరకు సాగు లక్ష్యాలను అందుకున్నామనేది స్పష్టం కానుంది.

ఆరుతడి అంతంతే..

జిల్లాలో వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలేయాలని ప్రభుత్వ యంత్రాంగం విస్తృత ప్రచారం నిర్వహించింది. అయితే 12 వేల హెక్టార్లలో వేస్తారని భావించిన మొక్కజొన్న 4,647 హెక్టార్లకే పరిమితమైంది. ఇక పొద్దుతిరుగుడు సాగు జిల్లాలో సాధారణ విస్తీర్ణం 5,871 హెక్టార్లు ఉండగా ఈ సీజన్‌లో 800 హెక్టార్లు వేస్తారని అంచనా వేశారు. కానీ అందులో కనీసం 3 శాతం కూడా చేరుకోకపోవడం విస్మయానికి గురిచేస్తోంది. శనగ, కుసుమ పంటలైన సమృద్ధిగా పండిస్తారనుకుంటే అందులో సగం కూడా సాగుకు నోచుకోలేదు.

పప్పుదినుసులను పాతరేశారు..

జిల్లాలో బోధన్, రెంజల్, నవీపేట, ఎడపల్లి, ఆర్మూర్, జక్రాన్‌పల్లి, తదితర మండలాల్లో విరివిరిగా పప్పుదినుసులు పండించేవారు. కందులు ఖరీఫ్‌లోనే సాగు చేస్తుండగా, ఈ సీజన్‌లో మినుము, పెసర పంటలు ఎక్కువగా వేసేవారు. ఈ రెండు పంటలు కలిపి సుమారు వేయి హెక్టార్లు ఉంటుందని అధికారులు బావించారు. కనీసం 300 హెక్టార్లు వేయడానికి కూడా ముందుకు రాలేదు. ఆర్మూర్ డివిజన్‌లో కనీసం పాతిక హెక్టార్లు కూడా సాగు చేయలేదంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతుంది.

చి'వరి' పంటపైనే ఆశలు..

జిల్లాలో ప్రధానంగా పండే పంట వరి. సాధారణ సగటు విస్తీర్ణం 51,923 హెక్టార్లు కాగా గతేడాది 99,526 హెక్టార్లలో సాగు చేసి ఔరా..! అనిపించారు. అదే తీరుగా ఈ ఏటా యాసంగిలో కూడా ఒక లక్ష హెక్టార్లు ఉంటుందని అంచనా లేశారు. అయితే ఇప్పటివరకు కేవలం 20 వేల హెక్టార్లలోపే సాగైంది. అంటే పాతికశాతం కూడా లక్ష్యాన్ని చేరలేదు.


వరినాట్లకు సిద్ధమవుతున్న పంట పొలాలు

ప్రాజెక్టులు, ఎత్తిపోతల నుంచి ఆలస్యంగా నీటి విడుదల కావడంతో నార్లు ఆలస్యంగా పోశారు. ఇప్పుడిప్పుడే నాట్లు ఉపందుకున్నాయి. జలాశయాల్లో నీరున్నప్పటికిని బోర్లలో భూగర్భజలాలు పడిపోతుండడం రైతులను కలవరపెడుతోంది. ఈ సీజన్‌లో చివరి వరకు కనీసం 80 వేల హెక్టార్లలో వరి వేయవచ్చని భావిస్తున్నారు.

మంత్రి మాటలు బేఖతార్..

సమృద్ధిగా నీరున్న చోట వరితో పాటు ఇతర పంటలేసుకునే రైతులు నవంబరు నెలాఖరుకల్లా వేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి పదేపదే సూచించారు. జనవరి వరకు ఆలస్యంగా నాటితే మార్చి-ఏప్రిల్‌లో వచ్చే వడగండ్లు, అకాల వర్షాల భారినపడే ప్రమాదం ఉందని గుర్తుచేశారు. అయినా రుద్రూర్, వర్ని, కోటగిరి, బోధన్, నిజామాబాద్‌రూరల్ మండలాలు మినహాయిస్తే ఎక్కడా ముందస్తుగా నాట్లు వేయలేదు. ఇప్పుడిప్పుడే పనులు ముమ్మరం చేశారు. మరో పక్షం రోజుల వరకు కొన సాగే అవకాశం ఉంది. వ్యవసాయశాఖ ఎంత చెప్పిన రైతాంగం కూడా పెడచెవిన పెట్టడంతో రానున్న రోజుల్లో వచ్చే ఉపద్రవాన్ని ఎలా తట్టుకుంటారనేది వేచిచూడాలి.

జిల్లాలో ప్రధాన పంటల యాసంగి సాగు (హెక్టార్లలో)

పంట	అంచనా విస్తీర్ణం	ఇప్పటివరకు సాగైంది
వరి	1,00,000	18,842
మొక్కజొన్న	12,000	4,647
శనగ	12,000	9,812
జొన్న	5,000	102
పెసర	500	172
మినుము	600	136
వేరుశనగ	500	257
పొద్దుతిరుగుడు	800	24
నువ్వులు	4,000	329
కుసుమ	800	284
గోధుమ	100	13
ఇతరములు	23,200	18,439
మొత్తం	1,60,000	53,057



నాట్లు పూర్తయితే స్పష్టత

జిల్లాలో ఈ సీజన్‌లో అత్యధికంగా వరిపంటపైనే రైతులు ఆసక్తి చూపుతున్నారు. బోర్లలో, చెరువులు, ప్రాజెక్టుల్లో నీరుండడంతో నార్లు పోశారు. మరో పక్షం రోజులైతే నాట్లు పూర్తవుతాయి. అప్పుడే ఎంతమేర సాగైందనేది స్పష్టత వస్తుంది. ఆరుతడి పంటలేస్తే అనేక ప్రయోజనాలుంటాయని రైతులకు ఎంత చెప్పినా సాంప్రదాయ పంటలనే సాగు చేస్తున్నారు. వేసిన పంటలకు ఎరువులు, విత్తనాలను సమృద్ధిగా అందుబాటులో ఉంచాం.

- వాజిద్‌హుస్సేన్, జిల్లా వ్యవసాయాధికారి

జిల్లాలో యాసంగి సాధారణ సగటు విస్తీర్ణం: 1,07,908 హెక్టార్లు	గతేడాది సాగైంది: 1,46,498 హెక్టార్లు	వ్యవసాయశాఖ ఈ సీజన్ ప్రతిపాదన: 1,60,000 హెక్టార్లు	ఇప్పటివరకు సాగైంది: 53,057 హెక్టార్లు

8న చలో కామారెడ్డి

కామారెడ్డి గ్రామీణం, న్యూస్‌టుడే: ఆటో, ట్రాలీ డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలని తలపెట్టిన చలో కామారెడ్డి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సిద్ధిరాములు పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ నెల 8న ఆర్డీవో కార్యాలయం నుంచి కలెక్టరేట్ కార్యాలయం వరకు ర్యాలీ ఉంటుందని, కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపడతామని పేర్కొన్నారు. రవాణా రంగంలో ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఎంఆర్ చట్టం బిల్లును వెనక్కి తీసుకోవాలని కోరారు. ప్రమాదంలో మరణించిన ఆటో కార్మికులకు రూ.10 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండు చేశారు. ప్రభుత్వం ఆటో కొనుగోలుకు వడ్డీలేని రుణాలు పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నాగులు, ప్రధాన కార్యదర్శి నర్సింలు, శేఖర్, దాదు, రాజేందర్, సాయిలు, లింగం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


గోడప్రతులను ఆవిష్కరిస్తున్న ఆటో, ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ నాయకులు


సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి

నేడు న్యాయవాదుల ఫెడరేషన్ అధ్యక్షుడి రాక

నిజామాబాద్ న్యాయవిభాగం, న్యూస్‌టుడే: నిజామాబాద్ జిల్లా న్యాయవాదులతో రాష్ట్ర న్యాయవాదుల ఫెడరేషన్ అధ్యక్షుడు హరిమోహన్‌రెడ్డి శుక్రవారం సమావేశం కానున్నట్లు జిల్లా న్యాయవాదుల ఫెడరేషన్ అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శుక్రవారం 12.30 గంటలకు జిల్లా న్యాయసేవా సంస్థ భవన్‌లో ఫెడరేషన్ అధ్వర్యంలో న్యాయవాదుల సమస్యలపై చర్చించనున్నట్లు చెప్పారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ న్యాయవాదులతో పాటు బోధన్, ఆర్మూర్, బాన్సువాడ, కామారెడ్డి, బిచ్కుంద, ఎల్లారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఆర్‌ఎస్‌ఎల్‌గౌడ్, విఘ్నేశ్, ప్రేమ్‌శాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

తొలగించిన సీఆర్‌పీలను తీసుకోవాలి

కంఠేశ్వర్, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్ర సర్వశిక్ష అభియాన్ పథకం నందు ఐదు సంవత్సరాలుగా కాంప్లెక్స్ పాఠశాలల్లో క్లస్టర్స్ రిసోర్స్ పర్సన్స్(సీఆర్‌పీ) 16 మందిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్(డీటీఎఫ్) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.విజయరామరాజు, ఆర్.రాజన్నలు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సీఆర్‌పీలను తప్పించడం అక్రమమని, వారు న్యాయం కోసం హైకోర్టుకు వెళ్లగా కోర్టు వారిని తీసుకోవాలని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిందని గుర్తుచేశారు. అయినప్పటికీ వారిని విధుల్లోకి తీసుకోలేదన్నారు. ఇంత జరిగినా పరిష్కారానికి చొరవ చూపకుండా అందుకు విరుద్ధంగా కాంప్లెక్స్ పాఠశాలల్లో ఇతర మండలాలకు చెందిన సీఆర్‌పీలను వర్క్ అడ్జెస్ట్ కింద నియమించే ఉత్తర్వులు ఇచ్చారని, దాన్ని ఉపసంహరించుకోవాలని పేర్కొన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

శివాజీనగర్, న్యూస్‌టుడే: నిజామాబాద్ జిల్లాలోని నిరుద్యోగ శారీరక, అంధ, బధిర వికలాంగులు వివిధ పోటీ పరీక్షలకు ఉచితంగా(ప్రీ-ఎగ్జామ్) కోచింగ్ ఇవ్వడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమాధికారిణి స్రవంతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ, డిగ్రీ సమానమైన కోర్సుల్లో ఉత్తీర్ణులైన వారు అర్హులని తెలిపారు. మూడు నెలల పాటు మేనేజింగ్ డైరెక్టర్, తెలంగాణ వికలాంగుల సహకార సంస్థ, హైదరాబాద్‌లో శిక్షణ ఉంటుందన్నారు. ఆసక్తి గల నిరుద్యోగ వికలాంగులు నిర్ణీత దరఖాస్తులను జిల్లా సంక్షేమాధికారి కార్యాలయంలో పొందవచ్చన్నారు. దరఖాస్తుకు ధ్రువపత్రాలను జతపరిచి ఈ నెల 20లోపు అక్షర ప్రణాళిక భవన్, కలెక్టరేట్ ప్రాంగణంలో అందజేయాలని కోరారు. మరిన్ని వివరాలకు www.tvcc.tela ngana.gov.in వైబ్‌సైట్‌లో , 08462-251690 ఫోన్ నంబరును సంప్రదించాలన్నారు.

వీఆర్‌ఏను హత్యచేసిన వారిని శిక్షించాలి

ఇందూరు సిటీ, న్యూస్‌టుడే: పిట్లం మండలంలో ఇసుక అక్రమ తవ్వకాలను అడ్డుకోబోయిన వీఆర్‌ఏను ట్రాక్టరుతో గుద్ది హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం డిమాండు చేసింది. వీఆర్‌ఏ హత్యను నిరసిస్తూ వీఆర్‌ఏల సంఘం ఆధ్వర్యంలో గురువారం నిరసన తెలిపారు. నిజామాబాద్‌లోని సౌత్, నార్త్ మండల తహసీల్దార్లు ప్రశాంత్, సుదర్శన్‌లను వేర్వేరుగా వినతిపత్రాలు అందించారు. నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దయాసాగర్, అబ్బయ్య, అనిల్, సాయిలు, బాబు, జనార్ధన్, రాఘవేందర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.


సౌత్ మండల తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న వీఆర్‌ఏలు

ఎక్సైజ్ సిబ్బందికి రాష్ట్రస్థాయి పురస్కారాలు

శివాజీనగర్, న్యూస్‌టుడే: గుడుంబా నియంత్రణలో సమర్థవంతంగా పనిచేసిన ఉమ్మడి జిల్లాలోని ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖకు చెందిన ఏడుగురు సిబ్బందిని డైరెక్టర్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ అకున్ సబర్వాల్ మెమెంటో, ప్రశంసాపత్రాలతో గురువారం హైదరాబాద్‌లో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిప్యూటీ కమిషనర్ నుంచి కానిస్టేబుల్ వరకు సిబ్బంది అంతా చిత్తశుద్ధితో పనిచేసి వందశాతం గుడుంబా నియంత్రణ చేశారని కొనియాడారు. పురస్కారాలు పొందిన సిబ్బందిని నిజామాబాద్ డిప్యూటీ కమిషనర్ డేవిడ్ రవికాంత్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ అభినందించారు.


అకున్ సబర్వాల్‌తో పురస్కారాలు అందుకున్న సిబ్బంది

రాష్ట్ర పురస్కారాలు పొందిన సిబ్బంది

- ★ మహ్మద్ సాదిక్ అలీ, ఏసీ ఎన్‌ఫోర్స్‌మెంట్, నిజామాబాద్
- ★ మధుబాబు, ఏసీ ఎన్‌ఫోర్స్‌మెంట్, నిజామాబాద్
- ★ పటేల్ బానోత్, ఎస్‌హెచ్‌వో, మోర్తాడ్
- ★ నాగరాజు, ఎస్‌హెచ్‌వో, కామారెడ్డి
- ★ ధర్మేందర్, ఏసీ ఎన్‌ఫోర్స్‌మెంట్, నిజామాబాద్
- ★ కవిత, డీటీఎఫ్, నిజామాబాద్
- ★ అవినాష్, ఎస్‌హెచ్‌వో, ఎల్లారెడ్డి

(Dwaraka) https://t.me/telugudailynews

కామారెడ్డి

6న ముత్యంపేటలో భజన పోటీలు

ముత్యంపేట(దోమకొండ), న్యూస్‌టుడే: దోమకొండ మండలం ముత్యంపేటలోని వీరాంజనేయస్వామి ఆలయం ఆవరణలో శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల ఉమ్మడి జిల్లా సంఘం ఆధ్వర్యంలో భజన పోటీలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. దోమకొండ, బీబీపేట మండల స్థాయి భజన కళాకారులు ఈ పోటీల్లో పాల్గొనాలని వారు కోరారు.

ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించుకోవాలి

కామారెడ్డి, న్యూస్‌టుడే: రైతులు తమ బోరుబావుల వద్ద అమర్చిన ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించుకోవాలని కామారెడ్డి మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ నిట్టు లింగారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు సరఫరా చేస్తోందన్నారు. ఇందుకు రైతులు తమ వంతుగా సహకారం అందించాలని కోరారు.

విద్యార్థులకు అభినందన

కామారెడ్డి క్రీడావిభాగం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని డైయిరీ టెక్నాలజీ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీల్లో ప్రతిభ చాటారు. కళాశాల డీన్ మహేందర్, వ్యాయామ ఉపాధ్యాయుడు రవీందర్‌రెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమాధికారి శ్రీపాద్, ఆచార్యులు వారిని గురువారం అభినందించారు. అథ్లెటిక్స్, టెన్నికాయిట్, సాంస్కృతిక పోటీలతో పాటు 20 విభాగాల్లో పాల్గొని పతకాలు సాధించినట్లు పేర్కొన్నారు. చక్కని ప్రతిభ చాటిన ఎం. నవీన్‌కుమార్ వ్యక్తిగత ఛాంపియన్‌షిప్ లభించిందని చెప్పారు.

కస్తూర్బాలో ఏర్పాట్లు పరిశీలన



ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎంఈవో తదితరులు

రామేశ్వర్‌పల్లి(భిక్కనూరు), న్యూస్‌టుడే: మండలంలోని రామేశ్వర్‌పల్లి కస్తూర్బాలో ఏర్పాట్లను ఎంఈవో భూపాల్ రెడ్డి గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజంపేట మండలానికి మంజూరైన కస్తూర్బాను రామేశ్వర్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తామని, ఇప్పటికే మరమ్మతు పనులు పూర్తయ్యాయన్నారు. జంగంపల్లిలో కొనసాగుతున్న ఈ పాఠశాలకు ఇక్కడికి మారుస్తున్నామని, ప్రభుత్వవిప్ గంప గోవర్ధన్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ అమృతారెడ్డి, మద్ది చంద్రకాంత్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి



సీనియర్ అసిస్టెంటు రేఖకు వినతి పత్రం అందిస్తున్న పేదలు

దోమకొండ, న్యూస్‌టుడే: దోమకొండ మండలం గొట్టిముక్కుల గ్రామ పరిధిలోని 366 సర్వే నంబరులోని 80 ఎకరాల భూమి బినామీల పేరిట ఉందని, దానిని ప్రభుత్వాధీనంలోకి తీసుకొని అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని బుధవారం ఎంసీపీఐ ఆధ్వర్యంలో తహసీల్దారు కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఆ భూమిని నిరుపేదలైన ఎస్సీలకు కేటాయించాలని కోరారు. తహసీల్దారు కార్యాలయం సీనియర్ అసిస్టెంటు రేఖకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంసీపీఐ నాయకులు నత్తి రాజమల్లయ్య, కొత్తోల్ల శంకర్, లింగాల నర్సింలు, ఇస్తారి, ఐలవ్వ, ముత్తవ్వ, రాజవ్వ, ఎల్లవ్వ, రాజు పాల్గొన్నారు.

కామారెడ్డి కాలనీ కబుర్లు

విద్యానగర్, ఆర్యనగర్, ఎన్జీవోస్‌కాలనీ(కామారెడ్డి పట్టణం): విద్యానగర్ షిర్డీ సాయి నిలయంలో గురువారం పల్లకీసేవ వైభవంగా నిర్వహించారు. నారాయణ సేవ పేరిట యాచకులకు అన్నదానం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

వికాస్‌నగర్(కామారెడ్డి పట్టణం): స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా గురువారం పురపాలక సిబ్బంది 31, 29, 24 వ వార్డుల్లో పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం తొలగించారు.

అయ్యప్పనగర్, వీక్లీమార్కెట్(కామారెడ్డి పట్టణం), న్యూస్‌టుడే: జిల్లాకేంద్రంలో అయ్యప్ప ఆలయంలో గురువారం మాలధారులకు భిక్ష నిర్వహించారు.

గదులు వృథా.. ఆరుబయటే వంట

☛ నిర్మించిన వంటశాలలన్నీ నిరుపయోగమే ☛ నియోజకవర్గంలో రూ. 1.54 కోట్ల నిధులు వెచ్చింపు

- న్యూస్‌టుడే, భిక్కనూరు

నియోజకవర్గంలో మధ్యాహ్న భోజనం వండేందుకు నిర్మించిన వంట గదులన్నీ వృథాగా ఉంటున్నాయి. రూ. కోట్ల నిధులు వెచ్చించినా ఫలితం లేకుండా పోయింది. భోజన ఏజెన్సీ నిర్వాహకులు మాత్రం ఆరుబయట, చెట్ల కిందే వండిపెడుతున్నారు. అవగాహన లేమితో అధికారులు వంట గదుల నిర్మాణాలకు ప్రణాళిక తయారు చేశారు. క్షేత్రస్థాయిలో పర్యటించి వంట గదికి ఎలా ఉండాలనే అభిప్రాయాలు సేకరించకుండా నమూనాలు రూపొందించారు. దీంతో నియోజకవర్గంలో పాత నాలుగు మండలాల్లోని 245 పాఠశాలల్లో నిర్మించిన 206 వంటగదులు వృథాగానే దర్శనమిస్తున్నాయి. మధ్యాహ్న భోజనం తయారు కోసం నిర్మించిన వంట గదులకు రూ. 1.54 కోట్ల నిధులను ఖర్చు చేశారు. అయినా చాలా చోట్ల ఏజెన్సీ నిర్వాహకులు చెట్లకిందే వంట చేస్తున్నారు. ప్రజాధనంతో నిర్మించిన ఈ గదులను స్టోర్ రూములుగా, లేదంటే నిరుపయోగంగా ఉంటున్నాయి.

ఉమ్మడి మండలాలల వారీగా వివరాలు

మండలం	ప్రాథమిక	ప్రాథమికోన్నత	ఉన్నత	వంటగదులు
భిక్కనూరు	38	6	12	48
కామారెడ్డి	49	7	18	59
దోమకొండ	30	6	11	42
మాచారెడ్డి	47	6	16	57

వంటపాత్ర కూడా పట్టదాయే..

తరగతి గదుల్లోకి నిత్యం పొగ వస్తుండడంతో విద్యార్థులకు నేత్ర సంబంధమైన సమస్యలు రావడాన్ని అధికారులు గుర్తించారు. అయితే చెట్లకింద వంట చేయొద్దనే ఉద్దేశంతో 2013-14లో పాఠశాలలన్నింటికీ విడతల వారీగా వంట గదులను మంజూరు చేశారు. ఒక్కో గది నిర్మాణానికి రూ. 75 వేలు అందించారు. అయితే ఉన్నతస్థాయి అధికారులు వీటి నిర్మాణానికి సంబంధించి కొలతలను వారే సొంతంగా రూపొందించారు. అడ్డం 6 అడుగులు, పొడవు 8 అడుగుల విస్తీర్ణంతో గదిని నిర్మించాలని సూచించారు. గది పైభాగంలో చెత్తుకు బదులుగా సగభాగం సిమెంట్ రేకులు, మరో సగ భాగం సిమెంటుతో అచ్చువేసిన దిమ్మెలను పైకప్పుగా ఉపయోగించాలని ఆదేశించారు. నిర్మాణాలు త్వరగానే పూర్తయ్యాయి. కానీ, గదులు నిర్మించిన తర్వాతే అసలు సమస్య ఉత్పన్నమైంది. ఇరుకుగా నిర్మించిన గదుల్లో వంట పాత్రలు పట్టకపోవడంతో చాలా చోట్ల భోజన ఏజెన్సీ నిర్వాహకులు తిరిగి చెట్ల కిందే వండడం ప్రారంభించారు. ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలల్లో నిర్మించిన వంట గదులు అలంకారప్రాయంగానే ఉన్నాయి. కొన్ని చోట్ల విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నచోట అవసరం లేకున్నా వంట గదులను నిర్మించారు.



చెట్లకింద వంట చేస్తున్న నిర్వాహకుడు



భిక్కనూరులో వృథాగా ఉన్న వంట గది

కొత్తవి నిర్మిస్తేనే ప్రయోజనం

ప్రస్తుతం ఉన్న వంట గదులు ఉన్నా లేనికిందికే. రూ. కోట్లు వెచ్చించినా బాధలు తప్పడం లేదు. చాలా చోట్ల భోజన ఏజెన్సీ నిర్వాహకులు కట్టెల పొయ్యిలపైనే వంట చేస్తుండడంతో పొగ నేరుగా తరగతి గదుల్లోకి వస్తోంది. అందుకే ప్రభుత్వం కొత్త వంట గదులను నిర్మించాల్సి ఉంది. అయితే కొత్త వంట గదులను మంజూరు చేయడానికి సర్కారు ముందుకు వచ్చినప్పటికీ గతంలో వంటగది ఉన్న బడులకు కొత్త గదులను మంజూరు ఇవ్వరని అధికారులు పేర్కొంటున్నారు. పైగా ఒక్కో గదికి రూ. 2 లక్షలు ఇవ్వనున్నట్లు విద్యాశాఖాధికారులు పేర్కొంటున్నారు. అయితే ప్రస్తుతం ఉన్న వంట గదుల వల్ల ప్రయోజనం లేనందున అన్ని చోట్ల కొత్తవే నిర్మించాల్సిన ఆవశ్యకత ఏర్పడింది.



వంటగదిలో పాత్ర పట్టడం లేదని చూపుతున్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు

నిరుపయోగంగానే ఉన్నాయి

- భూపాల్‌రెడ్డి, ఎంఈవో, భిక్కనూరు, దోమకొండ



వంట గదులు చాలాచోట్ల నిరుపయోగంగా ఉన్నమాట వాస్తవమే.. అందులో వంట పాత్రలు కూడా పట్టకపోవడంతో భోజన ఏజెన్సీ నిర్వాహకులు ఆరుబయటే వంట చేస్తున్నారు. కొన్ని చోట్ల వంట సామగ్రి నిలువ చేసేందుకు వినియోగిస్తున్నారు. అయితే గతంలో వంట గదులు లేని పాఠశాలలకు కొత్తగా వంటగదులు మంజూరు చేస్తున్నారు. ఒక్కో గదికి రూ.2 లక్షల నిధులు వెచ్చించనున్నారు.

సీఎం కేసీఆర్‌కు తగిన గుణపాఠం తప్పదు



నిరసన ర్యాలీలో మాట్లాడుతున్న ఫిరంగి రాజేశ్వర్

దోమకొండ, న్యూస్‌టుడే: ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న సీఎం కేసీఆర్‌కు రాబోవు ఎన్నికల్లో ప్రజలే గుణపాఠం చెబుతారని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఫిరంగి రాజేశ్వర్ పేర్కొన్నారు. మంద కృష్ణ మాదిగను అరెస్టు చేయటాన్ని నిరసిస్తూ... గురువారం దోమకొండలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. 24 ఏళ్లుగా సామాజికంగా ఉద్యమిస్తున్న ఆయనను అక్రమ అరెస్టులతో జైలులో నిర్బంధించడం తగదన్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో తమ అధినేత చేస్తున్న ఉద్యమాన్ని ప్రభుత్వం నీరుగార్చే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. న్యాయబద్ధంగా తమ హక్కుల కోసం ఉద్యమిస్తున్న ఉద్యమకారులను అరెస్టు చేయటం అప్రజాస్వామికమన్నారు. ముఖ్యమంత్రి అఖిలపక్షాన్ని దిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బాల్‌రాజు, నర్సింలు, పోచయ్య, రాజనర్సు, గంగారాం, జి.నర్సింలు, రాజు, శ్యాగబాబు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేడు గ్రామ సభలు

క్యాసంపల్లి, లింగాపూర్, గూడెం(కామారెడ్డి గ్రామీణం),న్యూస్‌టుడే: కామారెడ్డి మండలం క్యాసంపల్లి, లింగాపూర్, గూడెం గ్రామాల్లో శుక్రవారం గ్రామసభలు ఉంటాయని ఈవోపీఆర్డీ నాగేశ్వర్ పేర్కొన్నారు. సర్పంచుల అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కోనాపూర్, గొట్టిముక్కుల(దోమకొండ): దోమకొండ, బీబీపేట మండలాల్లోని గొట్టిముక్కుల, కోనాపూర్ గ్రామాల్లో శుక్రవారం గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. పంచాయతీ ఆవరణలో సర్పంచి అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ప్రజాసంఘాల రాస్తారోకో

బీబీపేట, న్యూస్‌టుడే: బీబీపేట మండల కేంద్రంలో అంబేడ్కర్ సంఘాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం రెండుగంటల పాటు రాస్తారోకో నిర్వహించారు. వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. డీబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్, రాజాబాబు మాట్లాడుతూ. కోరెగావ్‌లో దళితులు శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తుంటే కొందరు మతాదివాదులు భౌతిక దాడి చేయడం, వాహనాలను దహనం చేయడం హేయమన్నారు. దళితుల స్వేచ్ఛకు భంగం కలిగిస్తే ఊరుకునేది లేదన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి రాజాబాబు, గణేశ్, ఏఎస్‌పి జిల్లా అధ్యక్షుడు స్వామి, రంజిత్, రాజు, రాజశేఖర్, చంద్రం, నవీన్, రాజు, పాల్గొన్నారు.



బీబీపేటలో ఆందోళన చేస్తున్న అంబేడ్కర్ సంఘం కార్యకర్తలు

ఈనాడు దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 8008709960 9959097634
ఈనాడు దినపత్రిక కావలసిన వారు ఈ ఫోన్‌నెంబర్లను సంప్రదించగలరు. 8008756783 7995564372
ఈనాడు టోల్‌ఫ్రీ 1800-425-8888 ప్రతిరోజు ఉదయం 9 గం॥ నుండి సా॥ 5.30 వరకు మీకు ఏ ఖర్చు లేకుండా మాట్లాడవచ్చు.

(Dwaraka) https://t.me/telugudailynews

కామారెడ్డి

శివ మాలధారులకు అన్నదానం

దేవునిపల్లి(కామారెడ్డి గ్రామీణం),న్యూస్‌టుడే: కామారెడ్డి మండలం దేవుని పల్లి శివాలయంలో గురువారం శివభక్త కమిటీ ఆధ్వర్యంలో మాలధారులకు భిక్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా శివలింగానికి అభిషేకాలు చేశారు. ఆలయకమిటీ, దాతల సహకారంతో 41 రోజుల పాటు అన్నదానం ఉంటుందని శివభక్త కమిటీ అధ్యక్షుడు శివాజీగణేశ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రతినిధులు శేఖర్, చంద్రశేఖర్, లక్ష్మీపతియాదవ్, విఠల్, గోపాల్‌రావు, అంజయ్య పాల్గొన్నారు.



భిక్ష నిర్వహిస్తున్న ఆలయకమిటీ

రేపు దోమకొండ మండల సభ

దోమకొండ, న్యూస్‌టుడే: దోమకొండ మండల సభను శనివారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఎంపీపీ గంగు బాల్‌రాజవ్వ అధ్యక్షతన మండల సభ కొనసాగుతుందని పేర్కొన్నారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు సకాలంలో హాజరు కావాలని సూచించారు.

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, శుభస్వీకరణ
లాంటి సమాచారం మీ సంబంధీకులందరికీ
తక్కువ సమయంలో తెలపాలంటే
★ GST వర్తించును
తక్కువ ఖర్చుతో ప్రకటన కోసం
ఈనాడు ఏజెంటును సంప్రదించండి లేదా
వివరాల కోసం ఈ నెంబరుకు ఫోన్ చేయండి.
Cell: 84999 98407

ముగ్గురిపై కేసు నమోదు

కామారెడ్డి, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని ఆయా ప్రాంతాల్లో గురువారం పట్టణ పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఎస్సైలు రవి, యాదగిరిగౌడ్, మజర్ పట్టణంలో పలు చోట్ల తనిఖీలు కొనసాగించారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ముగ్గురిపై కేసు నమెదు చేసినట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు. సరైన పత్రాలు లేకపోవడం, శిరస్త్రాణం ధరించని 80 మంది వాహనచోదకులకు రూ. 8 వేల జరిమానా విధించారు. తనిఖీల్లో ఏఎస్సై రాములు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ సభ్యురాలు మృతి

రాజంపేట(భిక్కనూరు), న్యూస్‌టుడే: రాజంపేట మండలకేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యురాలు తమ్మల పుష్ప గురువారం అనారోగ్యంతో మృతిచెందారు. ఆమె కుటుంబ సభ్యులను సర్పంచి పుష్ప, ఎంపీటీసీ సభ్యుడు రవి, టీపీపీ కార్యదర్శి నల్లవెల్లి అశోక్, రైతు సమన్వయసమితి మండల బాధ్యుడు జూకంటి మోహన్‌రెడ్డి పరామర్శించారు.



తమ్మల పుష్ప

గొలుసు దుకాణంపై దాడి

మాచారెడ్డి, న్యూస్‌టుడే: మాచారెడ్డిలో అక్రమంగా నిర్వహిస్తున్న మద్యం గొలుసు దుకాణంపై ఎస్సై కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పోలీసులు గురువారం రాత్రి దాడి చేశారు. అక్రమంగా నిల్వ ఉంచిన 23 మద్యం సీసాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దుకాణం నిర్వాహకుడు భిక్షపతిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

ఉగ్రవాయి(కామారెడ్డి గ్రామీణం) న్యూస్‌టుడే: కామారెడ్డి మండలం ఉగ్రవాయి సాయిబాబా ఆలయంలో గురువారం భక్తులు ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. మధ్యాహ్నం హారతి ఇచ్చారు. అనంతరం సాధూపరిషత్ ప్రచార కార్యదర్శి కృష్ణానంద స్వామి భక్తులను ఉద్దేశించి ప్రవచించారు. ఆలయకమిటీ, దాతల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ నిర్మాణదాత విజయ్‌కుమార్, భక్తులు పాల్గొన్నారు.

నేడు ప్రభుత్వ విప్ రాక

భిక్కనూరు, న్యూస్‌టుడే: మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామానికి ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ వస్తున్నారని తెరాస మండలాధ్యక్షుడు బాణాల అమృతారెడ్డి తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు రాజంపేట కస్తూర్బా పాఠశాలను రామేశ్వర్‌పల్లిలో ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు తరలిరావాలని కోరారు.

గ్రామస్థాయి అధికారులు బాధ్యతగా పనిచేయాలి

దేవునిపల్లి, శాబ్దిపూర్, సరంపల్లి(కామారెడ్డి గ్రామీణం),న్యూస్‌టుడే: గ్రామస్థాయి అధికారులు బాధ్యతగా పనిచేయాలని ఎంపీపీ మంగమ్మ పేర్కొన్నారు. గురువారం కామారెడ్డి మండలం దేవునిపల్లి, సరంపల్లి, శాబ్దిపూర్ గ్రామాల్లో సర్పంచుల అధ్యక్షతన గ్రామసభలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ...స్వచ్ఛ గ్రామంలో ప్రజలు పాలుపంచుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలన్నారు. సర్పంచి నిట్టు వెంకట్‌రావు మాట్లాడుతూ.. జిల్లాలోనే ఆదర్శంగా శ్మశాన వాటిక ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శాబ్దిపూర్‌లో సమస్యలు, అభివృద్ధిపై చర్చించారు. సరంపల్లిలో వ్యక్తిగత మరుగుదొడ్డి విధిగా నిర్మించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ కృష్ణాజీరావు, సర్పంచులు గరిగెపద్మ, ముల్కరాజు, ఎంపీటీసీ సభ్యుడు నిమ్మ విజయ్‌కుమార్‌రెడ్డి, ఎంపీడీవో చిన్నారెడ్డి, ఏపీవో సాయిబాబా, కార్యదర్శులు పాల్గొన్నారు.

మల్కాపూర్, జనగామ(బీబీపేట): మండలంలోని మల్కాపూర్, జనగామ గ్రామాల్లో గురువారం గ్రామసభలు నిర్వహించారు. వీధి దీపాలు, పారిశుద్ధ్యం, తాగునీరు, తదితర విషయాలపై చర్చించారు. కార్యక్రమంలో మట్ట స్వరూప, శంకర్‌గౌడ్, స్వామి, ఇంతియాజోద్దీన్, కృపాల్‌రెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

అంచనూరు(దోమకొండ): దోమకొండ మండలం అంచనూరు అభివృద్ధికి ప్రజలు తీర్మానం చేశారు. గురువారం అంచనూరు పంచాయతీ ఆవరణలో సర్పంచి దోర్నాల లక్ష్మణ్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. బీసీవాడ, కుర్మవాడల్లో సిమెంటు రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం చేయాలని ప్రజలు కోరారు. ఎస్సీ వాడలో ఇళ్లపై నుంచి ఉన్న 11 కేవీ వెళ్లే విద్యుత్తు తీగలను మార్చాలని కోరారు. మిషన్ భగీరథ పథకం కింద పైపులైన్ పనులను అన్ని కాలనీలో వేయించాలని తీర్మానించారు. కార్యక్రమంలో కార్యదర్శి గంగాధర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

భిక్కనూరు, : మండలకేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో గ్రామజ్యోతి సమావేశాన్ని గురువారం నిర్వహించారు. పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్తు, నగదు రహిత లావాదేవీలపై చర్చించారు. అందుకు కావల్సిన ప్రణాళికలు రూపొందించారు. కార్యక్రమంలో సర్పంచి నర్సింహారెడ్డి, ఈవోఆర్డీ అనంతరావు, ఈవో కిషన్‌రావు పాల్గొన్నారు.



దేవునిపల్లి గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీపీ మంగమ్మ



రైతులకు అన్నదానం చేస్తున్న ధర్మజ్యోతి ధార్మిక సంస్థ ప్రతినిధులు

రైతులకు బాసట

కామారెడ్డి పట్టణం,: జిల్లాకేంద్రంలో ధర్మజ్యోతి ధార్మిక సంస్థ ఆధ్వర్యంలో గురువారం వారంతపు సంతలో రైతులకు అన్నదానం నిర్వహించారు. 100 మంది రైతులకు రేణికింది శ్రీనివాస్, భాగ్యలక్ష్మి బాసటగా నిలిచారు. ప్రతి వారం రైతుల ఆకలి తీర్చేందుకు కృషి చేస్తున్నామని ప్రతినిధులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కేదరీనాథ్‌స్వామి, ప్రతినిధులు పాల్గొన్నారు.

యువకుల శ్రమదానం

భిక్కనూరు,: మండలంలోని రైల్వేస్టేషన్ గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో యువకులు గురువారం శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో పిచ్చిమొక్కలు తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో మాజీ వీడీసీ ఛైర్మన్ శ్రీనివాస్, అరుణ్, సన్ని, శ్రీనాథ్, చిన్న, అనిల్, అరవింద్ పాల్గొన్నారు.



భిక్కనూరులో గోడప్రతులు విడుదల చేస్తున్న ప్రతినిధులు

గోడప్రతుల ఆవిష్కరణ

భిక్కనూరు, న్యూస్‌టుడే: మండలకేంద్రంలో గురువారం చలో కామారెడ్డి గోడ ప్రతులను తెలంగాణ ఆటో, ట్రాలి డ్రైవర్స్ యూనియన్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయన్నారు. అప్పులు చేసి ఆటోలు నడిపించుకుంటూ జీవనోపాధి పొందుతుంటే లేనిపోని చట్టాలు తెచ్చి తమ బతుకులతో చెలగాటమాడుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వాల వైఖరిని నిరసిస్తూ ఈ నెల 8 కామారెడ్డి కలెక్టరెట్ ముట్టడించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆటో, ట్రాలి యూనియన్ అధ్యక్షుడు నాగులు, సిద్ధిరాములు, రాజమల్లు, దినేష్, అల్లమయ్య, ఆత్మలింగం, రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు యోగా శిక్షణ

రాజంపేట(భిక్కనూరు), న్యూస్‌టుడే: మండలకేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో కామారెడ్డి దత్తాశ్రమం ఆధ్వర్యంలో దత్తక్రియ యోగా తరగతులను గురువారం నిర్వహించారు. శిక్షకులు శివ, చక్రధర్, రాంచంద్రం విద్యార్థులతో యోగాసనాలు వేయించారు. నిత్యం యోగా సాధన చేయడం వల్ల ఏకగ్రత పెరగడంతో పాటు ఆరోగ్యంగా ఉంటామన్నారు. ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచి దుర్గారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



యోగా సాధన చేస్తున్న రాజంపేట విద్యార్థులు



అవగాహన కల్పిస్తున్న ఎస్సై కృష్ణమూర్తి

సీసీ కెమెరాల ఏర్పాటుతో లాభాలనేకం

మాచారెడ్డి, న్యూస్‌టుడే: సీసీ కెమెరాల ఏర్పాటుతో వ్యాపారులకు ఎన్నో లాభాలుంటాయని మాచారెడ్డి ఎస్సై కృష్ణమూర్తి పేర్కొన్నారు. అందుకే ప్రతి ఒక్క వ్యాపార-వాణిజ్య కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. గురువారం మాచారెడ్డిలో వ్యాపారులకు అవగాహన కల్పించారు. దుకాణంలో సీసీ కెమెరాను ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎవరు ఏం పనిచేస్తున్నారో పర్యవేక్షణ కూడా చేయొచ్చన్నారు.

స్త్రీనిధి రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

భిక్కనూరు, న్యూస్‌టుడే: పొదుపు సంఘాలు స్త్రీనిధి రుణాలను సకాలంలో సద్వినియోగం చేసుకోవాలని స్త్రీనిధి జోనల్ మేనేజర్ సత్యనారాయణ సూచించారు. గురువారం మండలకేంద్రంలో గ్రామసంఘాల అధ్యక్షులు, పదాధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. రుణాల కోసం దరఖాస్తు చేసుకొన్న 24 గంటల్లోనే స్త్రీనిధి ద్వారా వారి ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామన్నారు. మండలానికి కేటాయించిన డబ్బులను పది రోజుల్లో సద్వినియోగమయ్యేలా చూడాలన్నారు. కార్యక్రమంలో స్త్రీనిధి మేనేజర్ మోహిజ్, ఏపీఎం రాజయ్య, సీసీలు వెంకటేశం, వెంకట్‌రాజ్‌గౌడ్, జయశ్రీ, శ్రీనివాస్, కృష్ణ, మాధురి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న స్త్రీనిధి జోనల్ మేనేజర్

ఇళ్ల నిర్మాణాలు త్వరగా చేపట్టాలి

భాగిర్థిపల్లి(భిక్కనూరు), న్యూస్‌టుడే: జిల్లా పాలనాధికారి దత్తత తీసుకున్న భాగిర్థిపల్లి దళితవాడలో రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాలను త్వరగా చేపట్టాలని ఆర్డీవో శ్రీను, ఎంపీపీ సుదర్శన్ పేర్కొన్నారు. గురువారం దళితవాడలో ఇళ్లు మంజూరైన లబ్ధిదారులతో మాట్లాడారు. కాలనీలో మొత్తం 44 కుటుంబాలు నివసిస్తుండగా ముందుగా గుడిసెల్లో నివాసముంటున్న 15 మందికి ప్రభుత్వం ఇళ్లను మంజూరు చేసిందన్నారు. ఇళ్ల నిర్మాణాలకు అనుకులంగా ఉండే స్థలాలను అధికారులు పరిశీలించారు. తొలివిడతలో ఇళ్ల నిర్మాణాలు పూర్తయిన తర్వాత మిగతా వారికి కూడా మంజూరవుతాయని తెలిపారు. కాలనీ వాసులకు ప్రతినెలా ఆరోగ్య పరీక్షలు, గ్యాస్‌కనెక్షన్లు, రేషన్‌బియ్యం, ఉపాధి కార్డులు జారీ చేశారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో గోపాల్‌రావు, సర్పంచి జంగంశ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS
ARBITRATOR, NIZAMABAD
ARB No. 212/2017
Date: 04-01-2018

Between,
Sree Dhatri Chit fund Pvt.Ltd,
Banswada Branch
... Disputant
AND
Shravan Kumar Gajawada,
... Opponents

To,
1. Shravan Kumar Gajawada S/o. Rajaiah, Aged: 26 Year, Occ: Business R/o. H.No. 7-16, Mudhirajwada, Rajampeth Village of Biknoor Mandal of Kamareddy Dist. (Opp No. 2)

Take Notice that the above dispute file against you and others for recovery of Amount.

The Notice was issued to you but you have failed to receive the same. The above Dispute is posted on 31-01-2018 at 11.30 AM for your appearance on that day you have to apse car in person before the Deputy Registrar of Chits referred above otherwise the case will be decided expartee.

// By order of the Court //

Sd/- **DEPUTY REGISTRAR OF CHITS ARBITRATOR Nizamabad.**

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

గ్రామీణ క్రికెట్ అభివృద్ధే లక్ష్యం

- జిల్లా కేంద్రంలో క్రికెట్ మైదానం ఏర్పాటుకు హామీ
- హెచ్‌సీఏ అధ్యక్షుడు వినోద్

కంఠేశ్వర్, న్యూస్‌టుడే: తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో క్రికెట్ అభివృద్ధే హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) లక్ష్యమని హెచ్‌సీఏ అధ్యక్షుడు వినోద్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని నాగారంలో గల రాజారాం స్టేడియంలో జి.వెంకటస్వామి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న తెలంగాణ టీ-20 లీగ్‌లో భాగంగా నిజామాబాద్, మేడ్చల్ జట్ల మధ్య పోటీ జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీసీసీఐ మార్గదర్శకత్వంలో నడుస్తున్న హెచ్‌సీఏ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ పోటీలతో అంతర్జాతీయ స్థాయికి ఎదిగే అవకాశం లభిస్తుందన్నారు. పాత పది జిల్లాల్లో మొదటిసారిగా నిర్వహిస్తున్న ఈ లీగ్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు. నిజామాబాద్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అద్భుతంగా పోటీలను నిర్వహించారన్నారు. మేడ్చల్, నిజామాబాద్ జట్ల మధ్య పోటీలు ఉత్కంఠగా సాగిందని, చివరి ఓవర్లో అనుహ్యంగా మేడ్చల్ గెలిచినప్పటికి, ఓడిన నిజామాబాద్ జిల్లా జట్టు అద్భుతంగా పోరాడిందన్నారు. ఈ పోటీలకు హెచ్‌సీఏ హైదరాబాద్ నుంచి అంపైర్లను ఏర్పాటు చేసిందన్నారు. జిల్లా అసోసియేషన్ తెలిపిన విధంగా జిల్లాలో క్రికెట్ క్రీడా మైదానం ఏర్పాటుకు హెచ్‌సీఏ కృషి చేస్తుందని, జిల్లాలో ఎమ్మెల్యే, ఎంపీ సహాయ సహకారాలను తీసుకొని మైదానం ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. అనంతరం అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా మాట్లాడుతూ.. తెలంగాణ అంతటా క్రికెట్ అనే నినాదంతో తన తండ్రి వెంకటస్వామి పేరుతో సొంత ఖర్చుతో నిర్వహిస్తున్నందుకు హెచ్‌సీఏ అధ్యక్షుడు వినోద్‌ను అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా అసోసియేషన్‌కు ఉన్న 6 ఎకరాల్లో క్రికెట్ మైదానం ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో హెచ్‌సీఏ సభ్యులు అగంరావు, జిల్లా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు చంద్రసేన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, సురేశ్‌బాబు, పారస్, శైలందర్ తదితరులు పాల్గొన్నారు.



మ్యాచ్ అనంతరం మాట్లాడుతున్న హెచ్‌సీఏ అధ్యక్షుడు వినోద్

స్కోర్ వివరాలు

మేడ్చల్ జట్టు టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన నిజామాబాద్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 139 పరుగు చేసి 9 వికెట్లు కోల్పోయింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన మేడ్చల్ జట్టు నిర్ణీత 19.3 ఓవర్లలో విజయం సాధించింది. మేడ్చల్‌కు చెందిన ఖనీష్కుమార్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.

EENADU CLASSIFIEDS

BUSINESS SERVICES

GST రిజిస్ట్రేషన్ మరియు రిటర్న్ ఫైలింగ్స్ చేయబడును. సం॥ GST సువిద ప్రొవైడర్స్, కుమార్‌గల్లి, నిజామాబాద్. ✆: 9515946001.

WANTED DEALERS/AGENTS

"సుమన్" బ్రాండ్ వెర్మిసెల్లీ, మసాలాలు, మిర్చి, ధనియా పౌడర్స్, ఇంగువ మొ॥ 100 రకములు అమ్ముటకు సూపర్ టాకిస్ట్ & డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. 8519891155/ 8367672292, HYD.

BUSINESS OFFER

శ్రీ అన్నయ్ క్యాండిల్స్ ట్రైనింగ్ ఉచితం కొవ్వొత్తులు చేసి. రోజు మంచి ఆదాయం. అచ్చు మైనము మేము ఇస్తాము. No Charges. 07338784267, 09790852975.

COMPUTER EDUCATION

ఉచిత కంప్యూటర్ శిక్షణ ఆఫర్ DCA, PGDCA, DTP, DCH, DEO, ట్యాలీ, ఆటోక్యాడ్ SP ఇంగ్లీష్, ఎలక్ట్రీషియన్‌లో శిక్షణ సంప్రదించండి సెల్: 9951405981.

EDUCATION

DISTANCE EDUCATION

దూర విద్యలో BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc, MSW MBA, B.LI.Sc, M.LI.Sc, కోర్సులకు ప్రభుత్వ యూనివర్సిటీ ద్వారా అడ్మిషన్లు HAIMA COLLEGE స్టేషన్ రోడ్, NZB ✆: 9440229907.

REAL ESTATE

FLAT FOR SALE

రూ.50 వేలకే నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15లక్షలు 18 లక్షలకే మీ సొంతం చేసుకోండి. ✆ 79979 93837, 97005 86161.

NZB **కంఠేశ్వర్‌లో** సుందరం అపార్ట్‌మెంట్స్‌లో 505 ప్లాటు తూర్పు ఫేస్ 865 Sq fts గల ప్లాటు అమ్మకానికి కలదు. లోన్ సౌకర్యం కలదు. ✆: 9440603118.

HOUSE FOR SALE

నిజామాబాద్ జిల్లాలో సీతారాంనగర్ లొకాల్టీలో 100 గజాలలో నిర్మించబడిన G+1 బిల్డింగ్ అమ్మబడును. సంప్ర॥ Cell: 98492 10517.

PLOT FOR SALE

సుచిత్ర సర్కిల్ దగ్గర GHMC అప్రూవల్ లేఅవుట్ కార్నర్ ప్లాట్స్ కలవు. బ్యాంక్‌లోన్ కలదు. RTO ఆఫీస్ & దండమూడి ఎన్‌క్లేవ్ దగ్గర్లో ✆ 9030491361

LEASE / RENT

కంఠేశ్వర్ బైపాస్ రోడ్‌లో నర్సింహా అపార్ట్‌మెంట్ దగ్గర 7800 Sft (3ఫ్లోర్స్) మరియు 2700 Sft పార్కింగ్ స్థలం అద్దెకు/ లీజుకు ఇవ్వబడును. (స్కూల్స్, హాస్టల్స్, ఆఫీస్‌లకు, బ్యాంకులకు, అనుకూలం కలదు.) ✆: 9441060183.

WANTED

ల్యాండ్స్ డెవలప్‌మెంట్ కొరకు కావలెను. 20 ఎకరాల నుండి 50 ఎకరాల వరకు సంప్రదించండి. నెం: 9966286789/ 9642841199.

JOBS

Req Civil Eng(JR/SR) with 2 to 15 yrs Exp To work in Railway BGLINE Project. ✆ 82973 13335. E-mail:irpinfratech@yahoo.in.

Hyd లో 5 స్టార్ హోటల్స్‌లో పనిచేయుటకు హెల్పర్స్ కావలెను. జీతం:12,000. రూం+మీల్స్ ఫ్రీ. డైరెక్ట్‌జాబ్. Age: 18-28. Cont: 9581678034/ 9912074715.

లక్ష్మి TVS 2వీలర్ షోరూంలో పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటీవ్స్ & వర్క్‌షాప్ మేనేజర్ కావలెను. (ITI పాసై 2 సం॥ల అనుభవం కావాలి). ఈ చిరునామాలో వాక్-ఇన్-ఇంటర్వ్యూనకు హాజరు కాగలరు. లక్ష్మి TVS హౌజింగ్ బోర్డు కాలనీ ఎదురుగా వినాయక్ నగర్, నిజామాబాద్.

షేర్‌ఖాన్ షేర్‌మార్కెట్ బిజినెస్ ప్రమోట్ చేయడానికి P/F Time Executives కావలెను. Salary + Incentives ✆: 7997140057.

Hyd లో స్టాఫ్ (MNC కం॥ స్టార్ హోటల్స్) క్యాటరింగ్ బాయ్స్ (12-15వేలు) హెల్పర్స్, 13000/- సెగార్డ్స్ - 12000/- ITI/ డిప్లొమా (9-14వేలు) ఫ్రీ రూం+ మీల్స్. ✆ 9703006077/ 99.

జాషు చిట్‌ఫండ్స్ ప్రై॥లి॥ కామారెడ్డిలో పనిచేయుటకు కలెక్షన్ బాయ్స్ మరియు అసిస్టెంట్ మేనేజర్స్ కావలెను. Cell: 9440529216, 9494000327.

కావలెను: శ్రీరామ్ ఫైనాన్స్ నిజామాబాద్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ రికవరీ ఎగ్జిక్యూటీవ్స్ కావలెను. వయస్సు:27 సం॥లోపు. అర్హత: ఏదేని డిగ్రీ పాస్. సంప్రదించండి: 8978380027, 9177708321.

NZB **కార్‌డ్రైవర్** కమ్ గుమాస్తా కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. శ్రీ బాలాజీ కార్పొరేషన్. Opp: హనుమాన్ టెంపుల్, గుర్బాబాది రోడ్, దుబ్బ. ✆: 9440690864.

NZB ప్రముఖ ఇన్‌స్టిట్యూట్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ విత్ M.S. Office నాలెడ్జ్ & Tally Faculty min 1yr Exp. ✆: 9849074389.

స్కూల్‌లో పనిచేయుటకు ఇద్దరు ఆయాలు & స్కూల్ బస్ నడుపుటకు డ్రైవర్ కావలెను. హాస్టల్ వసతి లేదు. సంప్రదించండి. బ్లూమింగ్‌బడ్స్ హైస్కూల్, నిజామాబాద్ ✆: 08462 - 241265.

నిజామాబాద్ టౌన్ సరస్వతీనగర్‌లో ప్రముఖ హాస్పిటల్‌లో పనిచేయుటకు అనుభవం కల్గిన సిస్టర్స్ కావలెను. సంప్ర: 9849299988, 9849437221.

కావలెను. NZB నెహ్రూపార్క్ దగ్గర ఆఫీస్‌లో పనిచేయుటకు Receptionist కావలెను. తెలుగు & హిందీ భాష వచ్చి ఉండాలి. ✆: 9515736341.

డ్రైవర్స్, కంప్యూటర్ ఆపరేటర్, M-ఫార్మసి, B-ఫార్మసి, మార్కెటింగ్ పర్సన్స్ కావలెను. వినాయక్‌నగర్, నిజామాబాద్ సం॥: 8686301696.

కనకదుర్గ చిట్స్‌ఫండ్స్ ప్రై॥లి॥ ఆర్మూర్ బ్రాంచ్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ అనుభవం కలిగిన అసిస్టెంట్ బిజినెస్ మేనేజర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం/ కమీషన్స్ ఇవ్వబడును. సంప్ర॥ Cell No: 9100039353.

MARKETING / SALES

START UR BUSINESS in NZB. Imported & Organic Products. No Risk. Genuine Proven 9014533344/ 9000100080

Earn Beyond your Imagination by end of this month Marketing skills Required any age Male or Female ✆ 7842409080/ 9581952957/ 9849586500

Reavired Sales Executive for A Reputed Brand in Food Products (preferredpop-corn.com) for Telangana Region in General Trade. Pls Contact Mr. Rahul Reddy - 7680944361, Email your Resume. exceltrading.ind@gmail.com

FACULTY / TEACHERS

NZB WANTED Female Teachers to Teach Eng, Phy & Biology. Trained / UnTrained HolyMary School Subash Nagar. ✆: 9032866201.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

To Book your Classified Advertisements Please Call:
9959097634
8008709961
★ GST వర్తించును.

ఖాళీ స్థలాలు కబ్జా చేస్తే కఠిన చర్యలు

- తిమ్మాపూర్ వీఆర్వోను సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు
- జిల్లా సంయుక్త పాలనాధికారి సత్తయ్య

బీర్కూర్, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఖాళీ స్థలాలను ఎవరైనా కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా సంయుక్త పాలనాధికారి సత్తయ్య అన్నారు. గురువారం బీర్కూర్ మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవనంలో కొనసాగుతున్న భూ దస్త్రాల ప్రక్షాళన చేతిరాత పహాణీల తప్పుల సవరణ ప్రక్రియను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చేతిరాత పహాణీల్లో ఎన్ని సర్వే నంబర్ల తప్పులను సవరించారని రెవెన్యూ సిబ్బందిని ప్రశ్నించారు. వారం రోజుల్లో వందశాతం సవరణ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 96 శాతం పూర్తి చేసి ఎలాంటి తప్పుల్లేకుండా సవరణ చేశామన్నారు. రైతుల పేర్లు, ఇంటిపేర్లు, విస్తీర్ణం తప్పులను సవరించి చేతి రాత పహాణీల్లో నమోదు చేశామన్నారు. జిల్లాలో 22 మండలాల్లో 44 గ్రామాల్లో రైతులకు ఎలాంటి సమస్యల్లేకుండా దస్త్రాలను సిద్ధం చేశామని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 400 ఖాళీ స్థలాలను గుర్తించి ఆ భూముల్లో బోర్డులను ఏర్పాటు చేయిస్తామన్నారు. ఎవరైనా ఈ భూములకు కబ్జా చేస్తే వారిపై కేసులు నమోదు చేయించి జైలుకు పంపుతామని హెచ్చరించారు.


బీర్కూర్‌లో రెవెన్యూ సిబ్బందికి సూచిస్తున్న జిల్లా సంయుక్త పాలనాధికారి సత్తయ్య

తిమ్మాపూర్ వీఆర్వో సస్పెన్షన్

బీర్కూర్: బీర్కూర్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామ వీఆర్వో సురేందర్ విధులకు సక్రమంగా హాజరు కావడం లేదని తహసీల్దారు పలుమార్లు మెమోలు జారీ చేసిన వాటికి ఎలాంటి సమాధానం ఇవ్వనందుకు విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకు ఆయన్ని సస్పెండ్ చేస్తున్నట్లు జేసీ సత్తయ్య గురువారం ఆదేశాలు జారీ చేశారు. నస్రుల్లాబాద్ మండలంలోని వీఆర్వో మారుతి విధుల పట్ల నిర్లక్ష్యం వ్యహరిస్తున్నారని ఆర్డీవో రాజేశ్వర్ జేసీ దృష్టికి తెచ్చారు. ఆయనపై చర్యలు తీసుకోనేందుకు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 15 మంది వీఆర్ఏలను వీఆర్వోలుగా పదోన్నతులు కల్పించామన్నారు. బాన్సువాడ డివిజన్‌కు కొత్తగా 7 గురు వీఆర్వోలను కేటాయించినట్లు చెప్పారు.

నేడు సావిత్రిబాయి పూలే జయంత్యోత్సవాలు

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాకేంద్రంలో శుక్రవారం సావిత్రిబాయి పూపే జయంత్యోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఒక ప్రకటనలో పేర్కొంది. స్థానిక వరలక్ష్మి గార్డెన్స్‌లో ఉదయం 11 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, ఇతర ఎమ్మెల్యేలు హాజరవుతున్నారని వివరించారు.

అంధుల అక్షరజ్యోతి బ్రెయిలీ

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: అంధుల అక్షరజ్యోతి లూయి బ్రెయిలీ అని విజ్ఞాన్ దివ్యాంగ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దుర్గాప్రసాద్ అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలో లూయి బ్రెయిలీ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దివ్యాంగుల ఐక్యతతోనే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలన్నారు. కార్యక్రమంలో ప్రతినిధులు బాల్‌రెడ్డి, రాజమౌళి, నాగరాజుశర్మ, షేక్‌హుసేన్, నర్సింలు, రాధ, లక్ష్మి, పోచయ్య, రవీందర్, రాజు, నరేందర్ పాల్గొన్నారు.


దివ్యాంగులను సన్మానిస్తున్న విజ్ఞాన్ సేవా సమితి ప్రతినిధులు



టీఎస్‌యూటీఎఫ్ కాలమానిని ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

యూటీఎఫ్ కాలమానిని ఆవిష్కరణ

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాకేంద్రంలో గురువారం యూటీఎఫ్ కాలమానిని జిల్లా పాలనాధికారి సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాలనాధికారి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు విద్యాబోధనలో నూతన పద్ధతులు అనుసరించి ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాజవర్ధన్, ప్రధాన కార్యదర్శి సాయిలు, ప్రతినిధులు సమత, రాజయ్య, గోపాల్, సుధాకర్, బస్వయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 31 వరకు ప్రవేశాల పొడిగింపు

కంఠేశ్వర్, న్యూస్‌టుడే: ఉస్మానియా యునివర్సిటీ పీజీ ఆర్ఆర్ సీడీఈ ద్వారా యూజీ కోర్సులు(బీఏ, బీఎస్సీ, బీకాం) పీజీల కోర్సులు(ఎంఏ, ఎంఎస్సీ, ఎంకాం)ల ప్రవేశాలకు అపరాధ రుసుము లేకుండా ఈ నెల 31 వరకు పొడిగించడం జరిగిందని గిరిరాజ్ కళాశాల ప్రిన్సిపల్ రాంమోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రవేశాలను పొందాలని సూచించారు. పీజీ ఆర్ఆర్ సీడీఈ వివరాలను గురించి కళాశాలలో సమన్వయకర్త వి.వీరప్రసాద్ అడిగి తెలుసుకోవాలన్నారు.

చికెన్ ధరలు

బర్డ్ లైవ్ : రూ.129 కిలో
విత్ స్కిన్: రూ.181
స్కిన్‌లెస్ : రూ.209

ఈనాడు సినిమాలు

ప్రియా ఏషియన్ - ఎంసీప
11:10, 2:10, 6:10, 9:10

దర్శన్ - కంట్రీస్
11:10, 2:10, 6:10, 9:10

- న్యూస్‌టుడే, కామారెడ్డి పట్టణం

బంగారం ధరలు

బంగారం 10 గ్రా (24 క్యారెట్స్)
రూ. 30,250/-
వెండి (కిలో) రూ. 41,000/-

52 కిలోల క్లోరల్ హైడ్రేట్, 2 కిలోల ఆల్ఫాజోలం పట్టివేత

☛ ముగ్గురు నిందితుల అరెస్టు ☛ పరారీలో సరఫరాదారు
☛ నిజామాబాద్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్



స్వాధీనం చేసుకున్న మత్తుపదార్థం

కామారెడ్డి, న్యూస్‌టుడే: కల్లులో కలిపే 54 కిలోల మత్తు పదార్థాలను కామారెడ్డి జిల్లా ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. గురువారం భిక్కనూరు మండలం జంగంపల్లిలో కల్లు దుకాణాల్లో అధికారులు తనిఖీలు చేపట్టగా కల్లులో మత్తు పదార్థాలు ఉన్నట్లు గుర్తించారు. తనిఖీలు చేపట్టగా 52 కిలోల క్లోరల్ హైడ్రేట్, రెండు కిలోల ఆల్ఫాజోలం మత్తు పదార్థాలు పట్టుబడ్డాయి. జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో మత్తు పదార్థాల స్వాధీనం వివరాల్ని నిజామాబాద్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ డేవిడ్ రవికాంత్ విలేకర్లకు వివరించారు. ఆయన కథనం ప్రకారం.. జంగంపల్లి కల్లు దుకాణాల్లో అధికారులు ప్రత్యేకంగా తనిఖీలు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా కల్లులో మత్తు పదార్థాలు ఉన్నట్లు తేలింది. దీని ఆధారంగా తనిఖీలు చేయగా మత్తు పదార్థాలు లభించాయి. అదే గ్రామానికి చెందిన మహిపాల్‌గౌడ్ అనే వ్యక్తి వీటిని సరఫరా చేసినట్లు గుర్తించారు. స్వాధీనం చేసుకున్న ఆల్ఫాజోలం విలువ రూ. 8 లక్షలు ఉంటుంది. క్లోరల్ హైడ్రేట్ కిలోకు రూ.500 వరకు పలుకుతుంది. దుకాణాల నిర్వాహకులు సిద్ధాగౌడ్, నరేశ్‌గౌడ్, ప్రవీణ్‌గౌడ్‌లను అరెస్టు చేశారు. పదార్థాలు సరఫరా చేసిన మహిపాల్‌గౌడ్ పరారీలో ఉన్నారు. సమావేశంలో కామారెడ్డి ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, సీఐ ఫణీందర్‌రెడ్డి ఉన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న నిజామాబాద్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ డేవిడ్ రవికాంత్, చిత్రంలో కామారెడ్డి ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్

17న దేశవ్యాప్తంగా అంగన్‌వాడీల సమ్మె

కామారెడ్డి గ్రామీణం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఈ నెల 17న అంగన్‌వాడీ టీచర్లు దేశవ్యాప్తంగా సమ్మె చేపడుతున్నట్లు అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు భారతి పేర్కొన్నారు. గురువారం సమ్మె నోటీసులు ఐసీడీఎస్ కార్యాలయ సూపరింటెండెంటు రాజగోపాల్‌కు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు మాట్లాడుతూ... 45 ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసుల ప్రకారం స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలన్నారు. 2018-19 బడ్జెట్‌లో ఐసీడీఎస్‌కు సరిపడే నిధులు కేటాయించాలన్నారు. కనీస వేతనం రూ. 18 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఐసీడీఎస్ నిర్వహణ పూర్తిగా కేంద్ర ప్రభుత్వ చేపట్టాలన్నారు. నగదు బదిలీ, తపాలా శాఖ ద్వారా ఆహార పొట్లాల పంపిణీ, స్వచ్ఛంద, ప్రైవేటు సంస్థలకు బాధ్యతలను అప్పగించడం విరమించుకోవాలన్నారు. జీవో నం.19 రద్దు చేయాలని పేర్కొన్నారు. బయోమెట్రిక్, జియోట్యాగింగ్ విధానంపై కార్మిక సంఘాలతో చర్చలు జరపాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి సిద్ధిరాములు, నాయకులు ఎల్లయ్య, సబిత తదితరులు పాల్గొన్నారు.



కార్యాలయ సూపరింటెండెంట్‌కు సమ్మె నోటీసు ఇస్తున్న ప్రతినిధులు

శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి

కామారెడ్డి గ్రామీణం, న్యూస్‌టుడే: తెలంగాణ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు తుకారాం పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో అందుకు సంబంధించిన గోడప్రతులను ఆవిష్కరించి మాట్లాడారు. ఆత్మగౌరవం, అధికారం, రాజకీయ శిక్షణ తరగతులకు అవినాభావ సంబంధం ఉందన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మాదిగ బిడ్డలను విద్యావంతులను తయారుచేస్తూ జాతిని చైతన్యం తెస్తున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వైఖరి కారణంగా మాదిగల సమస్యలు పరిష్కారం కావడం లేదని పేర్కొన్నారు. మాదిగలకు రెండు పడక గదుల ఇళ్లు, మూడెకరాల భూమి, పింఛన్లు, ఎస్సీ ఉపప్రణాళిక అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి వేముల బలరాం, ప్రధాన కార్యదర్శులు సుంకరి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు రామస్వామి, కోశాధికారి యాదవ్‌రావు, చంద్రం, జిల్లా మహిళా అధ్యక్షురాలు బాలమణి, నాయకులు గంగాధర్, సతీష్, సదాశివ్ తదితరులు పాల్గొన్నారు.



గోడప్రతులను ఆవిష్కరిస్తున్న తెలంగాణ ఎమ్మార్పీఎస్ నాయకులు

వివాహితకు ఫోన్ చేశాడనే ఫిర్యాదుతో యువకుడి ఆత్మహత్య

వాజీద్‌నగర్(బిచ్కుంద), న్యూస్‌టుడే: వివాహితకు ఫోన్ చేసిన విషయంలో బెదిరించడంతో యువకుడు భయపడి ఆత్మహత్య చేసుకున్న ఘటన జరిగింది. బిచ్కుంద ఏఎస్సై మోహన్ కథనం ప్రకారం.. బిచ్కుంద మండలం వాజీద్‌నగర్‌కు చెందిన పురుషోత్తం(19) గత కొన్ని రోజులుగా ఓ వివాహితతో ఫోన్‌లో మాట్లాడేవాడని తెలిపారు. ఈ విషయంలో ఆమె భర్త గ్రామంలో ఉన్న ఆమె మేనమామలకు సమాచారం ఇచ్చారని తెలిపారు. ఈ విషయంలో మేనమామలు గురువారం పురుషోత్తంను పిలిచి బెదిరించడంతో మనస్థాపానికి గురైన యువకుడు ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుని కుటుంబీకుల ఫిర్యాదు మేరకు వివాహిత భర్త శ్రీనివాస్, మేనమామలు మైసబోయి, శంకర్‌లపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఇసుక మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలి

కామారెడ్డి గ్రామీణం, న్యూస్‌టుడే: పిట్లం మండలం కంబాపూర్ గ్రామ శివారులో అక్రమ ఇసుక రవాణాను అడ్డుకొన్న వీఆర్ఏను ట్రాక్టర్‌తో ఢీకొట్టి చంపిన ఇసుక మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని వీఆర్వోల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు కామారెడ్డిలో గురువారం విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో వీఆర్వోలు, వీఆర్ఏలకు రక్షణ కరవైందన్నారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు తాము ఎంతో కృషి చేస్తున్నామన్నారు. రైతుల కోసం రెవెన్యూ దస్త్రాల శుద్ధీకరణలో పగలు, రాత్రి తేడా లేకుండా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. అనవసరంగా నిందలు మోపుతూ సిబ్బంది మానసిక స్థైర్యాన్ని దెబ్బతీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీఆర్ఏ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నిందితులను గుర్తించి చర్యలు తీసుకోకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.



మాట్లాడుతున్న వీఆర్వోల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి

బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా మల్లేష్ యాదవ్

రామారెడ్డి, న్యూస్‌టుడే: రామారెడ్డి మండలంలోని రెడ్డిపేట్ గ్రామానికి చెందిన మల్లేష్ యాదవ్‌ను బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు భరత్‌గౌడ్ నిర్ణయించారు. ఈ మేరకు ఆయనకు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లేష్‌యాదవ్ మాట్లాడుతూ.. తన సేవలను గుర్తించి రాష్ట్రస్థాయిలో చోటు కల్పించారని, వచ్చే ఎన్నికల్లో పార్టీకి అధికారమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు.



నియామక పత్రం అందజేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు భరత్‌గౌడ్

విద్యారంగ సమస్యలపై సర్కారు నిర్లక్ష్యం

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: విద్యారంగ సమస్యలపై సర్కారు నిర్లక్ష్యం వహిస్తోందని టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు ప్రకాష్‌నాయక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. బకాయి ఫీజురీయంబర్స్‌మెంటు విడుదల చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. ఉపకారవేతనాల మంజూరులో చర్యలు కరవయ్యాయన్నారు. నాగిరెడ్డిపేట మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకునేలా స్థానిక ఎమ్మెల్యే స్పందించాలన్నారు. లేకుంటే ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు గజేందర్, మహేందర్, సురేష్, గోపాల్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు ప్రకాష్‌నాయక్

ప్రమాదవశాత్తు చెరకు తోట దగ్ధం

కామారెడ్డి గ్రామీణం, న్యూస్‌టుడే: కామారెడ్డి మండలం తిమ్మక్‌పల్లి గ్రామంలో బుధవారం రాత్రి విద్యుదాఘాతంతో చెరకుతోట దగ్ధమైనట్లు గ్రామస్థులు పేర్కొన్నారు. గ్రామానికి చెందిన రైతు రావుల చిన్న లక్ష్మీనారాయణ చెరకుతోటపై నుంచి విద్యుత్తు తీగలు ఉండడంతో ప్రమాదం జరిగినట్లు తెలిపారు. రాత్రి 7 గంటల ప్రాంతంలో విద్యుత్తు తీగలు ఒకదానికి ఒకటి తగిలి మంటలు చెలరేగినట్లు పేర్కొన్నారు. ఎకరం పంట పూర్తిగా కాలిపోయినట్లు వివరించారు. సుమారు రూ. 50 వేల ఆస్తి నష్టం జరిగినట్లు బాధిత రైతు పేర్కొన్నారు. ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కోరారు.



కాలిపోయిన చెరకు పంటను చూపుతున్న రైతు

మహిళలపై దాడులను ఆపాలి

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులను ఆపాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి సుకన్య పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళల రక్షణలో యంత్రాంగం పూర్తిగా విఫలమైందన్నారు. విచ్చలవిడిగా దాడులకు పాల్పడుతున్నారన్నారు. హత్యలు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో మహిళల రక్షణకు సర్కారు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళా పోలీసు స్టేషన్లను పెంచాలని కోరారు. సమావేశంలో ప్రతినిధులు కళావతి, లీల, భాగ్యలక్ష్మి, ఎల్లవ్వ, బుచ్చవ్వ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి సుకన్య

నమూన ప్రకటన
బహిరంగ ప్రకటన
ఇందుమూలంగా అందరికీ తెలియజేయునది ఏమనగా నా క్లయింటుయగు శ్రీ ....వ ....నివాసంగా శ్రీ .... వారికి చెందినటువంటి గృహము ఇంటి నెం. మరియు ఖాళీ జాగా, ఈ క్రింది హద్దులు గల ఉత్తరం : ఇతరుల ఖాళీ జాగా, దక్షిణం : 20 ఫీట్ల రోడ్డు, తూర్పు: ఇతరుల ఖాళీ జాగా, పడమట:..........గారి ఇల్లు, పట్టణంలో గల దానిని కొనడానికి అగ్రిమెంట్ కుదుర్చుకున్నారు. మరియు అడ్వాన్సు కూడా ఇచ్చియున్నారు. ఇట్టి విషయంగా ఎవరికైనా అభ్యంతరములు ఉన్న ఎడల వారం రోజులలోగా సాక్ష్యములతో సహా నన్ను సంప్రదించగలరు. ఆ తరువాత వచ్చే ఎటువంటి క్లయిమ్‌లు నా క్లయింటును బైండ్ చేయజాలవు.
సం/-

విజ్ఞతగల నిర్ణయం.
వివాదాలకు అతీతం.



డిస్కౌంట్ కలదు
లక్షల విలువైన స్థిరాస్తిని కొనేముందు సరైన నిర్ణయం తీసుకోవడం అవసరం. 'ఈనాడు'లో బహిరంగ ప్రకటన ఇవ్వడం ఎంతో సులభం.
వివరాలకు సంప్రదించండి : GST 5% Applicable
Cell: 99590 97634
96528 85846

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

విద్యా ప్రదాతలు

పేద విద్యార్థులకు బాసట

అసలే పేదరికం.. ఆపై ఆర్థిక కష్టాలు.. చదువుకోవాలని ఉన్నా ఇంట్లో ఇబ్బందులు.. అలాంటి వారిని అక్కున చేర్చుకుని ఆదరిస్తున్నారు. ఆర్థిక సాయం చేస్తూ వారికి అండగా నిలుస్తున్నారు. చదువుల్లో రాణించేలా ప్రోత్సహిస్తున్నారు. తల్లిదండ్రులను చైతన్యపరుస్తూనే పేద విద్యార్థులకు భరోసా ఇస్తున్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన పలువురు చేపడుతున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా ఉంటున్నాయి.

- న్యూస్‌టుడే, కామారెడ్డి పట్టణం



15 మందికి ఉచిత విద్య

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్నారు. ఏటా చదువుల నిమిత్తం ఆర్థిక సాయం అందిస్తున్నారు. క్లబ్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, పాఠశాల సంచులను అందిస్తున్నారు. క్లబ్ అధ్యక్షుడు రమేష్ స్వయంగా పాఠశాల నిర్వహిస్తున్నారు. ఈ పాఠశాలలో 15 మంది విద్యార్థులకు ఉచిత విద్యనందిస్తున్నానని పేర్కొన్నారు. తల్లిదండ్రులు లేని పిల్లలను అక్కున చేర్చుకుని చదువుపై ఆసక్తి పెంచి తనవంతు కృషి చేస్తున్నట్లు చెప్పారు.

దివ్యాంగ పిల్లలకు అండగా

జిల్లా కేంద్రంలోని దివ్యాంగ పిల్లలకు బాంబేక్లాథ్ హౌజ్ ఆధ్వర్యంలో అండగా నిలుస్తున్నారు. పేద విద్యార్థులను గుర్తించి దుస్తులను అందజేస్తున్నారు. విజ్ఞాన్ వికలాంగ సేవాసమితి ఆధ్వర్యంలో ఇటీవల పేద దివ్యాంగుల పిల్లలకు దుస్తులను అందజేశారు. ఏటా పేదలను ఆదుకోవడానికి సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు యజమాని లాల్ పేర్కొన్నారు.



రూ.10 వేల ఆర్థిక సాయం



జిల్లాకేంద్రంలో ఓరియంటల్ పాఠశాలలో ఇద్దరు పేద విద్యార్థులకు పూర్వ విద్యార్థి మహేశ్ గుప్తా రూ.10 వేల ఆర్థిక సాయం చేశారు. ఆయన ఏటా ఇద్దరు, ముగ్గురు విద్యార్థులను దత్తత తీసుకొని చదివిస్తున్నారు. చిన్నతనంలో కష్టాలు చవిచూడకూడదని భావించి పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందిస్తున్నారు. గత ఏడాది నలుగురికి, ఈ సారి ముగ్గురికి ఆర్థిక సాయం అందించారు.

చదువుకు తోడ్పాటు



జిల్లాకేంద్రంలోని ఒక ప్రైవేటు పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 8వ తరగతి విద్యార్థి శివాణికి స్థానిక శ్రీనివాస నగర్ కాలనీ అధ్యక్షుడు కృష్ణమూర్తి రూ.12,675 ఆర్థిక సాయం అందించారు. ఏటా పేద విద్యార్థులకు తన వంతుగా అండగా నిలుస్తున్నారు. గతంలో రోటరీక్లబ్ ప్రతినిధిగా ఎన్నో సేవా కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు. ఆర్థిక స్థితిగతులు అంతగా లేని వారిని అక్కున చేర్చుకొని ఆయన తన దాతృత్వాన్ని చాటుతున్నారు.

ఎంబీబీఎస్ చదువుతున్న వారికి చేయూత



ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్నారు. ఇప్పటి వరకు రూ.లక్ష ఆర్థిక సాయం అందించారు. పెద్దమల్లారెడ్డికి చెందిన పేద విద్యార్థి అభిలాష్‌కు రూ.25 వేల ఆర్థిక సాయం చేశారు. మరో విద్యార్థిని రజిత మెడిసిన్ చదువుల ఖర్చుల నిమిత్తం రూ.35 వేల ఆర్థిక సాయం అందించారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో ఏటా 20-25 మంది పేద విద్యార్థులకు రుసుములు చెల్లిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ పేర్కొన్నారు.

రాశికో మొక్క.. పెంచుకో ఎంచక్కా

కామారెడ్డిలో సిద్ధమవుతున్న రాశివనం

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి జిల్లాలో రాశివనాలు ఏర్పాటు చేయాలని, ప్రతి మనిషి తమ రాశి ప్రకారం రెండు మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. సీఎం ఆదేశాలను కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆచరణలో పెట్టారు. పిల్లల పుట్టిన రోజు, పెళ్లి రోజు వేడుకల సందర్భంగా ఆయా వర్గాల ప్రజలు ఇక్కడ మొక్కలు నాటుకోవచ్చు. కామారెడ్డి జిల్లా పాలనాధికారి సత్యనారాయణ ప్రత్యేక చొరవ తీసుకొని కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో దీనిని సిద్ధం చేస్తున్నారు. ఇక్కడికి వచ్చి రాశి పేరు చెబితే అందుకు సరిపడే మొక్కను సూచిస్తారు. ఆ మొక్కను నాటి, చుట్టూ కంచె ఏర్పాటు చేసి పెరిగే వరకు పూర్తి బాధ్యతను నిర్వాహకులే తీసుకుంటారు. ఇందుకు మొక్కకు రూ. 5016 తీసుకుంటారు. ఈ డబ్బులను మొక్క సంరక్షణకు వెచ్చిస్తారు. నాటిన వారు ఎప్పుడైనా వచ్చి చూసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ వనంలో ఉదయం, సాయంత్రం నడక కొనసాగించేందుకు ట్రాక్ సైతం నిర్మిస్తున్నారు. నెల రోజుల్లో పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానుంది. ఇప్పటికే మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, పాలనాధికారి సత్యనారాయణ, ఎస్పీ శ్వేత, జేసీ సత్తయ్య తమ రాశి ప్రకారం మొక్కలు నాటారు. దీనిని 8 ఎకరాల్లో ఏర్పాటు చేశారు. అభివృద్ధికి పాలనాధికారి రూ. 5 లక్షలు ఇచ్చారు. దీని అభివృద్ధికి స్థానిక బ్యాంకులు సైతం ముందుకొస్తున్నాయి. ఇది పూర్తి అయితే కామారెడ్డి జిల్లా కేంద్రానికే ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.

- ఈనాడు, నిజామాబాద్



కామారెడ్డిలో నిర్మిస్తున్న రాశివనం నమూనా ఇదే ..



మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి నాటిన జంబి మొక్క



పాలనాధికారి సత్యనారాయణ నాటిన మొక్క



వివిధ రాశులకు సంబంధించిన మొక్కలు



రాశివనంలో కొనసాగుతున్న పనులు

మహనీయులను మరవని గ్రామం

- ప్రముఖుల జయంతుల నిర్వహణ
- 40 ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయం
- ఆదర్శం భిక్కనూరు పంచాయతీ

న్యూస్‌టుడే, భిక్కనూరు

స్వాతంత్ర్య సమరయోధులు, దేశ, రాష్ట్ర నాయకుల విగ్రహాలను ఆయా గ్రామాల కూడళ్లలో ప్రతిష్ఠించుకుంటాం. వారు చేసిన త్యాగాలు, దేశానికి, రాష్ట్రానికి చేసిన సేవలకు గుర్తుగా వారిమీదున్న అభిమానంతో నిలువెత్తు విగ్రహాలను ఏర్పాటు చేసుకుంటాం. వారిలోని సద్గుణాలను మనం అలవాటు చేసుకొని అదే స్ఫూర్తితో ముందుకెళ్లడం కోసం వీరి విగ్రహాలను ఏర్పాటు చేసుకుంటాం. అయితే చాలా గ్రామాల్లో ఆయా మహనీయులను రాజకీయ పార్టీలు తమ వ్యక్తులుగా చిత్రీకరిస్తుంటాయి. సదరు పార్టీ నాయకులే వారి జయంతులు, వర్ధంతులను చేస్తుంటారు. దాదాపు అన్నిచోట్ల ఇదే తంతు కొనసాగుతోంది. కానీ, భిక్కనూరు పంచాయతీ మాత్రం ప్రత్యేకం. ఇక్కడ దశాబ్దాల తరబడిగా స్వాతంత్ర్య సమరయోధులు, దేశ, రాష్ట్ర నాయకుల జయంతులను పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. 1970-80లో పాలకవర్గం చేసిన తీర్మానాన్ని నేటి పాలకవర్గం వరకు తూచా తప్పకుండా ఆచరిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాయి.



సర్దార్ పటేల్ జయంతిని నిర్వహిస్తున్న భిక్కనూరు పంచాయతీ పాలకవర్గం



సుభాష్ చంద్రబోస్ విగ్రహం

పార్టీలకతీతంగా...

భిక్కనూరులో 10 మహనీయుల విగ్రహాలు ఉన్నాయి. అందులో స్వాతంత్ర్య సమరయోధులు, దేశ, రాష్ట్ర నాయకులున్నారు. వారు ఏ పార్టీకి చెందినప్పటికీ రాజకీయాలకతీతంగా జయంతి నిర్వహిస్తారు. స్థానికంగా ఏ పార్టీకి చెందిన సర్పంచి అధికారంలో ఉన్నా మహనీయుడి జయంతి, వర్ధంతి మరిచిపోరు. అదో బాధ్యతగా నిర్వర్తిస్తారు. ముందుగా పంచాయతీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించిన తర్వాతే ఇతరులు చేసుకుంటారు. పంచాయతీ పాలకవర్గం వచ్చే వరకు వేడుకలు ప్రారంభించరు. గతంలో జయంతులు, వర్ధంతులు పంచాయతీ వారే నిర్వహించేవారు. అయితే గత పదిహేనేళ్ల నుంచి మాత్రం జయంతులే చేపడుతున్నారు.

ఖర్చంతా పంచాయతీదే..

మహనీయుల జయంతుల సందర్భంగా ఖర్చంతా పంచాయతీదే. ఉత్సవానికి ముందుగా సదరు మహనీయుడి విగ్రహానికి రంగులు వేయించడం, ఏర్పాట్లు వారే చేస్తారు. విగ్రహం మరమ్మతుకు గురైనా వారే చేపడతారు. జయంతి రోజున ఉదయం 10 గంటలలోపే విగ్రహం వద్దకు పాలకవర్గ సభ్యులంతా చేరుకొని పూలమాలలు వేస్తారు. రోగులకు పండ్లు పంపిణీ చేస్తారు. ఉత్సవాలకు హాజరైన విద్యార్థులకు మహనీయుల గురించి అవగాహన కల్పిస్తారు. ఈ సంప్రదాయం నాలుగు దశాబ్దాలుగా కొనసాగుతోంది.



భిక్కనూరు ముఖచిత్రం

మహనీయులను స్మరించుకోవాలి

- నర్సింహారెడ్డి, సర్పంచి, భిక్కనూరు



దేశం, రాష్ట్రం కోసం త్యాగాలు చేసిన మహనీయులను మనం స్మరించుకోవాల్సిన అవసరం ఉంది. జయంతులను నిర్వహించుకోవడం ద్వారా వారిలో మంచితనం కొంతైనా అలవడుతుంది. మన పిల్లలకు వారి గురించి అవగాహన ఏర్పడుతోంది. మా పంచాయతీ ఆధ్వర్యంలో 40 ఏళ్ల నుంచి మహనీయుల జయంతులను గ్రామ పంచాయతీయే నిర్వహిస్తోంది. ఏ పార్టీ వ్యక్తి పదవిలో ఉన్నా ఈ సంప్రదాయం కొనసాగిస్తాం.

ఇప్పటి తరానికి తెలుస్తోంది

- తునికి వేణు, మాజీ ఉపసర్పంచి



స్వాతంత్ర్య సమరయోధులు, దేశనాయకులు, రాష్ట్ర నాయకుల జయంతులను పంచాయతీ అధికారికంగా నిర్వహిస్తోంది. గ్రామంలో ఎన్ని విగ్రహాలు ఉన్నాయో వారందరి జయంతులను ఘనంగా జరిపిస్తారు. ఈ సంస్కృతి భిక్కనూరులో తప్ప మరెక్కడా కనిపించదు. మహనీయుల గురించి ఇప్పటి తరానికి కూడా తెలుస్తోంది. మంచి సంస్కృతి అలవడుతుంది.




మాచారెడ్డి వెనుకబడిన తరగతుల బాలుర వసతిగృహం ఆవరణలో పచ్చని చెట్లు : రత్నపురిగడ్డ తోట

ఆహ్లాదం..ఆరోగ్యం



పాలకూర తోట

మాచారెడ్డి మండల కేంద్రంలోని వెనుకబడిన బాలుర వసతి గృహంలో విద్యార్థులు పెంచుతున్న పోషక వనం (కిచెన్ గార్డెన్) ఆకట్టుకుంటోంది. వసతిగృహం ఆవరణలో కిచెన్ గార్డెన్‌తో పాటు వివిధ రకాల 170 మొక్కలు, చెట్లు పచ్చదనాన్ని పంచుతున్నాయి. ఈ గృహంలో మొత్తం 51 మంది విద్యార్థులుండగా వారిని బృందాలుగా చేసి కిచెన్ గార్డెన్‌తో పాటు మొక్కల సంరక్షణ బాధ్యత అప్పగించారు. నిత్యం కలుపు తీయడం.. నీరు పారించడం చేస్తారు. సెలవు రోజుల్లో మరింత ఎక్కువ సమయం కేటాయిస్తారు. పాలకూర, రత్నపురిగడ్డ, కొత్తిమీర, పుదీన, టమాట, వంకాయ తదితర కూరగాయలు పెంచుతున్నారు. వీటితో పాటు మునగ, కరివేపాకు, ఉసిరి, మామిడి, చింత చెట్లను సైతం పెంచారు. దీని వల్ల విద్యార్థులకు ఆహ్లాదంతో పాటు ఆరోగ్యం కూడా ఒనగూరుతోంది. ఈ పోషక వనం వల్ల తాజా కూరగాయలు తింటున్నామని విద్యార్థులు 'న్యూస్‌టుడే'కు చెప్పారు. **- న్యూస్‌టుడే, మాచారెడ్డి**

క్రీడల్లో మెరికలు

వాలీబాల్‌లో రాష్ట్రస్థాయిలో రాణిస్తున్న గిరిజన విద్యార్థినులు

న్యూస్‌టుడే, గాంధారి

పేట్‌సంగెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థినులు రాష్ట్రస్థాయిలో రాణిస్తున్నారు. ఆరో తరగతి నుంచి వాలీబాల్ క్రీడలో ప్రత్యేక శిక్షణ తీసుకుంటూ నైపుణ్యం సాధించారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేకంగా సాధన చేస్తూ మండల, జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చాటారు. జిల్లాలోనే పేట్‌సంగెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వాలీబాల్ ఆటలో ప్రత్యేక స్థానం ఉంది. అందుకు తగ్గట్లుగానే ఏటా రాష్ట్ర, జాతీయ స్థాయి వాలీబాల్ పోటీల్లో ఎక్కువ సంఖ్యలో క్రీడాకారులు ఇక్కడి నుంచే ప్రాతినిధ్యం వహిస్తుండడం విశేషం.



పోటీల్లో ఆడుతున్న క్రీడాకారిణులు (దాచిన చిత్రం)

పేట్‌సంగెం పంచాయతీ పరిధిలోని ధన్‌సింగ్‌తండా, గుడివెనుకతండా, పేట్‌సంగెం వంటి మారుమూల గ్రామాలకు చెందిన క్రీడాకారులే అధికంగా రాష్ట్రస్థాయి పోటీల్లో రాణిస్తున్నారు. వసతులు సరిగ్గా లేకున్నా ఆటలపై ఉన్న ఆసక్తితో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో నిత్యం సాధన చేస్తూ ఈ ఆటలో రాణిస్తున్నారు. క్రీడపై ఉన్న ఆసక్తితో క్రీడాకారిణులు రోజూ క్రమం తప్పకుండా శిక్షణ తీసుకుంటున్నారు. కళాశాల నుంచి రాగానే పాఠశాల మైదానంలో వాలిపోతారు. సెలవు రోజుల్లో సైతం ఉదయం, సాయంత్రం సాధన చేస్తారు. నిత్యం ఆటలో మెలకువలు సాధించేందుకు పరితపిస్తారు.

కళాశాల స్థాయిలో ప్రతిభ

పాఠశాల స్థాయిలో రాష్ట్ర, జాతీయ స్థాయి వాలీబాల్ పోటీల్లో రాణించిన క్రీడాకారులు తమ ప్రతిభను అదే విధంగా కొనసాగిస్తున్నారు. పాఠశాల స్థాయిలో సాధించిన నైపుణ్యాన్ని కళాశాల స్థాయిలో సైతం కొనసాగిస్తున్నారు. కళాశాల స్థాయి క్రీడలకు ప్రత్యేకంగా వ్యాయామ ఉపాధ్యాయులు లేకున్నా క్రీడాకారులు ఇంటి వద్ద శిక్షణ కొనసాగిస్తున్నారు. వేర్వేరు కళాశాలల్లో చదువుతున్నా స్థానిక పాఠశాల మైదానంలో సాధన చేస్తూ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై తమ ప్రత్యేకతను చాటుతున్నారు..

ఈనాడు ఛాంపియన్ పోటీల్లో..

మండలంలోని పలువురు గిరిజన క్రీడాకారిణులు 'ఈనాడు' ఛాంపియన్ పోటీల్లో గాంధారి ప్రభుత్వ జూనియర్ కళాశాల తరపున పాల్గొని జిల్లాస్థాయిల బాలికల వాలీబాల్ పోటీల్లో మొదటి స్థానంలో నిలిచారు. అనంతరం వరంగల్‌లో జరిగిన రీజినల్ స్థాయిలో సైతం అత్యుత్తమ ప్రతిభ కనబరిచి హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

మూడుసార్లు జాతీయ టోర్నీకి...

- సోనియా, ధన్‌సింగ్ తండా



పాఠశాల క్రీడల్లో మూడుసార్లు జాతీయ స్థాయిలో, ఐదుసార్లు రాష్ట్రస్థాయి టోర్నీల్లో పాల్గొన్నాను. ప్రస్తుతం గాంధారి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్నాను. కళాశాల స్థాయిలో మొదటిసారిగా రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నాను. ఇటీవల మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగిన అండర్ -19 రాష్ట్రస్థాయి వాలీబాల్ పాల్గొన్నాను.

పతకం సాధించేందుకు కృషి చేస్తా

- బి.మౌనిక, గుడివెనుక తండా



కళాశాల స్థాయి క్రీడల్లో రెండుసార్లు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాను. పాఠశాల క్రీడల్లో ఐదుసార్లు రాష్ట్రస్థాయిలో, ఒకసారి జాతీయ టోర్నీల్లో పాల్గొన్నాను. స్థానిక పాఠశాలలో ఏటా జరిగే వేసవి శిబిరంలో శిక్షణ తీసుకుంటున్నాను. ప్రస్తుతం కామారెడ్డిలో ఒక ప్రైవేటు కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్నాను. చదువును కూడా నిర్లక్ష్యం చేయను.

మొదటిసారి రాష్ట్రస్థాయిలో..

- సోనా, ధన్‌సింగ్ తండా



కళాశాల స్థాయిలో మొదటిసారి రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాను. ప్రస్తుతం గాంధారి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్నాను. కళాశాల ముగియగానే సాయంత్రం ఉన్నత పాఠశాల మైదానంలో పాఠశాల క్రీడాకారులతో కలిసి సాధన చేస్తాను. ఈ కసరత్తే కళాశాల స్థాయిలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యేలా చేసింది.

రెండుసార్లు జాతీయ స్థాయికి...

- ఎం. మౌనిక, కాయితీ తండా



పాఠశాల క్రీడల్లో రెండుసార్లు జాతీయ స్థాయి, ఐదు సార్లు రాష్ట్రస్థాయి పోటీలల్లో పాల్గొన్నాను. ప్రస్తుతం గాంధారి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్నాను. కళాశాల స్థాయి క్రీడల్లో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాను. స్థానిక వ్యాయామ ఉపాధ్యాయుడి సహకారంతో నిత్యం శిక్షణ తీసుకుంటున్నాను.

వారికి ప్రత్యేక ఆసక్తి..

- లక్ష్మణ్ రాథోడ్, వ్యాయామ ఉపాధ్యాయుడు, పేట్‌సంగెం



పేట్‌సంగెం పంచాయతీ పరిధిలోని తండాల క్రీడాకారులకు వాలీబాల్ అంటే ప్రత్యేక ఆసక్తి. రోజూ వచ్చి సాధన చేస్తారు. వేసవి సెలవులు, ఇతర సెలవు రోజుల్లో పాఠశాల క్రీడాకారులతో కలిసి శిక్షణ తీసుకుంటారు. పాఠశాల స్థాయిలో అనేక పతకాలు కొల్లగొట్టారు. ఇప్పుడు కళాశాల స్థాయి క్రీడల్లో రాణిస్తున్నారు.



వరంగల్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

నోటమి

బోధన్, న్యూస్‌టుడే

- ● పంచాయతీల ఎన్నికల ఖర్చు రూ.కోట్లకు
- ● పంతానికి పోయి అప్పులపాలు
- ● గెలిచినా ఆర్థికంగా కుదేలు

గ్రామాన్ని.. ప్రజలను కుటుంబంగా భావించి సేవా దృక్పథంతో ఎన్నికల్లో పోటీ చేయాల్సిందిపోయి పదవిని కిరీటంగా భావించి చితికిపోతున్నారు. ఓటమి చెందిన వారితోపాటు గెలిచిన వారూ కుదేలవుతున్నారు. ఓటర్లు కూడా డబ్బు ఎవరు ఎక్కువ ఇస్తే వారినే తమ వారిగా భావిస్తున్నారు తప్ప ఎన్నికల తరువాత అభివృద్ధిని పరిగణనలోకి తీసుకోవడం లేదు. ఇతర ఎన్నికల తరహాలోనే స్థానిక సంస్థలకూ ఎన్నికల కమిషన్ వ్యయపరిమితిని విధించింది. ఆ పరిమితికి చిక్కకుండా డబ్బు, మద్యం, విందులు షరామామూలయ్యాయి. గతంలో కమిషన్ పరిధిలో వ్యయపరిమితి నియంత్రణ ఉండేది. ఇప్పుడా అధికారాలను జిల్లా కలెక్టర్లు, జిల్లా పోలీసు అధిపతికి కట్టబెడుతూ నిర్ణయం వెలువడింది. ఓటుకు నోటు ఇస్తే జైలు శిక్ష విధించే అధికారాన్ని ఇచ్చారు.

2013 పంచాయతీ ఎన్నికలకు సంబంధించి కొన్ని ఉదాహరణలు ఇవి

రెంజల్ మండలంలో బీసీ మహిళకు రిజర్వు చేసిన చిన్న పంచాయతీలో గెలుపొందిన సర్పంచి భర్త రూ.12 లక్షలు వదిలించుకున్నారు. ఓడిన మహిళ భర్త సైతం ఉన్న రెండెకరాల భూమిని పోగొట్టుకున్నారు. పోలింగ్ సమయంలో మరో రూ.4 లక్షల అప్పు దొరికి ఉంటే గెలిచేవారమని ఇప్పటికీ సన్నిహితుల వద్ద చెబుతున్న ఆయన అమ్ముకున్న రెండెకరాల గురించి మాత్రం ఆలోచించడం లేదు.

బోధన్ మండలంలో మహిళకు రిజర్వు అయిన ఒక మైనర్ పంచాయతీ ఎన్నికలో భార్యను పోటీ చేయించిన వ్యక్తి రూ.30 లక్షలు వ్యయం చేసినట్లు ప్రచారం ఉంది. 1500 మంది ఓటర్లు ఉన్న ఆ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచిగా గెలిచినా వారి ఇంటిని మాత్రం ఆర్థిక చిక్కుల్లోకి నెట్టుకున్నారు.

మోర్తాడ్ మండలంలోనూ ఓసీకి కేటాయింపైన ఓ పంచాయతీ ఎన్నికల్లో మరో సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు పోటీపడ్డారు. అందులో ఒకరు మాజీ ప్రజాప్రతినిధి. గెలుపు లక్ష్యంగా ఎత్తుకుపై ఎత్తులు, అదుపులేని ఖర్చుతో ఇద్దరూ కలిసి సుమారు రూ.కోటి ఖర్చు చేశారు. ఓడిన వ్యక్తి ఆర్థిక ఊబిలో చిక్కుకొని బయటకు రాలేకపోతున్నారు.

బోధన్ మండలంలో ఓసీకి కేటాయింపు జరిగిన ఓ చిన్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచిగా గెలుపొందిన అభ్యర్థి ఆర్థికంగా దివాళా తీశారు. కారణం ఎన్నికల ఖర్చు. గెలుపు లక్ష్యంగా ఆయన సుమారు రూ.60 లక్షలు వెచ్చించారు. ఇప్పటికీ ఆయన తనఖా పెట్టిన భూములను విడిపించుకోలేదు. నెలకు రూ.40 వేల వడ్డీ చెల్లిస్తున్నట్లు ప్రచారంలో ఉంది. తన విజయంపై ప్రత్యర్థులు చేసిన చులకన వ్యాఖ్యలను పంతానికి తీసుకున్న ఆయన ఒక్కో ఓటును రూ.2 వేలకు కొనుగోలు చేసి విజయం సాధించారు. ఇప్పుడు అప్పుల భారం ఆయన్ను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది.



అప్పుడే అంచనాలు షురూ..

ప్రస్తుతం పంచాయతీ పాలకుల పదవీ కాలం సమీపిస్తోంది. వచ్చే ఆగస్టు లేదా అంతకు ముందే తిరిగి ఎన్నికలు నిర్వహించే సంకేతాలు కనిపిస్తున్నాయి. కొత్త పంచాయతీల ఏర్పాటు, రిజర్వేషన్ల ఖరారు కసరత్తును అధికార యంత్రాంగం ముమ్మరం చేసింది. ఈ క్రమంలో పల్లెల్లో పంచాయతీ ఎన్నికల చర్చ మొదలైంది. గ్రామ ప్రథమ పౌరుడి కుర్చీపై ఆశతో ఉన్న వ్యక్తులు రిజర్వేషన్లను ఆసక్తితో గమనిస్తున్నారు. మొన్నటి దసరా పండుగ నుంచే విందులు మొదలుపెట్టారు. ఎవరెవరు పోటీ చేస్తారనే విషయంపై సామాజికవర్గాల వారీగా చర్చలు నడుస్తున్నాయి. పోటీ చేసే అవకాశం ఉందని అంచనా వేస్తున్న వ్యక్తుల ఆర్థికస్థితిపైనా చర్చ నడుస్తోంది.

2013లో పరిమితికి లోబడి ఎవరైనా పోటీ చేశారా అంటే.. లేదనేది బహిరంగ రహస్యమే. అధికారిక రికార్డుల్లో మాత్రం పరిమితి మేరకే లెక్కలు చూపారు. ఈ విషయంలో అధికారుల సహకారం ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఓడిన వారిలో చాలా వరకు ఎన్నికల ఖర్చు వివరాలు అందించలేదు. దానిని అక్కర్లేని విషయంగా లెక్కగట్టారు. అలాంటి వారు మళ్లీ పోటీకి అనర్హులని కమిషన్ చేసిన ప్రకటనను పెద్దగా పట్టించుకోవడంలేదు.

జిల్లాలో ఎన్ని కొత్త పంచాయతీలు వెలుస్తాయనే ఉత్కంఠ కొనసాగుతోంది. పదవుల ఆశ కొందరిని ఊరిస్తుండగా, మళ్లీ పండగ వాతావరణం రాబోతుందని ఓటరు ఎదురుచూస్తున్నారు. ఎన్నికల వ్యయపరిమితి అజమాయిషీ దగ్గరగా ఉండాలని భావించిన కమిషన్ జిల్లా అధికారులకు బాధ్యత అప్పగించినట్లు స్పష్టమవుతోంది. ఉల్లంఘనకు పాల్పడే వారికి జైలు శిక్ష విధించే విశేష అధికారాలు కట్టబెట్టడం కొత్త పరిణామం. 2013 వరకు మండల అధికారుల ద్వారా కమిషన్‌కు పోటీ అభ్యర్థుల ఖర్చు వివరాలు వెళ్లేవి.

ఇదీ వ్యయ పరిమితి

2013 స్థానిక ఎన్నికల్లో కమిషన్ ఆదేశాల ప్రకారం వ్యయ పరిమితి ఇలా ఉండేది


- ▲ పది వేల జనాభా దాటిన పంచాయతీల్లో సర్పంచి అభ్యర్థికి రూ. 80 వేలు
- ▲ పది వేల జనాభాలోపు ఉన్న గ్రామాల సర్పంచి అభ్యర్థి రూ. 40 వేలు
- ▲ పది వేల జనాభా దాటిన పంచాయతీలో వార్డు సభ్యుడు రూ. 10 వేలు
- ▲ పది వేల జనాభాలోపు పంచాయతీ వార్డు సభ్యుడు రూ. 6 వేలు
- ▲ జడ్పీటీసీ అభ్యర్థి రూ. 2 లక్షలు
- ▲ ఎంపీటీసీ అభ్యర్థి రూ. లక్ష

గెలిచిన ప్రజాప్రతినిధులు ప్రస్తుతం పొందుతున్న గౌరవ వేతనం

- ▲ సర్పంచులకు నెలకు రూ. ఐదు వేలు
- ▲ మూడేళ్ల కింద మేజర్ పంచాయతీ సర్పంచుల గౌరవ వేతనం రూ. వెయ్యి, మైనర్ గ్రామాల సర్పంచులకు రూ. 600
- ▲ జడ్పీటీసీ, ఎంపీపీలకు ప్రస్తుత వేతనం రూ. 10 వేలు(మూడేళ్ల కిందట రూ. 1500)
- ▲ ఎంపీటీసీ సభ్యుడు రూ. 5 వేలు (సమావేశాలు జరిగినప్పుడు రవాణా భత్యంగా రూ. 100 అదనం)
- ▲ పంచాయతీ వార్డు సభ్యులకు ఎలాంటి గౌరవ వేతనం లేదు.

ఎన్నికల ఖర్చే అవినీతికి మూలం

కేవలం గ్రామాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని పదవులు పొందాల్సిన చోట గెలుపు పరమావధిగా అభ్యర్థులు చేస్తున్న ఖర్చు శరాఘాతంగా మారుతోంది. రాజకీయ, వ్యక్తిగత ప్రతిష్ఠకు ఎన్నికలను వేదిక చేసుకుంటున్నారు. త్వరలో జరిగే అవకాశాలున్న పంచాయతీ ఎన్నికల కోసం కమిషన్ రూపొందించిన మార్గదర్శకాలకు పౌరుల సహకారం ఉంటే ఆశించిన ఫలితాలు వస్తాయనడంలో సందేహంలేదు. పదవుల అవినీతికి అడ్డుకట్ట పడుతుంది. ప్రతి పైసా పల్లె ప్రగతి కోసం ఉపయోగపడుతుంది. రూ. లక్షల ఖర్చుతో పదవులు అధిష్ఠించే పాలకులు సంపాదన మీదే ధ్యాసపెడతారనే వాస్తవాన్ని సంఘ సంస్కర్తలు, స్వచ్ఛంద సంస్థలు ప్రచారం చేయాల్సిన అవసరం ఉంది.



	నిజామాబాద్ జిల్లాలో	కామారెడ్డి జిల్లాలో
గ్రామపంచాయతీలు	393	323
మేజర్ పంచాయతీలు	54	16
కొత్త పంచాయతీల ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు	161	170

జీవనభృతి పింఛన్ల పంపిణీపై రసాభాస

దోమకొండ, న్యూస్‌టుడే: దోమకొండ తపాలా కార్యాలయం వద్ద బుధవారం జీవనభృతి పింఛన్ల పంపిణీపై రసాభాస చోటుచేసుకుంది. జీవనభృతి పింఛన్ల కోసం గ్రామంలో బీడీ కార్మికులందరు తపాలా కార్యాలయానికి చేరుకున్నారు. ఇప్పటికే రెండు రోజులుగా వేచి చూస్తున్న లబ్ధిదారులు తపాలా కార్యాలయంలో జీనవభృతి పింఛన్లు పంపిణీ చేస్తారని తెలుసుకొని తరలివచ్చారు. తపాల సిబ్బంది, పోస్టుమాస్టరు పింఛను పంపిణీ చేయడంలో జాప్యం చేశారని పేర్కొంటూ.. లబ్ధిదారులు గగ్గోలు పెట్టారు. గ్రామ కార్యదర్శి చంద్రశేఖర్‌రావు, సర్పంచి శారద తపాలా కార్యాలయానికి చేరుకుని, తపాలా సిబ్బందిపై కోపగించారు. పోస్టుమాస్టరు భిక్షపతి మాట్లాడుతూ... తమకు బ్యాంకు నుంచి రూ. 50 వేలు మాత్రమే ఇచ్చారని తెలిపారు. బ్యాంకు నుంచి పూర్తి నగదు అందించకపోవటంతో సమస్య తలెత్తుతోందన్నారు. రూ. 50 వేలు ఎవరికి పంచాలని నిట్టూర్చారు. సర్పంచి, కార్యదర్శి జోక్యం చేసుకుని మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వారికి మొదట పింఛన్లు ఇవ్వాలని సూచించారు. కేవలం కొందరికే పంపిణీ చేయడంతో నగదు అయిపోయింది. దీంతో మిగతా వారు ఉసూరుమని వెనుదిరిగారు.



తపాలా కార్యాలయం వద్ద పింఛన్‌దారుల పాట్లు

గడీ కోటలో రామ్‌చరణ్ పూజలు

దోమకొండ, న్యూస్‌టుడే: దోమకొండ గడీకోటలోని మహాదేవుని ఆలయంలో గురువారం సినీ నటుడు రాంచరణ్ ప్రత్యేక పూజలు చేశారు. గడీకోటకు చేరుకున్న ఆయనకు కోటలో సిబ్బంది ఏర్పాట్లు చేశారు. మహాదేవుని ఆలయంలో ఆయన అభిషేకాలు చేశారు. గడీ కోటలో మధ్యాహ్నం గడిపి, తిరిగి వెళ్లిపోయారు. కోట సిబ్బంది ఆయన రాకను గోప్యంగా ఉంచారు.



దోమకొండ గడీకోటలో సినీనటుడు రామ్‌చరణ్

విధుల నిర్వహణలో చాలా నేర్చుకున్నా

● సిక్తాపట్నాయక్

బోధన్, న్యూస్‌టుడే: బోధన్ సబ్ కలెక్టర్‌గా చాలా విషయాలు నేర్చుకున్నానని గ్రేటర్ హైదరాబాద్‌కు అదనపు కమిషనర్‌గా పదోన్నతిపై వెళ్తున్న సిక్తాపట్నాయక్ అన్నారు. గురువారం ఆమెకు డివిజన్‌లోని తహసీల్దార్లు వీడ్కోలు పలికారు. అందరూ స్నేహపూర్వక సహకారం అందించారన్నారు. కొత్త సబ్ కలెక్టర్ అనురాగ్ జయంతి, ఏవో శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



బదిలీపై వెళ్తున్న సిక్తాపట్నాయక్‌కు జ్ఞాపిక అందిస్తున్న తహసీల్దార్లు

(Dwaraka) https://t.me/telugudailynews

పంటల సాగు మొదలయ్యేలోపు మిషన్ భగీరథ పైపులైను పనులు పూర్తి చేసి రైతు నష్టపోకుండా చూడాలని సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పినా వాళ్లకు చెవికెక్కలేదు. సరిగ్గా ఖరీఫ్‌లో పొలం పనులు మొదలయ్యేటప్పుడు వచ్చి పైపులు వేస్తామని, పంట పరిహారం ఇస్తామని రైతులను సాగుకు దూరం చేశారు. తీరా పనులు పూర్తయ్యేదశకు వచ్చేటప్పటికి పరిహారం మాటెత్తకుండా తప్పించుకొనే ప్రయత్నం చేస్తున్నారు. తవ్వకాల్లో తీసిన మట్టిని సైతం చదును చేయకుండా పొలాల్లోనే కుప్పలుగా వదిలేసి రబీ పంటల సాగుకు ఆస్కారం లేకుండా చేశారు. ఈ విషయమై నెలల తరబడి విన్నవిస్తున్నా పట్టించుకొనే నాథుడే కరవయ్యాడని బాధిత రైతులు వాపోతున్నారు.

సాగుకు దూరం చేశారు

పరిశీలన

పొలాల్లో సాగుకు పనికి రాకుండా పేరుకుపోయిన సౌడు మట్టి కుప్పలు

- పరిహారం ఇస్తామని ఖరీఫ్ సాగు నిలిపివేత
- పైపులైన్లు వేశారు- మట్టిని తొలగించడం మరిచారు
- మళ్లీ రబీ పనులకు ప్రతిబంధకం
- నష్టాల్లో రైతులు

న్యూస్‌టుడే, కమ్మర్‌పల్లి

శ్రీరాంసాగర్ జలాశయం నుంచి జగిత్యాల జిల్లాకు తాగునీరు అందించడానికి మిషన్ భగీరథలో భాగంగా పైపులైను పనులు జరుగుతున్నాయి. శ్రీరాంసాగర్ నుంచి కాకతీయ కాలువను ఆనుకొని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం డబ్బా గ్రామం వద్ద నిర్మించే సంపు వరకు ప్రధాన పైపులైను వేస్తున్నారు. కమ్మర్‌పల్లి మండలం ఉప్లూర్ గ్రామంలోని కాకతీయ కాలువకు సమీపంలో జూన్‌లో ఈ పనులు ప్రారంభమయ్యాయి. 12 మీటర్ల పొడవు, 1.5 మీటర్ల వెడల్పు గల పైపులను వేయడానికి ఉప్లూర్ గ్రామంలో కొత్త మంది రైతుల పట్టాభూముల్లోంచి తవ్వకాలు తీయాలని నిర్ణయించారు.

ఖరీఫ్ ఆరంభంలో

ఖరీఫ్ సిజన్ కావడంతో పొలాలు సాగు చేస్తామని రైతులు తవ్వకాలు తీయడానికి అంగీకరించలేదు. పొలం వేయకుండా నష్టపోయినందుకు పరిహారం ఇస్తామని, తవ్వకాలు తీసిన చోట మట్టిని చదును చేసి ఇస్తామని రైతులను గుత్తేదారు, అధికారులు కలిసి ఒప్పించారు. జూన్ నుంచి నవంబరు వరకు పనులు జరగడంతో రైతులు సాగుకు దూరమయ్యారు.

నిలిచిన పనులు

గడిచిన ఆరు నెలల్లో రైతులు పరిహారం కోసం ప్రశ్నిస్తే దాటవేస్తూ పనులు తుదిదశకు తెచ్చారు. తవ్వకాలు చేపట్టినచోట మట్టిని చదును చేయలేదు. పరిహారంపై తేల్చకపోవడంతో ఆగ్రహించిన రైతులు జరుగుతున్న పనులను అడ్డుకొని నిలిపేశారు. ఇస్తామన్న పరిహారం చెల్లించాలని అంతవరకు పనులు చేసేది లేదని భీష్మించడంతో పదిహేను రోజుల క్రితం పనులు నిలిచిపోయాయి.



ఈ చిత్రంలో కనిపిస్తున్నది మోహన్‌రెడ్డి అనే రైతు పొలం. ఇందులో పైపులైను కోసం 200 మీటర్ల దూరం తవ్వకాలు చేపట్టి పూర్తి చేశారు. రైతు భూమిని చదును చేసుకొన్నారు. మళ్లీ గేట్ వాల్వు పెట్టలేదని పొలంలో తవ్వారు. రెండు నెలలు అవుతున్నా ఇంతవరకు పనులు పూర్తి చేయలేదు. దీంతో రబీసాగుకు ఇబ్బందిగా ఉందని, తరచుగా చేపట్టే పనులతో తీవ్రంగా నష్టపోతున్నామని వాపోతున్నారు.



ఉప్లూర్‌లో నిలిచిన మిషన్ భగీరథ ప్రధాన పైపులైను పనులు

80 ఎకరాల్లో నష్టం

ఉప్లూర్‌లోని రైతు పట్టా భూముల్లో పైపులైను పనుల తవ్వకాలతో ఖరీఫ్‌లో 80 ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేయలేకపోయారు. ఈ పట్టాభూములకు చెందిన 20 మంది రైతులకు పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చి పనులు పూర్తయ్యేదశకు తెచ్చారు. కానీ పరిహారం ఎప్పుడు చెల్లిస్తారో స్పష్టంగా చెప్పడం లేదు. సాగుకు దూరం అయినందుకు రైతులు ఇప్పటికే రూ. 50 లక్షల వరకు ఆదాయం కోల్పోయారు.

సొంతంగానే చదును

పైపులైను కోసం తవ్వకాలు జరిపి పొలంలోనే మట్టి కుప్పలు పోశారు. దీన్ని చదును చేయాలని బాధిత రైతులు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదు. ఇటువైపు వచ్చి చూసిన దాఖలాలు లేవని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత్యంతరం లేక కొంత మంది సొంతంగా పొక్లెయిన్‌తో ఎత్తిపోసుకొని ట్రాక్టర్ల సాయంతో చదును చేసుకొని రబీ పంటకు సిద్ధం అవుతున్నారు. మరికొంత మంది రైతులు మట్టిని చదును చేసుకొనే ఆర్థిక స్థోమత లేక రబీ సాగుకు దూరం అవుతున్నారు. తవ్వకాలతో రైతుల పొలాలకు సాగునీరు అందించే పైపులు పగిలిపోయినా పట్టించుకోలేదని రైతులు వాపోయారు.



ఇస్తామని ఇవ్వలేదు

- బైండ్ల మోహన్, రైతు, ఉప్లూర్

పైపులైను పనులతో నా మూడు ఎకరాల పొలం ఖరీఫ్‌లో వేయలేకపోయాను. పరిహారం ఇస్తామని ఇవ్వలేదు. తవ్వకాలను పూడ్చి మట్టి చదును చేయాలని అడిగితే పట్టించుకోవడం లేదు. రెండు నెలలుగా సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, గుత్తేదారులతో మొర పెట్టుకున్నా ఫలితం లేకపోయింది.

సౌడు భూమిగా మార్చేశారు

- నడ్పి భూమన్న, రైతు, ఉప్లూర్



ఈ ప్రాంతంలో సౌడు భూమి ఉండడంతో మొరం పోసి, మట్టి వేసి మూడేళ్లు వరుసగా సాగు చేస్తే పొలం పంట పండుతుంది. పైపుల తవ్వకాలతో సౌడు మట్టిని పైకి తీసి పోశారు. పొలమంతా సౌడు మట్టి కుప్పలుగా మార్చారు. పంటకు, భూమికి రూపాయి పరిహారం రాలేదు. ఇప్పుడు మళ్లీ పొలాన్ని బాగు చేసుకోవాలంటే రూ. లక్షకు పైగా కావాలి. మరలా మూడేళ్లు వరుసగా కష్టపడితేగాని పొలం చేతికి రాదు. పంట పండదు.

రైతులకు న్యాయం చేస్తాం

- జ్ఞాన్‌కుమార్, మిషన్ భగీరథ ఈఈ, కరీంనగర్

సమస్య నా దృష్టికి వచ్చింది. బాధిత రైతులకు పంట పరిహారం చెల్లించేలా ప్రయత్నిస్తాను. పొలాల్లో మట్టికుప్పలు వేసిన చోట తొలగించే బాధ్యత మాదే. తొలగించాలని సూచిస్తాను. పైపులైను పనులు పూర్తి చేయడానికి రైతులు సహకరించాలి.

మద్దతు ధర ఇవ్వడంలో ప్రభుత్వం విఫలం

ఆర్మూర్ పట్టణం, న్యూస్‌టుడే: ఆరుగాలాలు కష్టపడి రైతు పండించిన ధాన్యానికి కనీస మద్దతు ధరను ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ సభాపతి సురేష్‌రెడ్డి విమర్శించారు. గురువారం ఆయన ఆర్మూర్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉత్తర తెలంగాణాలోనే పసుపు, ఎర్రజొన్న పంటలను అధికంగా పండించే ఆర్మూర్ ప్రాంత రైతులు కనీస మద్దతు ధర లేక అల్లాడుతున్నారని, కాంగ్రెస్ హయాంలో 2008లో క్వింటా పసుపునకు రూ. 4500 నుంచి 16000 వరకు ధర లభించిందని, ఇప్పుడా పరిస్థితి లేదన్నారు. ఆర్మూర్ ప్రాంతంలో పసుపు బోర్డు ఏర్పాటు కేవలం ప్రకటనలకే పరిమితమైందని, గతంలో పసుపు పంట వంగడాలను అందుబాటులోకి తేవడానికి కమ్మర్‌పల్లి, దర్పల్లి, వేల్పూర్ మండలాల్లో పసుపు పరిశోధన కేంద్రాలను ఏరాటు చేశామని, ఇప్పుడు వాటిని పటించుకున్నవారే కరువయ్యారన్నారు. తెలంగాణలో వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి జోన్‌ను ఏర్పాటు చేయాలని సురేష్‌రెడ్డి డిమాండ్ చేశారు. రైతుల కష్టాలను నేరుగా పంచుకోవాలనే ఉద్దేశంతో ఈ నెల 6న ఆర్మూర్ మండలం ఆలూర్‌లో పెద్ద ఎత్తున రైతు సదస్సును నిర్వహిస్తున్నామని, టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, రైతు విభాగం అధ్యక్షుడు కోదండరెడ్డి రానున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సదస్సులో రైతులతో నేరుగా చర్చించి మద్దతు ధరపై ప్రకటన చేస్తామన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తాహెర్ బిన్ హుందాన్ మాట్లాడుతూ..సరైన మార్కెటింగ్ సౌకర్యం లేకనే రైతులు నష్టపోతున్నారని వాపోయారు. రాజారాం యాదవ్ మాట్లాడుతూ.. ఆలూర్ డిక్లరేషన్‌లో రైతులకు కనీస మద్దతు ధరను ప్రకటిస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ కేత్ మజ్దూర్ సంఘ సమన్వయకర్త అన్వేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి మార చంద్రమోహన్, ఆర్మూర్ మున్సిపల్ మాజీ ఛైర్మన్ కంచెట్టి గంగాధర్, పట్టణ కాగ్రెస్ అధ్యక్షుడు గంగమోహన్ చక్రూ, నాయకులు పీసీ బోజన్న, నర్మే నవీన్, శికారి శ్రీనివాస్, ఏలేటి నవీన్, మహమూద్ అలీ, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆర్మూర్‌లో మాట్లాడుతున్న మాజీ సభాపతి సురేష్‌రెడ్డి

మార్కెట్‌కు అనుమతించొద్దు

సోన్‌పేట్ గ్రామస్థుల ఆందోళన



ఈఈ రామారావుతో వాగ్వాదానికి దిగిన సోన్‌పేట్ గ్రామస్థులు

పోచంపాడ్, (మెండోరా), న్యూస్‌టుడే: మెండోరా మండలం పోచంపాడ్ వద్ద ఉన్న జాతీయ రహదారి పక్కన గల ఖాళీ స్థలంలో మార్కెట్ నిర్వహించుకోవడానికి దూద్‌గాం గ్రామస్థులకు అనుమతించరాదని సోన్‌పేట్, పోచంపాడ్ వాసులు గురువారం ఆందోళన చేపట్టారు. గత కొన్ని సంవత్సరాలుగా జాతీయ రహదారి నుంచి 2 కిలోమీటర్ల లోపల పోచంపాడ్ గ్రామంలో ప్రతి ఆదివారం వార సంతను సోన్‌పేట్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఇది ఆ గ్రామానికి ప్రధాన ఆదాయ వనరుగా ఉంది. ప్రస్తుతం జాతీయ రహదారి పక్కన గల స్థలాన్ని చదును చేసి దూద్‌గాం గ్రామస్థులు ఇక్కడ వార సంతను ప్రారంభించారు. ఈ విషయంపై సోన్‌పేట్ వాసులు కొద్ది రోజుల క్రితం అభ్యంతరం తెలుపగా నీటి పారుదల శాఖ అధికారులు స్పందించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కొంతకాలం తర్వాత ఆ వివాదాస్పద స్థలంలో మళ్లీ దూద్‌గాం వాసులు వారసంత నిర్వహించడం కొనసాగించారు. దీంతో ఆగ్రహించిన సోన్‌పేట్ వాసులు గురువారం పోచంపాడ్‌లోని నీటి పారుదల శాఖ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఆ స్థలంలో మార్కెట్‌కు అనుమతించరాదని , తమ గ్రామానికి తైబజారు వేలం ద్వారా వచ్చే ఆదాయానికి గండి పడుతుందని వాపోయారు. ప్రాజెక్టు ఈఈ రామారావు స్పందిస్తూ గతంలోనే తాము ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం తాము స్పందించలేమన్నారు. దీనిపై ఎస్సై రాఘవేందర్‌ను వివరణ కోరగా.. దూద్‌గాం గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులపై ఇది వరకే కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.



పోచంపాడ్‌లో వివాదాస్పద స్థలం ఇదే

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

BANK EXAMS
REASONING

In the last few years reasoning section has seen major changes. The difficulty level in reasoning section has tremendously increased, and it has been increasing year on year by introducing new models. Earlier this section used to be considered as the scoring area where in students could easily score around 20 questions from these topics which were regular feature in the paper. (Coded inequalities (5), Coding decoding (5), Input and output (5), Syllogisms (5)).

ప్రతిభ

'yap lap map' would mean...?

After the introduction of prelims and mains, the regular models in the above said scoring topics were shifted to prelims. Very few questions, that too new and different questions from these topics were given in the mains. Thus making it very difficult for the students to score in this reasoning section. Today, let us discuss about the latest changes in the reasoning section.

CODED INEQUALITIES

(Old Pattern):

Model-I:

Some statements given followed by two or three conclusions. For example:

1. Statement: E > A = B ≥ C ≤ H > N

Conclusions: I. E > N II. C < E

Solution:

As two opposite symbols are there between E and N, no relation can be established between E and N. So, I does not follow. From the statements as E > C is true, obviously C < E also follows. So, only conclusion II follows.

Model-II:

In this model, the meanings for the symbols will be given. First we should convert the symbols according to their meanings and then start solving the questions.

For example:

A@B means 'A is not greater than B'

A ★ B means 'A is neither greater than nor equal to B'

A # B means 'A is neither greater nor smaller than B'

A $ B means 'A is not smaller than B'

A © B means 'A is neither smaller nor equal to B'

1. Statements: E$V, K#V, K©P, W@P, W#X

Conclusions: (i) X ★ V (ii) W # K

Solution:

Here @ stands for ≤, ★ stands for <, # stands for =, $ stands for ≥, © stands for >.

Statements: E ≥ V, K = V, K > P, W ≤ P, W = X.

Conclusions: (i) X < V (ii) W = K

By combining the above statements, we get

E ≥ V = K > P ≥ W = X

From this as V > X follows ⇒ X < V also follows

As K > W follows W = K does not follow.

New Pattern

Now let us discuss in detail about the new patterns in this topic. The major differences between the old pattern and new pattern is that in the old pattern we used to have a set of 5 questions but where as in the new pattern each question is of a different type and that to at the most only 2 or 3 questions used to be given.

For example:

1. Which of the following elements replace the question marks in that order in the given expressions to make the expressions A ≤ B and B > C definitely true?

? ≤ ? = ? < ? ≥ ? ≥ ?

1) D, A, C, E, B, F 2) F, B, E, C, A, D

3) C, D, E, B, F, A 4) D, C, B, E, A, F

5) D, C, E, F, B, A

Solution:

For these type of questions students should always go through each choice, making it time consuming.

For Bank exams Study materials, Online tests please visit...

www.eenadupratibha.net



Writer:

G.Shashi Kumar

Subject Expert

From Choice (1) A ≤ B is false as there are two opposite symbols between A and B it cannot be the answer.

Choice (2) if false, as two opposite symbols are there, no relation can be established.

Choice (3), C ≤ D = E < B ≥ F ≥ A, from this A ≤ B as well as B > C both follow.

Ans: Choice (3)

2. Which of the following symbols replace the question marks in that order in the given expressions to make expressions K < V and Z ≥ S definitely true?

U ? W ? S ? K ? Z ? V

1) >, ≥, =, <, ≤ 2) ≤, <, =, ≥, <

3) ≥, >, =, ≤, < 4) <, ≤, =, ≥, <

5) =, ≤, <, ≥, >

Solution:

From Choice (1), K < V is true but Z ≥ S is false.

From Choice (2) no relation can be established between K and V

From Choice (3), both the conclusions K < V and Z ≥ S are true.

Ans: Choice (3)

3. Which of the following set of symbols should replace the question marks in that order in the given expression in order to make the expressions X > S and A ≤ X are definitely false?

"T ≥ S ? V ≥ X; S = L ≤ D ? A"

1) >, = 2) ≥, > 3) <, ≥

4) ≥, = 5) None

Solution:

From Choice (1), we have

T ≥ S > V ≥ X, S = L ≤ D = A

Combining the two statements

X ≤ V < S = L ≤ D = A

From this both the conclusions X > S and A ≤ X are definitely false.

Ans: Choice (1)

Set - 1

This model is a combination of model-II of the old pattern and model-I of new pattern.

For example:

A @ B means 'A is not greater than B'

A ★ B means 'A is neither greater than nor equal to B'

A $ B means 'A is neither smaller than nor equal to B'

A % B means 'A is not smaller than B'

A # B means 'A is neither greater than nor smaller than B'

1. Which symbol should come in place of question mark (?) in the given expression so as to make the conclusion D ★ O definitely true?

N $ O % M ? P % D ★ Q

1) # 2) % 3) $ 4) ★ 5) @

Solution:

In this @ means ≤, ★ means <, $ means >, % means ≥ and # means =



First one should convert the statements according to the information given,

N ≥ O ≥ M ? P ≥ D < Q

D ★ O means D < O, in order to make D < O true the symbol that has to be replaced is $.

Ans: Choice (3)

2. In which of the following statements both the conclusions A $ D and F @ B definitely false?

1) B % M # F ★ A $ Q # D

2) D $ F # A $ L # K % B

3) M $ F @ D @ B # K ★ A

4) D % Q $ F # A @ B @ T

5) None of these

Solution:

The conclusions A > D and F ≤ B should be definitely false.

From (1), we have A > D is true. So (1) cannot be the answer.

From (2), we have A < D and F > B, hence the conclusions A > D and F ≤ B definitely false.

Ans: Choice (2)

CODING & DECODING

(Old Pattern):

In this topic one can witness huge variation from one exam to the next examination. Some surprise element is being introduced every time, let us have a glance through these changes.

Earlier this model used to be a regular feature in the bank exams where the students can rely upon this model for five marks.

For example:

According to a certain code,

	Sentences	Codes
1	focus on your goal	lap tap cap gap
2	successful people have goal	sap pap lap zap
3	people depends on happiness	gap sap yap map
4	your happiness have memories	pap nap tap yap

1. 'Focus have memories' would be written as

1) sap pap tap 2) cap lap yap

3) pap map cap 4) map zap nap

5) pap nap cap

Solution:

Comparing (1) & (2), the code for 'goal' is 'lap'. From (1) & (3), the code for 'on' is 'gap'. From (1) & (4) the code for 'your' is 'tap'. From (1) the code for 'focus' is 'cap'.

Similarly, we can find the codes for the other words. The codes for the remaining words is as follows: people-sap, have-pap, successful-zap, happiness-yap, depends-map, memories-nap.

The code for 'Focus have memories' is 'cap pap nap'.

Ans: Choice (5)

2. 'yap lap map' would mean

1) happiness on goal

2) people goal happiness

3) successful depends focus

4) goal depends happiness

5) None of these

Solution:

'yap lap map' is the code for 'happiness goal depends'.

Ans: Choice (4)

Condition based:

This model is frequently given in clerical examinations.

In this some elements will be given in row-I, and their corresponding codes in row-II.

Below this table some conditions will be given followed by questions.

Study the following information carefully and answer the questions given below it.

Digits in the numbers are to be coded as follows:

Digit	4	7	1	8	2	6	0	9	3	5
Code	W	R	Q	M	D	U	K	E	Z	I

Following conditions are to be observed:

(i) If the first digit is even and the last digit is odd-prime, they are to be coded as # and © respectively.

(ii) If the first digit is odd and the last digit is zero, then they are coded as & and @.

(iii) If '0' is preceeded by even and followed by prime then '0' is coded as ★ and the codes of first and last digits in the number will interchange.

(iv) If '0' is preceeded by odd (non-prime) and followed by even (non-prime) then '0' is coded as '$' and the codes of first and last digits in the number will interchange.

Note:

★ 0 (Zero) is not considered as either even or odd.

★ If no condition is being followed then the codes for the digits are according to the given table.

1. 20375826

1) #KZRIMD© 2) U★ZRIMDD

3) UKZRIMDD 4) D★ZRIMDU 5) None

Solution:

This satisfies condition (iii), hence the code for 20375826 is U★ZRIMDD.

Ans: Choice (2)

2. 35724910

1) ZIRDWEQ& 2) @IRDWEQ&

3) &IRDWEQ@ 4) &IRDWEQK 5) None

Solution:

This satisfies condition (ii), hence the code for 35724910 is &IRDWEQ@.

Ans: Choice (3)

(To be continued...)

టీఆర్‌టీ-2017

సోషల్ (చరిత్ర)

ప్రతిభ

★ సిక్కు జాతి రాజ్య స్థాపకుడు?
1) రంజిత్ సింగ్ 2) అర్జున్ సింగ్
3) గోవింద్ సింగ్ 4) గురునానక్ **జవాబు: 4**

★ జహంగీర్ చేతిలో ప్రాణాలు పోగొట్టుకున్న సిక్కు మత గురువు?
1) తేజ్‌బహదూర్ 2) అర్జున్‌సింగ్
3) గోవిందసింగ్ 4) గురు అంగద్ **జవాబు: 2**

అక్బర్ రూపొందించిన సైనిక విధానం ఏది..?



రచయిత
అమరనేని కృష్ణ
విషయ నిపుణులు

మొగలుల సామ్రాజ్యం

1. బాబర్‌కి, రాణా సంగ్రామ్‌సింగ్‌కి మధ్య జరిగిన యుద్ధం ఏది?
1) చందేరి యుద్ధం 2) మొదటి పానిపట్టు యుద్ధం
3) గోగ్రా యుద్ధం 4) కాణ్వా యుద్ధం

2. భారతదేశంలో మొగలుల పరిపాలనా కాలాన్ని గుర్తించండి.
1) క్రీ.శ. 1526-1857 2) క్రీ.శ. 1206-1526
3) క్రీ.శ. 1605- 1857 4) క్రీ.శ. 1556-1707

3. బాబర్‌ను భారతదేశంపై దండయాత్రకు ఆహ్వానించిన పంజాబ్ గవర్నర్ ఎవరు?
1) ఇబ్రహీం లోడి 2) మహ్మద్ లోడి
3) నస్రత్ షా 4) దౌలత్‌ఖాన్ లోడి

4. బాబరునామా గ్రంథ రచయిత?
1) అబ్దుల్ హమీద్ లహరీ 2) గుల్‌బదన్ బేగం
3) అబుల్ ఫజల్ 4) బాబర్

5. బాబర్ భారతదేశంపైకి దండెత్తేనాటికి దక్షిణ భారతదేశంలో ఉన్న గొప్ప హిందూ రాజ్యం ఏది?
1) విజయనగరం 2) యాదవ
3) రెడ్డి రాజులు 4) కాకతీయులు

6. హుమయూన్ జీవిత చరిత్ర 'హుమయూన్ నామా' గ్రంథ రచయిత?
1) అబ్దుల్ హమీద్ లహరీ 2) హుమయూన్
3) అబుల్ ఫజల్ 4) గుల్‌బదన్ బేగం

7. క్రీ.శ.1526 లో బాబర్ భారతదేశంపై దండెత్తేనాటికి ఢిల్లీని పరిపాలిస్తున్న సుల్తాన్?
1) ఇబ్రహీంలోడి 2) మహ్మద్ లోడి
3) సికిందర్ లోడి 4) దౌలత్‌ఖాన్ లోడి

8. బాబర్ ఏ యుద్ధాన్ని జిహాద్‌గా ప్రకటించాడు?
1) కాణ్వా యుద్ధం 2) మొదటి పానిపట్టు యుద్ధం
3) గోగ్రా యుద్ధం 4) చందేరి యుద్ధం

9. షేర్షా అసలు పేరు?
1) ఫరీద్ 2) జహీరుద్దీన్
3) ఘాజీమాలిక్ 4) జునాఖాన్

10. హుమాయూన్ అంటే..?
1) అదృష్టవంతుడు 2) పండితుడు
3) తెలివైనవాడు 4) గొప్పవీరుడు

11. క్రీ.శ. 1564 లో అక్బర్‌తో వీరోచితంగా పోరాటంచేసి మరణించిన గోండ్వానా పాలకురాలు?
1) రాణి దుర్గావతి 2) రాణి పద్మిని
3) రాణి భాయి 4) చాంద్‌బీబీ

12. షేర్షా క్రీ.శ 1545 లో ఏ దుర్గాన్ని ముట్టడించే యత్నంలో మరణించాడు?
1) కలింజర్ 2) గ్వాలియర్ 3) చౌసా 4) కనౌజ్

13. షేర్షా తన రాజ్యాన్ని ఏ విధంగా విభజించాడు?
1) సర్కార్ 2) ఇక్తా 3) మిజీలీ 4) సుభా

14. రైతులకు పట్టాలిచ్చి, రైతుల నుంచి కబూలియత్‌లను స్వీకరించిన ముస్లిం పాలకుడు?
1) హుమయూన్ 2) బాబర్
3) అక్బర్ 4) షేర్షా

15. పరిపాలనలో అక్బర్‌కి మార్గదర్శకుడు?
1) షేర్షా 2) బాబర్
3) రాజా బీర్బల్ 4) సముద్రగుప్తుడు

16. ప్రభుత్వ ఉద్యోగులను బదిలీ చేసే ఆచారాన్ని ప్రవేశపెట్టింది?
1) షేర్షా 2) అల్లావుద్దీన్ ఖిల్జీ
3) మహ్మద్ బిన్ తుగ్లక్ 4) అక్బర్

17. భారతదేశంలో పౌర పరిపాలన విధానానికి రూపకల్పన చేసిన తొలి భారతీయ ముస్లిం చక్రవర్తి?
1) అక్బర్ 2) బాబర్
3) షేర్షా 4) షాజహాన్

18. అక్బర్ తన తండ్రి హుమయూన్ మరణించే నాటికి ఏ ప్రాంతానికి గవర్నర్‌గా ఉన్నాడు?
1) పంజాబ్ 2) సింధు 3) దక్కన్ 4) బెంగాల్

19. అక్బర్ ఎవరిని 'ఖాన్ బాబా' అని ప్రేమగా పిలిచేవాడు?
1) షేర్ సలీం చిష్తి 2) సలీం
3) రాజా బీర్బల్ 4) బైరాంఖాన్

20. షేర్షా ప్రవేశపెట్టిన భూమిశిస్తు విధానం ఏది?
1) రైత్వారీ విధానం 2) జబ్తి పద్ధతి
3) మహల్వారీ విధానం 4) జమీందారీ విధానం

21. అక్బర్ కాలం నాటి సంగీత విద్వాంసుల్లో "మేఘ్ మల్హార్"లో గానం చేసి వర్షాలు కురిపించగల వ్యక్తి?
1) తాన్‌సేన్ 2) బాజ్ బహదూర్
3) అబ్దుల్ హమీద్ లహరీ 4) అమీర్ ఖుస్రూ

22. అక్బర్ రూపొందించిన సైనిక విధానం?
1) మున్సబ్‌దారీ 2) సుబేదారీ
3) జబ్తి పద్ధతి 4) బందోబస్తు విధానం

23. హిందువులపై జిజియా పన్నును అక్బర్ తొలగించిన సంవత్సరం?
1) 1563 2) 1562 3) 1564 4) 1565

24. అక్బర్ క్రీ.శ. 1582 లో దీన్ - ఇ - ఇలాహి అనే మతాన్ని స్థాపించి, దానికి ప్రధానాచార్యుడిగా ఎవరిని నియమించాడు?
1) అబుల్ ఫజల్ 2) అబ్దుల్ లతీఫ్
3) షేక్ ముబారక్ 4) అబుల్ ఫైజీ

25. రసగంగాధరం అనే అలంకార శాస్త్రాన్ని, గంగానదిని స్తుతిస్తూ గంగాలహరి అనే మహాకావ్యాన్ని రచించింది ఎవరు?
1) కవి ఆచార్య సరస్వతి 2) దారాషుకోవ్
3) సుందర దాస్ 4) జగన్నాథ పండితుడు

26. క్రీ.శ. 1611 లో మెహరున్నీసాను వివాహమాడిన జహంగీర్ ఆమెకు ఏమని పేరు పెట్టాడు?
1) నూర్జహాన్ 2) జోధాబాయ్
3) మన్‌బాయి 4) ముంతాజ్ బేగం

27. షాజహాన్ పరిపాలన కాలాన్ని స్వర్ణయుగంగా వర్ణించిన చరిత్రకారులు?
1) ఎలిఫెన్‌స్టన్ 2) హంటర్
3) 1, 2 4) వి.ఎ.స్మిత్

28. సింహాసనం అధిష్ఠించిన వెంటనే ప్రజలకు ఉపయోగపడే 12 రాజాజ్ఞలు జారీచేసి, ఆగ్రాలో న్యాయగంటను ఏర్పాటు చేసింది?
1) అక్బర్ 2) హుమయూన్
3) జహంగీర్ 4) షాజహాన్

29. షాజహాన్ కుమారుల్లో పారశీక, సంస్కృత భాషల్లో గొప్ప పాండిత్యం ఉన్న వ్యక్తి?
1) మురాద్ 2) దారాషుకోవ్
3) ఔరంగజేబ్ 4) షుజా

30. పరిశుద్ధ శాసనాలు జారీచేసిన నాణేలపై ఖలీమా ముద్రించే, జరోకా దర్శనాలను రద్దు చేసిన మొగల్ చక్రవర్తి?
1) బాబర్ 2) అక్బర్
3) ఔరంగజేబ్ 4) హుమయూన్

31. ప్రస్తుతం పాత ఢిల్లీగా పేర్కొంటున్న నగరాన్ని నిర్మించింది?
1) అక్బర్ 2) బాబర్
3) ఔరంగజేబ్ 4) షాజహాన్

32. విగ్రహారాధనకు ఆలవాలమైన భారతదేశాన్ని ముస్లిం రాజ్యంగా మార్చడమే తన విధానమని ప్రకటించిన మొగల్ చక్రవర్తి?
1) జహంగీర్ 2) బాబర్
3) హుమయూన్ 4) ఔరంగజేబ్

33. షాజహాన్ ఆస్థాన చరిత్రకారుడు?
1) ఇనాయత్ ఖాన్ 2) అబ్దుల్ హమీద్ లహరీ
3) 1, 2 4) అబుల్ హసన్



34. షాజహాన్ 22 సంవత్సరాలు శ్రమించి తాజ్‌మహల్ నిర్మాణాన్ని పూర్తి చేయించాడు. దీని ప్రధాన శిల్పి?
1) ఉస్తాద్ అహ్మద్
2) ఉస్తాద్ ఉమర్
3) ఉస్తాద్ రహమాన్ 4) ఉస్తాద్ షఫీ

35. ఔరంగజేబ్ సమాధి ఎక్కడ ఉంది?
1) ఔరంగాబాద్ 2) దౌలతాబాద్
3) కల్యాణి 4) బీజాపూర్

36. అక్బర్ సంరక్షకుడు ఎవరు?
1) దాదాజీ కొండదేవ్ 2) మాలిక్ కాఫర్
3) బైరాంఖాన్ 4) అబుల్ ఫజల్

37. ఔరంగజేబ్ మత విధానానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన రాజపుత్ర నాయకుడు?
1) దుర్గాదాసు 2) రాణా ప్రతాప్
3) రాజా జైసింగ్ 4) రాణా అమర్ సింగ్

38. శివాజీతో ఔరంగజేబ్ సేనాని రాజా జైసింగ్ చేసుకున్న ఒప్పందం?
1) పూనా ఒప్పందం 2) ఆగ్రా ఒప్పందం
3) సూరత్ సంధి 4) పురంధర్ సంధి

39. ఔరంగజేబ్ ఏ సిక్కు మత గురువును చంపించాడు?
1) గురుతేజ్ బహదూర్ 2) గురు అర్జున్‌సింగ్
3) గురునానక్ 4) గురుగోవింద్ సింగ్

40. షాజహాన్ అసలు పేరు?
1) ఖుర్రం 2) సలీం 3) ఫరీద్ 4) అలంగీర్

41. ఔరంగజేబ్‌కి వ్యతిరేకంగా పోరాడిన మహారాష్ట్రులకు నాయకత్వం వహించింది?
1) దుర్గాదాసు 2) శివాజీ
3) గీతాదాసు 4) రామదాసు

42. మొగలుల చరిత్రలో ఎవరి పాలనా కాలాన్ని స్వర్ణయుగంగా పేర్కొంటారు?
1) అక్బర్ కాలం 2) షాజహాన్ కాలం
3) హుమయూన్ కాలం 4) ఔరంగజేబ్ కాలం

43. మొగల్ చక్రవర్తుల వరుసక్రమం?
1) బాబర్, హుమయూన్, అక్బర్, జహంగీర్
2) బాబర్, అక్బర్, హుమయూన్, జహంగీర్,
3) బాబర్, హుమయూన్, జహంగీర్, అక్బర్
4) అక్బర్, బాబర్, హుమయూన్, జహంగీర్

44. ప్రజల నైతిక జీవనాన్ని గమనించడానికి 'ముతావాసిబ్' అనే అధికారులను నియమించింది ఎవరు?
1) షాజహాన్ 2) అక్బర్
3) ఔరంగజేబ్ 4) షేర్షా

45. భూమి శిస్తు విధాన రూపకల్పనలో అక్బర్‌కు సహాయపడింది?
1) రాజా మాన్‌సింగ్ 2) రాజా జైసింగ్
3) రాజా అమర్‌సింగ్ 4) రాజా తోడర్‌మల్

46. ఫతేపూర్ సిక్రీలో సర్వమతాల వారి కోసం నిర్మించిన ప్రార్థనా మందిరం ఏది?
1) పంచమహల్ 2) జోధ్‌బాయ్ భవనం
3) బులంద్ దర్వాజా 4) ఇబాదత్ ఖానా

47. ఢిల్లీలో పురానా ఖిల్లా నిర్మాత?
1) హుమయూన్ 2) షేర్షా
3) ఔరంగజేబ్ 4) షాజహాన్

48. గ్రాండ్ ట్రంక్ రోడ్డును నిర్మించింది?
1) అక్బర్ 2) షేర్షా 3) ఔరంగజేబ్ 4) బాబర్

49. షేర్షా సమాధి ఎక్కడ ఉంది?
1) ఢిల్లీ 2) ఫతేపూర్ సిక్రీ
3) లాహోర్ 4) సస్రాం

50. షాజహాన్ ముంతాజ్ మహల్ జ్ఞాపకార్థం నిర్మించిన తాజ్‌మహల్ ఏ నది ఒడ్డున ఉంది?
1) యమునా 2) గంగా 3) సోన్ 4) సరస్వతి

51. మొగలుల కాలం నాటి పరిశ్రమ కేంద్రాల్లో సరైనవి గుర్తించండి.
1) రాగి పరిశ్రమ - ఢిల్లీ
2) ఇత్తడి పరిశ్రమ - బెనారస్
3) వస్త్ర పరిశ్రమ - ఢాకా, అహ్మదాబాద్
4) పైవన్నీ

52. మొగల్ కట్టడాల లక్షణాలు?
1) గుండ్రటి డోమ్‌లు, స్తంభాలు
2) ఇస్లాం మతస్థుల వాస్తు - హిందువుల శిల్పకళ
3) కట్టడం ముందు ఖాళీ స్థలాలు 4) పైవన్నీ

53. అక్బర్ హల్దీఘాట్ యుద్ధంలో ఎవరిని ఓడించాడు?
1) రాణా సంగ్రామసింగ్ 2) రాణా ప్రతాప్‌సింగ్
3) రాణా అమర్‌సింగ్ 4) రాణా ఉదయ్‌సింగ్

54. నిరక్షరాస్యుడైన మొగల్ చక్రవర్తి?
1) అక్బర్ 2) బాబర్
3) ఔరంగజేబ్ 4) జహంగీర్

55. బాబర్‌కు సమకాలీనుడైన విజయనగర రాజు?
1) రెండో దేవరాయలు 2) మొదటి దేవరాయలు
3) అళియ రామరాయలు 4) శ్రీకృష్ణ దేవరాయలు

56. శివాజీ రాజ్యానికి ఏమని పేరు?
1) స్వరాజ్యం 2) మహారాష్ట్ర
3) మైదానం 4) మహారాజ్యం

57. జహంగీర్ అసలు పేరు?
1) ఫరీద్ 2) ఖుర్రం 3) ఖుస్రూ 4) సలీం

58. ఆగ్రా కోటలో ధర్మగంటను ఏర్పాటు చేసిన మొగల్ రాజు?
1) జహంగీర్ 2) షాజహాన్ 3) అక్బర్ 4) బాబర్

59. శివాజీ సమకాలీకుడైన మొగల్ చక్రవర్తి ఎవరు?
1) షాజహాన్ 2) అక్బర్
3) జహంగీర్ 4) ఔరంగజేబ్

60. శివాజీ ఏ దుర్గంపై తొలి దండయాత్ర చేశాడు?
1) తోరూ 2) పురంధర్ 3) కొండణ 4) చకన్

61. శివాజీ మంత్రి మండలి పేరు?
1) అష్ట ప్రధానులు 2) అష్ట దిగ్గజాలు
3) అష్ట నాయకులు 4) అష్ట దివానులు

62. శివాజీ క్రీ.శ. 1674 లో ఛత్రపతిగా పట్టాభిషేకం చేసుకున్న ప్రదేశం?
1) రాయగఢ్ 2) పురంధర్
3) సింహగఢ్ 4) ప్రతాప్‌గఢ్

63. మరాఠీ భాష ద్వారా మహారాష్ట్రులను ఏకం చేసిన వారు?
1) తుకారాం, వామన్ పండిట్ 2) ఏక్‌నాథ్
3) నామదేవ్, సమర్థ రామదాసు 4) పై వారందరూ

జవాబులు

1-4	14-4	27-3	40-1	53-2
2-1	15-1	28-3	41-2	54-1
3-4	16-1	29-2	42-2	55-4
4-4	17-3	30-3	43-1	56-1
5-1	18-1	31-4	44-3	57-4
6-4	19-4	32-4	45-4	58-1
7-1	20-1	33-3	46-4	59-4
8-1	21-1	34-1	47-2	60-1
9-1	22-1	35-2	48-2	61-1
10-1	23-3	36-3	49-4	62-1
11-1	24-1	37-1	50-1	63-4
12-1	25-4	38-4	51-4	
13-1	26-1	39-1	52-4	

(Dwaraka) https://t.me/telugudailynews

హాయ్ బుజ్జీ!!


నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

honest - ఆనెస్ట్
honor - ఆనర్



ఈ చెట్లకు సిగ్గెక్కువ!



నేలపై నెర్రలు ఏర్పడటం చూశాం కానీ ఇదేంటీ చెట్ల మధ్య పగుళ్లు కనిపిస్తున్నాయి' అనుకుంటారు ఈ ఫొటోల్ని చూసినవారెవరైనా. దీనికి కారణం చెట్లకున్న ఓ గమ్మత్తయిన తీరు. దీన్ని 'క్రౌన్ షైనెస్' అని పిలుస్తారు.


✦ ఈ స్వభావం వల్లే చెట్లు ఒకదాన్నొకటి 'అంటను ముట్టను' అన్నట్లు భలేగా పెరుగుతాయి. గుబుర్లు గుబుర్లుగా, చెట్ల కొమ్మలన్నీ దట్టమైన ఆకులతో ఉన్నా పక్క చెట్టుకు తగలకుండా ఉంటాయి. అందుకే ఈ వృక్షాల పందిర్లపైన చివర్లో సన్నని కాలువల్లా ఖాళీ స్థలం కనిపించేస్తుంది. చూడ్డానికి ఎవరో గీసిన చిత్రలేఖనంలా గమ్మత్తుగా అనిపిస్తుంది. అందుకే ఫొటోగ్రాఫర్లు కూడా కింది నుంచి వీటి అందాల్ని కెమెరాల్లో బంధించడానికి ఆసక్తి చూపిస్తుంటారు.

✦ ఎక్కువగా మలేషియా, ఇండోనేషియా దేశాల్లోని అడవుల్లో డ్రయోబలనాప్స్, యూకలిప్టస్ వంటి కొన్ని రకాల జాతి చెట్లలో చూడొచ్చు ఈ తీరు.

✦ మొదటిసారిగా 1920లో చెట్లలోని ఈ క్రౌన్ షైనెస్ గురించి ప్రపంచానికి తెలిసింది.

✦ టచ్ మి నాట్ అన్నట్టు చెట్లలో ఈ వింతేంటో అన్న దానిపై భిన్నమైన కారణాలున్నాయి అంటూ చెబుతున్నారు పరిశోధకులు. ఒకటేమో... ఆకులు తినే ఓ రకమైన పురుగులు ఒక చెట్టు నుంచి మరో చెట్టు పైకి చేరకుండా ఉండటానికే ఈ చెట్లు ఇలా ఖాళీ స్థలాల్ని వదులుతూ పెరుగుతాయని. రెండోదేమో ఒక చెట్టు ఆకులు మరో చెట్టుకు తగలకుండా, చెట్ల కిరణజన్యసంయోగ క్రియకు అడ్డు రాకుండా ఉండటానికేనని.

✦ కారణం కచ్చితంగా తెలియకపోయినా ఈ స్వభావంతో అందర్నీ ఆకట్టుకుంటున్నాయీ చెట్లు.



సబ్జెక్ట్ ల్యాబ్ — సోషల్

ఒకే దేశం ఉన్న ఏకైక ఖండం ఆస్ట్రేలియా మాత్రమే అని మనకు తెలుసు. ఇక్కడున్న మ్యాప్‌ను సరిగ్గా చూడండి. మన దేశం కింద శ్రీలంక ఎలా ఉంటుందో, సరిగ్గా ఆస్ట్రేలియా కింద కూడా ఓ భూభాగం ఉంది. అయితే ఇది ప్రత్యేక దేశం కాదు. ఆస్ట్రేలియాలోని ఓ రాష్ట్రం. అయితే దాని పేరేంటో చెప్పుకోండి?


కనుక్కోండి!





పూర్తి చేస్తారా?

గడుల సాయంతో మిగతా బొమ్మని పూర్తి చేసి రంగులేయండి



మన దేశం తయారు చేసిన మొదటి ఉపగ్రహం?

స్కూల్ సవాల్

1. హరిత విప్లవ పితామహుడెవరు?
2. ఆర్య సమాజాన్ని స్థాపించిందెవరు?
3. మన దేశం తయారు చేసిన మొదటి ఉపగ్రహం?

- ఆకల శ్రీధాత్రి, తొమ్మిదో తరగతి





- ఎఎస్‌విఐఆర్ ఉత్తేజ్, ఏడో తరగతి, కె.వి.ఎస్, విజయనగరం

జవాబులు: స్కూల్ సవాల్:
1. ఎంఎస్ స్వామినాథన్
2. స్వామి దయానంద సరస్వతి
3. ఆర్యభట్ట
సబ్జెక్ట్ ల్యాబ్ - సోషల్: టాస్మేనియా

మా చిరునామా:
హాయ్‌బుజ్జీ విభాగం,
ఈనాడు ప్రధాన కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ,
హైదరాబాద్ - 501512
email: hb.eenadu@gmail.com

ఆణిముత్యం

మన సుగుణం మనల్ని రాజును చేస్తే,
మన మూర్ఖత్వం మనల్ని బానిసల్ని చేస్తుంది
- ఆస్కార్ వైల్డ్

అవునా!



● హిప్పోలు మనిషికంటే వేగంగా పరిగెడతాయి.



● కప్పలు నీరు తాగవు. వాటి చర్మం నుంచే దాన్ని లోపలికి గ్రహిస్తాయి.



● అంత శరీర ఆకారంతో ఉండే ఏనుగులకు చిన్న తేనెటీగల్ని చూస్తే చెప్పలేనంత భయమట.

● కొన్ని ఉడుతలు పిల్లల్ని వదిలి పెట్టేస్తుంటాయి. అలాంటప్పుడు వేరే ఉడుత వాటి బాధ్యత తల్లి తీసుకుంటుంది.





● సాలీళ్లు ఎగరలేవు, దూకుతాయంతే.

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

ఫైనాన్స్ వ్యాపారి ఆత్మహత్య

కామారెడ్డి, న్యూస్‌టుడే: కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన బత్తాయిల సతీష్ (38) అనే చిరు ఫైనాన్స్ వ్యాపారి క్యాసంపల్లి శివారులో చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు దేవునిపల్లి ఎస్సై సంతోష్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. జిల్లా కేంద్రంలో పెద్దబజార్‌కు చెందిన బత్తాయిల సతీష్ చిన్నచిన్న చిట్టీలతోపాటు ఫైనాన్స్ వ్యాపారం చేస్తుంటారు. ఆయన పలువురికి ఇచ్చిన సొమ్ము రాకపోగా, తాను ఆయా వ్యక్తులకు చెల్లించే అప్పులకు సబంధించి ఒత్తిడి పెరిగింది. గత వారం రోజులుగా కంగారుగా ఉన్నాడు. ఆయనకు ఎవరు డబ్బులు ఇవ్వాలి, ఆయన ఎవరికి ఇవ్వాల్సి ఉందనే విషయాన్ని కాగితంపై రాసి పెట్టాడు. బుధవారం మధ్యాహ్నం ఇంట్లో నుంచి వెళ్లిన ఆయన రాత్రి వరకు తిరిగి రాలేదన్నారు. కుటుంబ సభ్యులు గాలించారు. అయితే రాత్రి వేళ పెట్రోలింగ్ విధులకు వెళ్లిన పోలీసులు గుర్తించి ఆయన వద్ద లభించిన ఆధారాల మేరకు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సతీష్ సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు. ఆయనకు భార్య, కూతురు ఉన్నారు.

5.20 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం

కామారెడ్డి గ్రామీణం, న్యూస్‌టుడే: కామారెడ్డి జిల్లా కేంద్రంలో గురువారం ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారులు 5.20 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. జిల్లా కేంద్రానికి చెందిన కిరాణా వ్యాపారి ఎల్లంకి అశోక్ రేషన్ బియ్యాన్ని తరలించేందుకు ఆటోలోకి చేరుస్తుండగా పక్కా సమాచారం అందుకొని దాడి చేసినట్లు ఏఎస్‌వో తనూజ పేర్కొన్నారు. బియ్యాన్ని స్వాధీనం చేసుకొని వ్యాపారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపతహసీల్దారు నర్సింలు, చంద్ర తదితరులున్నారు.



రేషన్‌బియ్యాన్ని పట్టుకున్న ఎన్‌ఫోర్సుమెంటు అధికారులు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: పనుల్లో ఆటంకాల నివారణకు గణపతిని ఎలా పూజించాలి? రైతులకు లాభాన్నిచ్చే వ్యవసాయ వాస్తు నియమాలు.. 8-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: లాహిరి లాహిరి లాహిరిలో.. (హరికృష్ణ, భానుప్రియ).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'రాజ్‌మా ఆనపకాయకుర్మా', మీ చేతి వంట 'సోయాకాజూకర్రీ', 'వెజ్ కోకోనట్ పలావ్', జస్ట్ ఎ మినిట్ 'చిక్కుడు గింజల ఛాట్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: సైసై సయ్యారే (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్: 100% కామెడీ షో, 10-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 నేను..తను రిపీట్
01:15 ప్రేమిస్తే చుక్కలు చూపిస్తా రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామా
03:30 పటాస్ పంచెస్

సాయంత్రం

04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామా
08:00 క్రిరాక్ కిడ్స్
09:00 పటాస్
09:30 డీజే
09:45 స్టే..పూలిష్
10:00 ఈ-జంక్షన్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస – (ఉ. 6:00, రా. 11:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా.6:00, రా. 10:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.6:30, రా.10:00)
★ అమృతం: తృణ ధాన్యాలు (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ కౌంట్ యువర్ కేలరీస్ (మ. 1:30)
★ జీవనరేఖ చైల్డ్ కేర్: మీ పిల్లలు తక్కువ బరువుతో పుట్టారా ? (ఉ. 9:30)
★ హోమియో – మెనోపాజ్ కంటే ముందు నొప్పులు (మ.2:00, రా.7:00)
★ సుఖజీవనం (ఉ.10:00)
★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (మ.2:30, రా.9:30)
★ ఆరోగ్యమస్తు – 1. మీ జుట్టు తీరు - మీ ఆరోగ్య స్థితి, 2. బాడీ పెయిన్స్ రావడానికి కారణాలు - పరిష్కారాలు, 3. మీ పళ్ళు జుంమంటున్నాయా? (ఉ.10:30)
★ ఆరోగ్యమస్తు – 1. పొడిబారిన కళ్ళు - తీసుకోవలసిన జాగ్రత్తలు, 2. మన శరీరం మీద మద్యం ప్రభావం, 3. అల్లం తీసుకోవడం ఎప్పుడు మంచిది కాదు (మ.3:00, రా.9:00)
★ డా. ఈటీవీ – అజీర్తి సమస్యలు (ఉ.11:00)
★ డా. ఈటీవీ – జనరల్ హెల్త్ (ఉ.11:15)
★ డా. ఈటీవీ – శ్వాసకోశ సమస్యలు (మ.3:30, రా. 7:30)
★ డా. ఈటీవీ – ఎముక ఆరోగ్యం - కీళ్లవాతం (మ. 3:45, రా. 7:45).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్ , 7-00: సన్‌రైజ్ సినిమా: మోసగాడు, (శోభన్‌బాబు, శ్రీదేవి) 10-00: మార్నింగ్ షో: భలే అబ్బాయిలు (కృష్ణ, కె.ఆర్. విజయ), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: ధర్మక్షేత్రం (బాలకృష్ణ, దివ్యభారతి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ముసుగుదొంగ, (సుమన్, భానుప్రియ), రాత్రి: 7-00: ఫస్ట్ షో: పెద్దకొడుకు (శోభన్‌బాబు, కాంచన), 10-00: సెకండ్ షో: 47 రోజులు (చిరంజీవి, జయప్రద).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలి శెనగల పుదీనా బ్రౌన్ రైస్ & క్యారెట్ కీన్వా మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్డ్ వెజ్ సాగూ, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - మిక్స్డ్ దాల్ మిల్లెట్ కిచిడి, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - మిక్స్డ్ గ్రీన్ ఓట్స్ కబాబ్, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - చెట్టినాడ్ ఎగ్ కర్రీ & చెట్టినాడ్ ఎగ్ దోస, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - పంచ్ ఖద్యా, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - చిల్లీ చీజ్ ఫ్రైస్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - రైస్ సేమ్యా చికెన్ బిర్యాని, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - స్వీట్ కార్న్ బంగాళదుంప బేల్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ కట్‌లెట్ & చికెన్ కోకోనట్ మిల్క్ బనానా ఫ్లవర్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఎండురొయ్యల పొట్లకూర, మ.1.45, రా.7.30: పెరటి రుచులు - ఆయుర్వేదిక పెరటి మొక్కలు - ఇంటి చిట్కాలు, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - తలకాయ కూర & షికమ్ పూరీ కబాబ్, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - కోకోనట్ ఫింగర్స్, మ.2.45, రా.10.30: కారాలు, పొడులు - వెల్లుల్లి కారం & రాగి తీపి అట్టు పొడి, మ.3.30: మా ఊరి రుచులు - గ్రీన్ చిల్లీ చికెన్ & బ్రెడ్ గులాబ్ జామున్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ మహాలక్ష్మి ఆలయం, చిట్టినగర్, విజయవాడ, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సంతోషిమాతా ఆలయం, సూర్యాపేట, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 05-01-2018

SVBC **ఉదయం:** 05-30 తిరుప్పావై + గోదాస్తుతి, 06-30 తిరుప్పావై + గోదాస్తుతి + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు - (అభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 లైవ్ డయల్ యువర్ ఈ.ఓ., 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కళ్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జితబ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 లైవ్ శ్రీ పద్మావతి అమ్మవారి అభిషేకం, **సాయంత్రం:** 04-00 శ్రీ లలితా సహస్రనామస్తోత్ర పారాయణం, 04-30 యక్షప్రశ్నలు, 05-00 లైవ్ ఎస్.డి సేవ - తిరుమల + స్పెషల్ న్యూస్ + లైవ్ ఎస్.డి. సేవ తిరుచానూరు, - తిరుచానూరు, 06-00 ఎస్.డి. సేవ - తిరుచానూరు, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం +శ్రీనివాస గద్యం + అలివేలుమంగ నామావళి 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు, భక్తుల అనుభవాలు, 08-30 మల్లిఖార్జున సుప్రభాతం - శ్రీ చాగంటి, 09-00 ఆలయదర్శనం, 09-30 శివమహాపురాణం - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు.

భక్తి TV **ఉదయం:** 06-00 శ్రీలక్ష్మీ సహస్రం 6-30 శ్రీకనకధారస్తోత్రం, 7-00 అర్చన, 7-30 శ్రీలలితా సహస్రం 08-00 పుణ్యక్షేత్రం, 08-30 జ్యోతిస్వరూపా అయ్యప్ప 9-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీకనకధార స్తోత్రం, 05-30 శ్రీలలితాసహస్రం, 6-00 శ్రీ లక్ష్మీసహస్రం, **రాత్రి:** 7-00 భక్తి విశేషాలు 7-30 అమృతకలశం, 8-00 పరిహారం, 8-30 శ్రీమద్భగద్గీత 9-00 త్యాగయ్య (డాక్యుమెంటరీ), 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11.00 గోదామృతం.

ZEE తెలుగు **ఉదయం:** 06-30 ఎంజాయ్ ఎవ్రిడే లైఫ్ 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: కొత్తబంగారులోకం, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం, 03-30 కల్యాణ వైభోగం, **సాయంత్రం:** 04-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా , 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్), 11-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా (రిపీట్).

maa **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కోడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం (రిపీట్), 02-30 సినిమా: మల్లన్న, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 సినిమా: సింహా.

GEMINI **ఉదయం:** 06-30 శ్రీ కరుణామయి దేవీ వైభవం, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 సినిమా: పెళ్లైన కొత్తలో, 11-30 నాగిని, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ 12-30 చక్రవాకం, 01-00 నందిని, 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: శంఖం, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 బోల్ బేబీ బోల్ - సీజన్ 10, 10-30 సినిమా: పెళ్లైన కొత్తలో...

HBO **ఉదయం:** 06-00 ది నేక్డ్ గన్ : ఫ్రం ద ఫైల్స్ ఆఫ్ పోలీస్ స్క్వాడ్, 07-01 ఇన్‌సెప్షన్, 09-42 జాక్ ద జయంట్ స్లేయర్, 11-46 మడగాస్కర్, **మధ్యాహ్నం:** 01-14 బ్యాట్‌మేన్ × సూపర్‌మేన్ : డాన్ ఆఫ్ జస్టిస్, 03-58 ది అకౌంటెంట్, **సాయంత్రం:** 06-11 ట్రాన్స్‌ఫార్మర్స్ : డార్క్ ఆఫ్ ది మూన్, **రాత్రి:** 09-00 స్పూక్స్: ది గ్రేటర్ గుడ్.

ETV అన్నదాతలో... రేపు ఉదయం 6.30 గం.లకు
1. వేరుశనగలో పొగాకు లద్దెపురుగు నివారణ
2. పోషకాల గని 'బ్రొకొలి' సాగు
3. రబీ వరిపైరును ఆశించే పురుగులు - నివారణ
ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు.



ETV తెలంగాణ జైకిసాన్‌లో... నేటి సాయంత్రం 6.30 గంటలకు
1. కొండమల్లేపల్లిలో తాడి పరిశోధన కేంద్రం సన్నాహాల్లో ఐసీఏఆర్
2. విత్తన ఆముదాలకు పెరుగుతున్న ఆదరణ లాభాల బాటలో సాగుదారులు
జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

ఆధార్ ఉంటేనే ఎరువులు!

ఎరువులు, విత్తనాల కొనుగోలుకు ఇకనుండి ఆధార్ తప్పనిసరి. ఈపోస్ యంత్రంతోనే ఎరువులను విక్రయించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. జనవరి 2018 నుండి ఇది అమలులోకి వచ్చింది. అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు మెదక్ జిల్లా నర్సాపూర్ ఏడీఏ సురేఖ, మండల వ్యవసాయాధికారి వెంకటేష్ తెలిపారు. ఇందు కోసం సహకార సంఘాలు, ప్రవేటు దుకాణాల యజమానులకు ఈపోస్ యంత్రంపై శిక్షణ ఇచ్చి వాటిని ఎలా వాడాలో తెలిపారు. దీంతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని వారు తెలిపారు.

అధిక ధరలను నియంత్రించవచ్చు. రైతులకు ఇచ్చే రాయితీ విత్తనాలు ఎరువులు పక్కదారి పట్టకుండా కేవలం అర్హులకు మాత్రమే చేరుతాయి. రైతులు వరి, మొక్కజొన్న, జొన్న, చెరకు, వేరుశనగ, శనగ, పెసర, మినుము తదితర పంటలను సాగు చేస్తారు. కాని ఎరువుల కోసం దుకాణాల వద్దకు వెళితే కొందరు వ్యాపారులు కృత్రిమ కొరతను సృష్టించి రైతులను అనేక ఇబ్బందులు కలుగజేస్తున్నారు. దీంతో ప్రభుత్వం ఇచ్చే రాయితీ పక్కదారి పడుతోందని గమనించిన రాష్ట్ర ప్రభుత్వం, ఆధార్‌కార్డు చూపించి కోనుగోలు చేయాలని నిర్ణయించింది. దీంతోపాటు రైతు పేరు ఈపోస్ యంత్రంలో నమోదు చేయాలి. అక్కడ రైతు వేలిముద్ర తప్పక వేయాల్సి ఉంటుంది. దీంతో చాలావరకు అవినీతిని నియంత్రించవచ్చు. ఎరువులకు ఆధార్‌కార్డు అనుసంధానం తప్పని అయ్యింది. సహకార సంఘాలు, ప్రవేటు ఎరువుల దుకాణాలకు ఈపోస్ యంత్రాలు తప్పనిసరిగా ఉండాలి. రైతు ఎంత కోనుగోలు చేశారు. వాటిధరలు అన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. అధిక ధరలకు విక్రయించే ఎరువుల దుకాణదారుల ఆటలు సాగవు. రైతులకు సరఫరా చేసే డీఏపి, యూరియా రాయితీలు పక్కదారి పట్టవు. ఇప్పటికే ఎరువులు విక్రయించే దుకాణాలలో ఈపోస్ యంత్రాలను ఏర్పాటు చేసుకున్నారు.

– న్యూస్‌టుడే, నర్సాపూర్ రూరల్ (మెదక్ జిల్లా)



ఈపోస్ యంత్రంతో ఎరువులు కొనుగోలు చేస్తున్న యువరైతు

నువ్వు సాగులో జాగ్రత్తలు

వర్షాభావ పరిస్థితుల్లో తక్కువ నీటి తడులతో సాగుచేసే పంటలలో నువ్వు పంట ప్రధానమైనది. జనవరి, ఫిబ్రవరి మాసాల్లో నువ్వులను విత్తుకుని తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో అధిక రాబడి పొందేందుకు ఈ పంట ఉపకరిస్తుంది. కాగా నువ్వులో వచ్చే తెగుళ్లు, వాటి నివారణ పద్ధతులను వ్యవసాయ అధికారులు వివరించారు.

ఆకుమచ్చ తెగులు

గాలిలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు ఈ తెగులు వ్యాపిస్తుంది. ఆల్టర్నేరియా అనే శిలీంద్రం వల్ల ఆకులు, కాండం, కాయల మీద గోధుమరంగు మచ్చలు కనిపిస్తాయి. ముదురు గోధుమరంగు చిన్న చిన్న వలయాకారపు మచ్చలు ఆకంతా వ్యాపించి ఆకులు ఎండి రాలిపోతాయి. దీని నివారణకు కిలో విత్తనాలకు 2 గ్రా. కార్బండిజంతో విత్తనశుద్ధి చేసుకుని విత్తుకోవాలి. పంట దశలో ఈ తెగులు కనిపిస్తే 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా ఒక గ్రాము కార్బండిజమ్‌ను లీటరు నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో 2, 3 సార్లు పిచికారీ చేయాలి.

బూడిద తెగులు

ఈ తెగులు ఎరిసెఫె అనే శిలీంద్రం వల్ల సోకుతుంది. లేత ఆకులపై తెల్లటి బూడిదతో కూడిన మచ్చలు ఏర్పడతాయి. తెగులు ఆశించిన ఆకులు పసుపు వర్ణంలోకి మారి రాలిపోతాయి. నివారణకు లీటరు నీటికి 3 గ్రా. నీటిలో కరిగే గంధకం పొడి కలిపి ఆకులు తడిచేటట్లు పిచికారీ చేయాలి.

వెర్రి తెగులు: ఈ తెగులు పూత సమయంలో ఆశిస్తుంది. ఇది సోకిన మొక్కల్లో ఆకులు చిన్నవిగా మారి పువ్వులోని భాగాలన్నీ ఆకుల మాదిరిగా రాలిపోయి కాయలు ఏర్పడవు. దీపపు పురుగుల ద్వారా ఒక మొక్క నుంచి ఇంకొక మొక్కకు వ్యాధి వ్యాప్తి చెందుతుంది. నివారణకు తెగులును తట్టుకునే చందన, హిమ రకాలను ఎంపిక చేసుకోవాలి. తెగులు సోకిన మొక్కలను పీకి తగులబెట్టాలి. దీపపు పురుగుల నివారణకు లీటరు నీటికి 2 మి.లీ. డైమిథోయేట్ కలిపి పిచికారీ చేయాలి.

వేరు, కాండంకుళ్లు తెగులు

ఇది సోకిన మొక్కలు పసుపు వర్ణంలోకి మారి కాండం మీద నల్లని చారలు కనిపిస్తాయి. వేర్లు కూడా కుళ్లిపోతాయి. ఈ తెగులును కలుగచేసే శిలీంద్రం భూమిలో, విత్తనాలు, పంట అవశేషాలపై జీవిస్తుంది. నివారణకు పంటమార్పిడి పద్ధతి పాటించాలి. పంట అవశేషాలను కాల్చివేయాలి. కిలో విత్తనాలకు 3 గ్రా. కాప్టాన్, 3 గ్రా. మాంకోజెబ్ కలిపి శుద్ధిచేసి విత్తుకోవాలి. లీటరు నీటికి ఒక గ్రాము కార్బండిజమ్ కలిపి మొక్కల మొదళ్లు తడపాలి.

(Dwaraka) https://t.me/telugudailynews

రోడ్డుపైనే మురుగు.. వేసేదెలా అడుగు



నిజామాబాద్ నగరంలోని పులాంగ్ చౌరస్తా నుంచి దేవి థియేటర్ వెళ్లే ప్రధాన రహదారి పైనే మురుగు నీరు రోడ్డుపై పారుతోంది. దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మున్సిపల్ అధికారులు స్పందించి మురుగు కాలువలకు మరమ్మతులు చేయాలి.

... లక్ష్మీకాంత్ కులకర్ణి, నిజామాబాద్

పౌర పాత్రికేయానికి స్వాగతం



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? చుట్టూ పరిసరాలను నిశితంగా పరిశీలించే గుణం మీలో ఉందా? అయితే మీకు 'ఈనాడు' పౌర పాత్రికేయం స్వాగతం పలుకుతోంది. మీ ద్వారా సామాజిక సమస్యలను పరిష్కరించేందుకు, వేదికగా నిలుస్తుంది. ఇందుకు చేయాల్సిందల్లా మీరు గమనించే సమస్యాత్మక, వినూత్న, ఆసక్తికర సంఘటనలను చరవాణి(సెల్‌ఫోన్)లో బంధించి సమస్యను రాసి..మీ పేరు, ఊరుతో మాకు పంపడమే. అందులో ఉత్తమమైనవి ఎంపిక చేసి 'ఈనాడు'లో మీ వివరాలతో ప్రచురిస్తాం. చిత్రాలు పంపాల్సిన వాట్సాప్ నంబరు

99899 91630

సాయంకాలం... సూర్యుడు...



ఆర్మూర్ మండలం పడ్కల్ గ్రామంలో సాయంత్రం సూర్యుడు అస్తమిస్తున్న సమయంలో కనబడిన అరుదైన దృశ్యం.

... వంశీ, పడ్కల్



వృథాగా నీటి ట్యాంక్

బిచ్కుంద మండలం మన్యపూర్ గ్రామంలో నీటి ట్యాంకు నిరుపయోగంగా ఉంది. చిన్నపాటి మరమ్మతులు చేస్తే వాడుకలోకి వస్తుంది. పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు ఆ దిశగా చర్యలు తీసుకోవాలి.

... రవి, మన్యపూర్, బిచ్కుంద

మూలన పడ్డ చెత్త రిక్షాలు

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలోని పెద్దఎక్లార గ్రామంలో ఇంటింటికి వెళ్లి చెత్త సేకరించే రిక్షాలను స్వచ్ఛ భారత్‌లో భాగంలో పంపిస్తే వాటిని వాడకుండా మూలకు పడేశారు. దీంతో అవి పాడైపోతున్నాయి. గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి రిక్షాలను వాడుకలోకి తేవాల్సిన అవసరం ఉంది. ....సంజయ్, మద్నూర్





నిరుపయోగంగా మరుగుదొడ్లు

బిచ్కుంద మండలంల మన్యపూర్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న మరుగుదొడ్లు వృథాగా ఉన్నాయి. నీటి వసతి లేక పోవడంతో వీటిని వాడటం లేదు. వీటి తలుపులు కూడా సరిగా లేక పోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. .... రవి, బిచ్కుంద

ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి

జిల్లా పాలనాధికారి సత్యనారాయణ

కామారెడ్డి కలెక్టరేట్, న్యూస్‌టుడే: అంధులు ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని జిల్లా పాలనాధికారి సత్యనారాయణ పేర్కొన్నారు. బ్రెయిలీ జయంతి సందర్భంగా దివ్యాంగులు, మహిళ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం జనహిత సమావేశ మందిరంలో కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాలనాధికారి హాజరై మాట్లాడారు. దివ్యాంగులకు తాము కోరుకున్న రంగాల్లో విజయం సాధించే శక్తి ఉంటుందన్నారు. ప్రభుత్వం దివ్యాంగులకు రాయితీలు, ఉపకార వేతనాలు అందిస్తోందన్నారు. అంధులకు వివిధ రకాల ఉపకరణలు అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో పీడీ రాధమ్మ, ప్రాంతీయ ఆర్గనైజర్ నవనీత, సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజుగౌడ్, ప్రతినిధి శివాగౌడ్ తదితరులు ఉన్నారు.

పునరావాసం కల్పించటమే లక్ష్యం

కామారెడ్డి కలెక్టరేట్: తప్పిపోయిన పిల్లలు, బాల కార్మికులు, రక్షణ కరవైన పిల్లలను గుర్తించి వారికి పునరావాసం కల్పించటమే ఆపరేషన్ స్మైల్ లక్ష్యమని జిల్లా పాలనాధికారి సత్యనారాయణ పేర్కొన్నారు. గురువారం జనహిత భవన్‌లో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించాలన్నారు. గతంలో ఈ కార్యక్రమం ద్వారా రక్షించిన పిల్లలకు పునరావాసం కల్పించినట్లు చెప్పారు. తరచూ వారిని దగ్గర నుంచి గమనించి ఎదుగుదలకు తోడ్పాటు అందించాలన్నారు. విద్య, వైద్య, రెవెన్యూ, క్రీడలు తదితర సంక్షేమ శాఖలు తమ పరిధిలోని కార్యక్రమాలను పిల్లలకు అందించాలన్నారు. ఎస్పీ శ్వేత మాట్లాడుతూ.. పిల్లల ఎదుగుదలకు శాశ్వత కౌన్సిలర్‌ను నియమించాలని కోరారు. మంచి మార్గంలో నడుస్తున్న పిల్లల విజయగాథలను తెలియజెప్పాలని సూచించారు. సమావేశంలో ఆయా శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అవినీతికి పాల్పడితే అధికారులను తొలగిస్తాం

ఎల్లారెడ్డి : ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూప్రక్షాళన కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు అవినీతికి పాల్పడితే విధుల నుంచి తొలగిస్తామని జిల్లా పాలనాధికారి సత్యనారాయణ అన్నారు. గురువారం ఎల్లారెడ్డి తహసీల్దారు కార్యాలయంలో రికార్డుల ఆన్‌లైన్ నమోదు, పహాణీ, 1బీ తయారును పరిశీలించారు. ఈ సందర్భంగా పాలనాధికారి మాట్లాడుతూ కొత్త పట్టాల కోసం నగదు వసూళ్లు చేసినట్లు ఆరోపణలు వచ్చినా సహించేది లేదన్నారు. ప్రజలు సైతం ఎవరైన డబ్బులు అడిగితే ఫిర్యాదు చేయాలని సూచించారు. జిల్లాలో 473 రెవెన్యూ గ్రామాల్లో 56 బృందాలతో వంద రోజుల్లో సర్వే పూర్తి చేశామన్నారు. ఇప్పటి వరకు 96 శాతం సర్వే పూర్తి అయ్యిందన్నారు. నాలుగు శాతం సర్వే బీ కేటగిరిలో ఉన్నట్లు చెప్పారు. ఈ నెల 26 నుంచి కొత్త పాసుపుస్తకాల పంపిణీ చేస్తామన్నారు. ఈ నెల 18వతేదీ వరకు రికార్డుల నమోదు పూర్తి చేస్తామన్నారు. జిల్లాలో 9.03 లక్షల ఎకరాల భూమి ఉండగా, 8,72,297 ఎకరాలు సర్వే చేశామన్నారు. 12,041 వేల ఎకరాల అసైన్డ్ భూమి నిబంధనలకు విరుద్ధంగా క్రయవిక్రయాలు జరిగాయన్నారు. అలాగే 370.39 ఎకరాల్లో రెవెన్యూ కోర్టులో పెండింగ్ ఉన్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆర్డీవో దేవేందర్‌రెడ్డి, తహసీల్దారు అంజయ్య, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.



భూ దస్త్రాల నమోదు వివరాలను తెలుసుకుంటున్న జిల్లా పాలనాధికారి సత్యనారాయణ

స్వచ్ఛతకు సమాయత్తం

35 ఇళ్లకు విద్యుత్తు కనెక్షన్ తొలగింపు



మరుగుదొడ్లు లేని ఇళ్లకు విద్యుత్తు కనెక్షన్ తొలగిస్తున్న సిబ్బంది

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేకు త్వరలో ప్రత్యేక బృందాలు రానున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో కఠిన వైఖరికి సిద్ధమైంది. జిల్లా కేంద్రంలో మరుగుదొడ్లు లేని ఇళ్ల యజమానులకు గతంలో తాఖీదులు జారీ చేసినా స్పందించకపోవడంపై చర్యలు చేపట్టింది. గురువారం ఆయా కాలనీల్లో 35 ఇళ్లకు విద్యుత్తు కనెక్షన్ తొలగించారు. వార్డుల వారీగా ఇప్పటి వరకు ఓడీఎఫ్(ఓపెన్ డెఫికేషన్) ప్రకటించలేదు. స్వచ్ఛత దిశగా అడుగులు వేస్తున్నామని ఒక వైపు ప్రకటిస్తున్నా వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ఈ నేపథ్యంలో యుద్ధ ప్రాతిపదికన స్వచ్ఛత చర్యలు చేపట్టాలని యంత్రాంగం భావిస్తోంది. జిల్లా కేంద్రంలో మొత్తం వార్డుల్లో ఓడీఎఫ్ ప్రకటిస్తే ఇక్కడకి వచ్చే సర్వేక్షణ్ బృందాల సర్వేకు మార్గం సుగమం కానుంది.



ఎల్లారెడ్డి

నేడు మున్నూరు కాపుల సమావేశం

సదాశివనగర్, న్యూస్‌టుడే: మండలంలోని భూంపల్లి గ్రామంలో శుక్రవారం మున్నూరు కాపు సంఘం మండల స్థాయి సమావేశం ఉంటుందని సంఘం అధ్యక్షుడు కాశీనాథ్ తెలిపారు. సమావేశానికి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు దేవన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు మామిడ్ల అంజన్న రానున్నట్లు చెప్పారు. మండలంలోని మున్నూరు కాపు సంఘం సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

నేడు గ్రామ సభలు

సదాశివనగర్, న్యూస్‌టుడే: మండలంలోని అమర్లబండా, తిమ్మాజివాడి గ్రామాల్లో శుక్రవారం గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు. గ్రామ సభలు జరిగే గ్రామాల్లోని ప్రజలు హాజరై సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.

స్వచ్ఛత..సుదూరం

- సెప్టిక్ ట్యాంక్ లేకపోవడంతో దుర్వాసన..
- ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో ఇదీ పరిస్థితి..

ఎల్లారెడ్డి, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరు మరుగుదొడ్డి వాడాలి.. బహిరంగ మలవిసర్జనతో అనేక రోగాలు వస్తాయి... మరుగుదొడ్లు కట్టుకోకుంటే ప్రభుత్వ పథకాలు రద్దు చేస్తాం.. అంటూ అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రతి వేదికపై చెబుతున్న మాటలు. ఇన్ని తెలిసిన అధికారులు మాత్రం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలోని మరుగు దొడ్ల నుంచి వచ్చే మలాన్ని మాత్రం నేరుగా పట్టణ మురుగు కాలువల్లో వదులుతున్నారు. అడిగితే నిధులు లేకపోవడమే ఇందుకు ప్రధాన కారణంగా అధికారులు చెబుతున్నారు.



మురుగు కాలువలోకి నేరుగా వేసిన పైపులైన్

రూ.5 కోట్లతో పనులు..

ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో 30 పడకల ఆసుపత్రిని నిర్మించేందుకు రూ.5 కోట్ల నిధులు మంజూరయ్యాయి. అందులో రూ.3.60 కోట్లతో భవన నిర్మాణం పనులు, రూ.1.40కోట్లతో పరికరాలు, శస్త్ర చికిత్స గది, ల్యాబ్‌ల నిర్మాణాల కోసం వెచ్చించారు. అన్ని బాగానే ఉన్నా సెప్టిక్ ట్యాంక్ ఏర్పాటు చేయకపోవడం తలనొప్పిగా మారింది. అధికారులు, గుత్తేదారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది. సెప్టిక్ ట్యాంక్ లేకపోవడంతో మలం నేరుగా మురుగుకాలువలో కలపడంతో దుర్వాసన వెదజల్లుతోంది.



ఎల్లారెడ్డిలో నిర్మిస్తున్న ఆసుపత్రి భవనం

స్థానికులతో పాటు రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఇళ్లు, అపార్ట్‌మెంట్, దుకాణ సముదాయం ఇలా ఎలాంటి నిర్మాణం చేపట్టినా ముందుగా సెప్టిక్ ట్యాంకు, సంపు కట్టుకుంటారు. అయితే ఎల్లారెడ్డి ఆసుపత్రిలో మాత్రం నిర్మించలేదు. ఇప్పటికే పనులు పూర్తి అయ్యాయి. మరో నెలరోజుల్లో ఆసుపత్రిని అప్పగించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. రోగాలను నయం చేసే ఆసుపత్రి నుంచే వ్యర్థాలు, మలం రావడంతో తాము రోగాల బారిన పడతామని స్థానికులు వాపోతున్నారు. ఆసుపత్రిలో తప్పనిసరిగా సెప్టిక్ ట్యాంక్ నిర్మించాలని డిమాండ్ చేస్తున్నారు. సెప్టిక్ ట్యాంక్ నిర్మించకుండా ఆసుపత్రిని ప్రారంభిస్తే అడ్డుకుంటామని ఆసుపత్రి సిబ్బంది, స్థానికులు అధికారులకు సూచించారు.

ఉన్నతాధికారుల దృష్టికి

- రవీందర్‌గౌడ్, డిప్యూటీ డీఎంహెచ్‌వో



30 పడకల ఆసుపత్రి నూతనంగా నిర్మిస్తున్నారు. అందులో సెప్టిక్ ట్యాంకు నిర్మాణం చేపట్టలేదు. గుత్తేదారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు. ఈ విషయమై జిల్లా కలెక్టర్, వైద్యాధికారుల దృష్టికి తీసుకెళ్తాను. సెప్టిక్ ట్యాంకు నిర్మించేలా చర్యలు తీసుకుంటాం.

గుత్తేదారులకు సూచించాం

- రవీంద్రమోహన్, ఆసుపత్రి సూపరింటెండెంట్



ఆసుపత్రిలో సెప్టిక్ ట్యాంకు నిర్మించే వరకు భవనం స్వాధీనం చేసుకోబోమని గుత్తేదారులకు సూచించాం. నిర్మించకుంటే స్థానిక ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతాయి. నిర్మించాలని ఇంజినీరింగ్ అధికారులకు తెలిపాం.

దుర్వాసనతో ఆసుపత్రి పాలు

- వినోద్, స్థానికుడు



ప్రస్తుతం ఇంట్లోనే సెప్టిక్ ట్యాంకు కడుతున్నాం. అలాంటిది రోజు వందల మంది రోగులు వచ్చే ఆసుపత్రిలో నిర్మించకపోవడం శోచనీయం. సెప్టిక్ ట్యాంకు లేకుండా ఉంటే దాని నుంచి వచ్చే దుర్వాసనతో ఎందరో ఆసుపత్రి పాలవుతారు.

డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి



ఆర్డీవో దేవేందర్‌రెడ్డికి వినతి పత్రం అందిస్తున్న విద్యార్థి నాయకులు

గాంధారి, న్యూస్‌టుడే: గాంధారి మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ పలువురు విద్యార్థి సంఘ నాయకులు ఆర్డీవో దేవేందర్‌రెడ్డికి వినతి పత్రం అందించారు. మండలంలో డిగ్రీ కళాశాల లేకపోవడంతో ప్రతి ఏటా 500 మంది విద్యార్థులు కామారెడ్డి, బాన్సువాడ వంటి దూర ప్రాంతాలకు వెళ్తున్నారని, దీంతో ఆర్థిక ఇబ్బందులు తప్పడం లేదన్నారు. కార్యక్రమంలో బీవీఎస్ నాయకుడు శ్రీకాంత్, ఏబీవీపీ నాయకుడు సుమంత్, మహేష్ తదితరులున్నారు.

ఎలాంటి ప్రలోభాలకు గురికావొద్దు



అంగన్‌వాడీ కేంద్రం వద్ద దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు

ఎల్లారెడ్డి, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ పోస్టులను పదో తరగతి మార్కులు, రోస్టర్ పాయింట్ల ఆధారంగా జిల్లా కలెక్టర్ భర్తీ చేస్తారని సీడీపీవో సునంద తెలిపారు. గురువారం ఎల్లారెడ్డిలో అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. పోస్టులు ఇప్పిస్తామని దళారులు పేర్కొంటే నమ్మొద్దని అభ్యర్థులకు సూచించారు. పోస్టుల భర్తీలో రాజకీయ జోక్యం, డబ్బుల ప్రస్తావన ఉండదని స్పష్టం చేశారు. ఎంపిక పారదర్శకంగా జరుగుతుందన్నారు.

నేడు వికలాంగులకు బస్సు పాసుల పంపిణీ

ఎల్లారెడ్డి, న్యూస్‌టుడే: ఎల్లారెడ్డి మండలంలోని వికలాంగులకు గురువారం ఆర్టీసీ బస్సు పాసులను గ్రామపంచాయతీ ఆవరణలో అందజేయనున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. వికలాంగులు తమ ఆధార్ కార్డు జిరాక్స్, సదరం ధ్రువపత్రం, ఒక ఫోటో, రూ.30 తీసుకొని ఉదయం గ్రామ పంచాయతీ కార్యాలయానికి రావాలని కోరారు. వికలాంగుల సౌకర్యార్థం ఎల్లారెడ్డిలోనే ఇస్తున్నట్లు చెప్పారు.

సాళ్ల నాట్లు వేసుకోవాలి

లింగంపేట, న్యూస్‌టుడే: రబీలో వరి పంటలను సాగుచేసే రైతులు వరినాటును సాళ్ల పద్ధతి ద్వారా వేసుకోవాలని ఏఈవోలు సంతోష్, పద్మ సూచించారు. గురువారం మండలంలోని అయ్యపల్లి గ్రామంలో రైతు శంకరప్పకు చెందిన నారుమడిని పరిశీలించి సాళ్ల నాటు వేసే విధానాన్ని వివరించారు. రాత్రి సమయంలో నారు మళ్లకు తడిని పెట్టొద్దని సూచించారు. ఆయన వెంట ఏఈవో పద్మ, పలువురు రైతులు పాల్గొన్నారు.



శట్పల్లిలో వరినాటును పరిశీలిస్తున్న ఏఈవోలు సంతోష్, పద్మ

భక్తిశ్రద్ధలతో ఆరట్టు

సదాశివనగర్, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో గురువారం అయ్యప్ప భక్తులు ఆరట్టు ఉత్సవంలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు. ప్రధాన వీధుల గుండా పాదయాత్రను కొనసాగించారు. స్థానిక భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాలధారులు శబరిమలకు వెళ్లారు. కార్యక్రమంలో మండల అయ్యప్ప మాలధారులు ఉన్నారు.



పాదయాత్ర చేస్తున్న మాలధారులు

ఆసుపత్రిలో కంటి పరీక్షలు

సదాశివనగర్, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం కంటి వైద్య నిపుణులు రంజిత రెడ్డి అధ్వర్యంలో కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. 12 మందికి మోతి బిందువు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. వీరిని శస్త్ర చికిత్స నిమిత్తం నిజామాబాద్‌కు తరలించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్యుడు చంద్రశేఖర్, రాజశేఖర్, శ్రీనివాస్ తదితరులున్నారు.

ఆర్థిక సాయం అందజేత

నాగిరెడ్డిపేట, న్యూస్‌టుడే: మండలంలోని కన్నారెడ్డి గ్రామానికి చెందిన మాటూరి ప్రవీణ్ విద్యుదాఘాతంతో మృతి చెందడంతో గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు సుభాష్‌రెడ్డి పరామర్శించారు. బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. ప్రభుత్వం నుంచి పరిహారం అందేలా కృషి చేస్తామన్నారు. ఆయన వెంట నాయకులు ధనుంజయ్, కిష్టఫర్, దేవయ్య, జనార్దన్‌రెడ్డి, పరంధాములు, తదితరులు ఉన్నారు.

పనుల్లో వేగం పెంచాలి

లింగంపేట, న్యూస్‌టుడే: మరుగుదొడ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ఏపీడీ శ్రీనివాస్‌సింగ్ అధికారులకు సూచించారు. గురువారం లింగంపేట మండలంలోని బాణాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిగిలిన పనులను పూర్తిచేసి గ్రామాన్ని ఓడీఎఫ్‌గా ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం సజ్జన్‌పల్లిలో ఉపాధిహామీ నర్సరీల్లో కొనసాగుతున్న పనులను పరిశీలించారు. ఆయన వెంట సర్పంచి కళా సుజాత రాము, ఉపసర్పంచి గోపాలకిష్టయ్య, ఎంపీడీవో శంకర్‌రెడ్డి, ఈవోపీఆర్డీ వెంకటేశం, సాంకేతిక సహాయకుడు రాజు, క్షేత్రసహాయకుడు తదితరులు ఉన్నారు.

లక్ష్మాపూర్, (ఎల్లారెడ్డి గ్రామీణం): గ్రామంలో వందశాతం మరుగుదొడ్లను నిర్మించడంతో పాటు వాటిని వినియోగించి రోగ రహిత గ్రామంగా మార్చుకుందామని సర్పంచి బాల్‌రాజ్, ఎంపీటీసీ సభ్యుడు రవీందర్‌గౌడ్ అన్నారు. గురువారం గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామసభ నిర్వహించారు. స్వచ్ఛ గ్రామంగా అవార్డును తీసుకోవడంతో పాటు బహిరంగ మలవిసర్జన రహిత గ్రామంగా ప్రకటించినట్లు తీర్మానం చేశారు.



లక్ష్మాపూర్ గ్రామసభలో మాట్లాడుతున్న అధికారులు

చికిత్స పొందుతూ యువకుడు మృతి

సదాశివనగర్, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు. బుధవారం ఎల్లారెడ్డి మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన కిష్టయ్య (35) చెరకు ట్రాక్టర్‌ను పరిశ్రమ వద్ద వరుసలో పెట్టి రోడ్డు పక్కన కూర్చున్నాడు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యంతో నడుపుతూ కిష్టయ్యను ఢీ కొట్టినట్లు తెలిపారు. తీవ్ర గాయాలపాలైన కిష్టయ్యను చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. గురువారం చికిత్స పొందుతూ బాధితుడు మృతి చెందినట్లు ఆయన చెప్పారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఈనాడు దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 9959097634 8008709960
ఈనాడు దినపత్రిక కావలసిన వారు ఈ ఫోన్‌నెంబర్లను సంప్రదించగలరు. 8008756783 9515103027 7995564372
ఈనాడు టోల్‌ఫ్రీ 1800-425-8888 ప్రతిరోజు ఉదయం 9 గం॥ నుండి సా॥ 5.30 వరకు మీకు ఏ ఖర్చు లేకుండా మాట్లాడవచ్చు.

(Dwaraka) https://t.me/telugudailynews

ఎల్లారెడ్డి

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, శుభస్వీకరణ
లాంటి సమాచారం మీ సంబంధీకులందరికీ
తక్కువ సమయంలో తెలపాలంటే
* GST వర్తించును తక్కువ ఖర్చుతో ప్రకటన కోసం
ఈనాడు ఏజెంటును సంప్రదించండి లేదా
వివరాల కోసం ఈ నెంబరుకు ఫోన్ చేయండి.
Cell: 84999 98407

(Dwaraka) https://t.me/telugudailynews

వసతిగృహం ప్రారంభం

నాగిరెడ్డిపేట, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని ఆదర్శ గురుకుల పాఠశాలలో విద్యార్థినిలకు వసతిగృహం ప్రారంభించినట్లు ప్రిన్స్‌పల్ శ్రీలత తెలిపారు. పాఠశాలలోని 9, 10వ తరగతి, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న వంద మంది విద్యార్థినిలను వసతిగృహానికి ఎంపిక చేసినట్లు చెప్పారు. పాఠశాలకు 10 కిలోమీటర్లకు పైగా దూరంలో ఉన్న విద్యార్థినిలను మాత్రమే ఎంపిక చేసినట్లు చెప్పారు.

చేతివాటం ప్రదర్శిస్తే చర్యలు

లింగంపేట, న్యూస్‌టుడే: భూ దస్త్రాల ప్రక్షాళన కార్యక్రమాన్ని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని అధికారులు చేతివాటం ప్రదర్శించినా, అవినీతికి పాల్పడినా విధుల నుంచి తొలగిస్తామని జిల్లా పాలనాధికారి సత్యనారాయణ హెచ్చరించారు. గురువారం లింగంపేట మండల కేంద్రంలో భూ ప్రక్షాళన క్యాంపును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాలనాధికారి మాట్లాడుతూ.. జిల్లాలో 473 రెవెన్యూ గ్రామాలు ఉండగా రెండు నుంచి మూడురోజుల్లో వందశాతం భూ ప్రక్షాళన పూర్తిచేయనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో సుమారు 3.23 లక్షల మంది రైతులు ఉన్నారని వారికి నూతన పట్టా పాసుపుస్తకాలను పంపిణీ చేస్తామన్నారు. ఈ సర్వే ద్వారా 1.37 లక్షల ఎకరాల అసైన్డ్ భూమి, కోర్టు కేసుకు సంబంధించిన భూమి 725 ఎకరాలు, కుటుంబాల కలహాలకు సంబంధించిన భూమి 6700 ఎకరాలు ఉన్నట్లు తేలిందన్నారు. ఆయన వెంట ఆర్డీవో దేవేందర్‌రెడ్డి, తహసీల్దారు మోతీసింగ్ , రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.


పహాణీలను పరిశీలిస్తున్న సంయుక్త పాలనాధికారి సత్తయ్య

విద్యార్థులకు వసతులు కల్పించాలి

ఎల్లారెడ్డి, న్యూస్‌టుడే: గురుకుల పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతులు కల్పించాలని జిల్లా పాలనాధికారి సత్యనారాయణ అన్నారు. గురువారం ఎల్లారెడ్డిలోని ఎస్సీ గురకుల పాఠశాల ఆవరణలో మైనారిటి గురకుల పాఠశాల ఏర్పాటుకు కావల్సిన వసతులను పర్యవేక్షించారు. విద్యార్థుల చదువులకు ఎలాంటి ఆటంకం కలుగకుండా వసతులు కల్పించాలన్నారు. ఎస్సీ గురుకులం, మైనారీటి గురుకులం విద్యార్థులు ఒకే క్యాంపస్‌లో ఉండటం వల్ల విభేదాలు తలెత్తకుండా చూడాలన్నారు. ఇబ్బందులు ఎదురైతే ఫెన్సింగ్ ఏర్పాటు చేయిస్తామన్నారు. పనులను ఈ నెల 17 వరకు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ అధికారులకు ఆదేశించారు.


వసతులను పరిశీలిస్తున్న చేస్తున్న కలెక్టర్ సత్యనారాయణ

గాంధారి, న్యూస్‌టుడే: ఇక నుంచి పక్కాగా రెవెన్యూ రికార్డులు అందుబాటులో ఉంటాయని జిల్లా సంయుక్త పాలనాధికారి సత్తయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో జరుగుతున్న రెవెన్యూ దస్త్రాల సవరణను తనిఖీ చేశారు. వీఆర్వోలు రాస్తున్న నూతన పహాణీలను పరిశీలించారు. ఈ సందర్భంగా సంయుక్త పాలనాధికారి మాట్లాడుతూ పహాణీ తయారీ వేగవంతం చేయాలన్నారు. ప్రతి గ్రామానికి సంబంధించిన ఆనక్సరీ 8లో గ్రామంకు సంబంధించిన అన్ని రకాల భూ వివరాలు కచ్చితమైన వివరాలను నమోదు చేయాలని సూచించారు. సర్వే అనంతనరం రూపొందించే రెవెన్యూ రికార్డులు ఎటువంటి తప్పిదాలు లేకుండా పక్కాగా ఉంటాయన్నారు. మ్యానువల్ పహాణీల తయారీ అనంతరం ప్రభుత్వం నూతన పట్టాపాస్ పుస్తకాలు అందించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో తహసీల్దారు ఎస్.వీ లక్ష్మణ్, నాయబ్ తహసీల్దారు స్వామి, ఆర్.ఐ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

మహిళల రక్షణ కోసమే షీ బృందాలు

గిద్ద(రామారెడ్డి), న్యూస్‌టుడే: మహిళల రక్షణ కోసమే షీ బృందాలు ఉన్నాయని ఎస్సై వినయ్‌కుమార్ తెలిపారు. మంగళవారం గిద్ద గ్రామంలో షీ బృందం, సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాలను అదుపు చేయవచ్చన్నారు. గ్రామంలో ఎవరైనా ఇతర ప్రాంతాలకు వెళ్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఆకతాయిలు వేదిస్తే తమకు సమాచారం అందించాలని, వారిని కఠినంగా శిక్షిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ సంజీవ్, సర్పంచి ప్రవీణ్, ఉపసర్పంచి ఆశిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సవిత, హన్మంత్‌గౌడ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు టీకాలు

వెల్లుట్ల, (ఎల్లారెడ్డి గ్రామీణం), న్యూస్‌టుడే: పశువుల్లో గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలు వేస్తున్నట్లు జేవీవో విజయ తెలిపారు. గురువారం వెల్లుట్ల గ్రామంలో జాతీయ గాలికుంటు నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని పశువులకు టీకాలు వేస్తున్నట్లు చెప్పారు. గాలికుంటు వ్యాధికి నాటు వైద్యం చేయొద్దని సూచించారు. రైతులు పశువైద్యశాలను, సంచార వైద్యశాలను ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, సాయిలు, మహబూబ్ ఉన్నారు.

గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలి

నాగిరెడ్డిపేట, న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం జగదీష్ అన్నారు. మండలంలోని మాసన్‌పల్లి గ్రామంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామసభలతో సమస్యలు అధికారులు దృష్టికి వెళ్లి పరిష్కారం అవుతాయన్నారు. గ్రామంలో మిగిలిపోయిన మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేసుకొని జనవరి 26 వరకు ఓడీఎఫ్ గ్రామంగా తయారు చేయాలని కోరారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులపై పంచాయతి కార్యదర్శి సందీప్ వినిపించారు. మాసన్‌పల్లి గ్రామంతో పాటు బొల్లారం, గోలి లింగాల గ్రామాల్లో సభలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు విజయ, మంజుల, శివకుమార్, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ, ఆరోగ్య, ఆశాకార్యకర్తలు, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పింఛన్ ఇవ్వాలని మహిళల రాస్తారోకో

గాంధారి, న్యూస్‌టుడే: ఫించన్ డబ్బులు ఇవ్వడం లేదని నిరసిస్తూ గురువారం మండల కేంద్రంలో బీడీ కార్మికులు, ఇతర ఫించన్‌దారులు కామారెడ్డి - బాన్సువాడ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. రెండు నెలలుగా ఫించన్ డబ్బులు ఇవ్వడం లేదని మహిళలు వాపోయారు. రాస్తారోకోతో ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకొని స్థానిక పోలీసులు వచ్చి రాస్తారోకోను విరమింపజేశారు.


రాస్తారోకో చేస్తున్న మహిళలు


కళాశాల సిబ్బందితో మాట్లాడుతున్న డీఐఈఓ ఒడ్డెన్న


ప్రత్యేక పరీక్షలు నిర్వహిస్తున్న అధ్యాపకులు

ఉత్తీర్ణత పెంచేందుకు కృషి చేయాలి

గాంధారి: కళాశాల ఉత్తీర్ణత పెంచేందుకు అధ్యాపకులు కృషి చేయాలని డీఐఈఓ ఒడ్డెన్న అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్ణయించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఫిబ్రవరి మొదటి వారంలో ప్రయోగ పరీక్షలు ఉంటాయని విద్యార్థులను అందుకు తగ్గటుగా సన్నద్ధం చేయాలని అన్నారు. నైతిక, పర్యావరణ విద్య పరీక్షలను నిర్ధేశించిన తేదీల్లో నిర్వహించాలని సూచించారు. సమావేశంలో ప్రిన్సిపల్ గోవింద్ రాజు, ఉపన్యాసకులు పాల్గొన్నారు.

ప్రత్యేక పరీక్షలు

ఎల్లారెడ్డి: ఇంటర్‌లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ మధుకర్ తెలిపారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రతి రోజు బోధన చేసిన పాఠ్యాంశంపై పరీక్షలు పెడుతున్నామన్నారు. పరీక్షలంటే భయం తొలగించడానికే ఈ ప్రణాళిక రూపొందించామన్నారు. వెనుకబడిన వారికి ప్రత్యేక బోధన చేస్తున్నట్లు చెప్పారు. సాయంత్రం పూట ప్రత్యేక తరగతులు సైతం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

జాతీయ యువజన వాలీబాల్ పోటీలకు ఎంపిక

పేట్‌సంగెం, (గాంధారి), న్యూస్‌టుడే: జాతీయ స్థాయి యువజన వాలీబాల్ పోటీలకు పేట్‌సంగెం గ్రామానికి చెందిన సౌమ్య ఎంపికైనట్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ తెలిపారు. గ్రామానికి చెందిన సౌమ్య కామారెడ్డిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్నట్లు చెప్పారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఈ నెల 8న జరిగే జాతీయ స్థాయి పోటీల్లో రాష్ట్రం తరుపున పాల్గొంటుందని చెప్పారు.

సీసీ రోడ్డు పరిశీలన

రామారెడ్డి, న్యూస్‌టుడే: రామారెడ్డి మండల కేంద్రంలో నూతన సీసీ రోడ్డు నిర్మాణాన్ని ఎంపీటీసీ సభ్యుడు యాదగిరి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 1.2 కిమీలు డబుల్ రోడ్డు నిర్మాణం జరుగుతుందని తెలిపారు. రోడ్డు నిర్మాణం నాణ్యంగా ఉండాలని గుత్తేదారుకు సూచించారు. కార్యక్రమంలో భైరయ్య, శ్రీనివాస్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.


బ్రెయిలి చిత్రపటం వద్ద మండల విద్యాధికారి సేవ్లా

ఘనంగా లూయిస్ బ్రెయిలి జయంతి

గాంధారి: మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో గురువారం లూయిస్ బ్రెయిలి జయంతిని నిర్వహించారు. మండల విద్యాధికారి సేవ్లా బ్రెయిలి చిత్రపటానికి పూలమాల వేశారు. అంధుల కోసం బ్రెయిలి చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రకాష్, కృష్ణారావు, అశోక్, పెంటయ్య, రాజు, ప్రకాష్, షాహిద్, తదితరులున్నారు.


ఎమ్మెల్యేతో ప్రజాప్రతినిధులు

ఎమ్మెల్యేను కలిసిన ప్రజాప్రతినిధులు

నాగిరెడ్డిపేట, న్యూస్‌టుడే: మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు గురువారం ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గ్రామానికి రూ.65 లక్షల సీసీ రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయడంపై సర్పంచి విఠల్‌రెడ్డి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. మండల కేంద్రం నుంచి నాగిరెడ్డిపేట గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరినట్లు చెప్పారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఎల్లారెడ్డి ఏఎంసీసీ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు నారాయణ, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మధుకర్, తెరాస మండల అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి, తదితరులు ఉన్నారు.

పాడి రైతుల అభివృద్ధికి కృషి

కరడ్‌పల్లి (తాడ్వాయి): పాడి రైతుల అభివృద్ధి కోసమే విజయ పాలకేంద్రం పనిచేస్తుందని అధ్యక్షుడు నారాయణరెడ్డి అన్నారు. గురువారం తాడ్వాయి మండలంలోని కరడ్‌పల్లిలోని పాలకేంద్రంలో జరిగిన మహజన సభ సమావేశంలో ఆయన మాట్లాడారు. పాల కేంద్రం ప్రస్తుతం రూ. 15.50 లక్షలతో లాభాల బాటలో ఉందన్నారు. పాడి అభివృద్ధి కోసం రైతులకు ఐసీఐసీఐ బ్యాంకు ద్వారా రుణాలు అందజేయడం జరుగుతుందన్నారు. తమకు పాల క్యాన్లను అందించాలని రైతులు కోరారు. రెండు నెలలుగా రూ.4 ప్రోత్సాహకం అందడం లేదన్నారు. సమావేశంలో విండో అధ్యక్షుడు కిష్టారెడ్డి, పాలకేంద్రం పాలకవర్గం సభ్యులు సూర్యకాంత్‌రెడ్డి, బాలరాజు, రాములు, గంగాధర్, సంజీవరెడ్డి, రాజయ్య, రవి, నర్సింలు, గంగారాం పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న పాలకేంద్రం అధ్యక్షుడు నారాయణరెడ్డి

బాన్సువాడ

యువ కవులకు ఆహ్వానం

బాన్సువాడ పట్టణం: యువతలో స్ఫూర్తిని నింపే దిశగా కవితా సంకలనం కోసం ఆసక్తి గల యువతీ యువకుల నుంచి రచనలను ఆహ్వానిస్తున్నట్లు యువజన సంఘాల సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సామాజిక అంశాలపై యువత పాత్ర అనే అంశంపై 200 పదాలకు మించకుండా కవితలు రాసి పేరు, చిరునామా, హామీపత్రం పంపించాలన్నారు.

సరైన నివేదికలు పంపాలి

నస్రుల్లాబాద్: యూడైస్‌లో పొందుపర్చిన విధంగా పాఠశాల వివరాలు ఉన్నాయో లేవో సరి చేసుకొని నివేదికలు పంపాలని మండల రిసోర్స్ పర్సన్ దుర్గాప్రసాద్ అన్నారు. గురువారం నస్రుల్లాబాద్ మండల విద్యా వనరుల కేంద్రంలో మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ.. పాఠశాలలో ఉన్న మౌలిక వసతులు, ఉత్తీర్ణత, ప్రగతి, విద్యార్థుల సంఖ్య సరి చేసుకొని వివరాలు అందజేయాలన్నారు.

వైద్యాలయంలో పచ్చదనం

బాన్సువాడ ప్రాంతీయ ఆసుపత్రి ఆదర్శం

బాన్సువాడ పట్టణం, న్యూస్‌టుడే: నేను రాను బిడ్డో ప్రభుత్వ దవాఖానకు అనే రోజులు పోయాయి. నేను వస్తా బిడ్డో ప్రభుత్వ దవాఖానకు అనే రోజులు వస్తున్నాయి. బాన్సువాడ ప్రాంతీయ ఆసుపత్రిలో వసతులు, పరిశుభ్రత, ఆహ్లాదపరిచే పచ్చదనం చూస్తే నిజమే అనిపిస్తోంది. బాన్సువాడ ప్రాంతీయ ఆసుపత్రిలో పచ్చదనంలో పరుగులు పెడుతుంది. ఆసుపత్రి పర్యవేక్షకులు శ్రీనివాస్‌ప్రసాద్ ప్రత్యేక దృష్టి సారించడంతో ఆసుపత్రిలె ఉద్యానం ఆకట్టుకుంటోంది. నీటి వృథాను అరికట్టడానికి ఆసుపత్రిలో మొక్కలకు గ్లూకోజ్ సీసాతో నీటిని పట్టడంతో ప్రతి మొక్క ఆరోగ్యంగా పెరుగుతోంది. ఆసుపత్రి ఆవరణలో 500పైగా మొక్కలు, చెట్లు ఉన్నాయి. ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన ఔషధవనం అందరిని ఆకట్టుకుంటుంది. ఇందులో సమారు 100కుపైగా మొక్కలు ఉన్నాయి. ఈ మొక్కలకు నామపత్రాలు ఏర్పాటు చేశారు. వాటి గుణాలను వివరించారు. మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఆసుపత్రి సందర్శించినప్పుడల్లా మొక్కలు, గార్డెన్‌ను చూసి సంబరపడతారు. వచ్చిన రోగులతోపాటు వసతులు, మొక్కల విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందికి సూచనలు చేస్తుంటారు.



ఆసుపత్రి స్థలంలో పచ్చని చెట్లతో ఉద్యానం



ఔషధ మొక్కలకు నామపత్రాలు



బాన్సువాడ ప్రాంతీయ ఆసుపత్రిలో ఔషధ మొక్కల వనం



బాన్సువాడ ప్రాంతీయ ఆసుపత్రి ముందు ఉద్యానం



బాన్సువాడ ప్రాంతీయ ఆసుపత్రిలో గ్లూకోజ్ బాటిళ్లతో మొక్కలకు నీళ్లు

నేడు బద్యానాయక్ కేటీఆర్ సమక్షంలో చేరిక

బాన్సువాడ పట్టణం, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ బాధ్యుడు, బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు బద్యానాయక్ శుక్రవారం తెరాసలో చేరడానికి రంగం సిద్ధం చేసుకున్నారు. గత కొన్ని మాసాలుగా బద్యానాయక్ తెరాసలో చేరుతారనే ప్రచారం జరుగుతూ వస్తోంది. మంత్రి పోచారంతో మాట్లాడిన అనంతరం ఆయన తెరాసలోకి వచ్చేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. మంత్రి కేటీఆర్ సమక్షంలో శుక్రవారం సాయంత్రం తెలంగాణ భవన్‌లో తెరాసలో చేరనున్నారు. బద్యానాయక్‌తోపాటు నియోజకవర్గంలోని తెదేపా ముఖ్యనాయకులు తెరాసలో చేరుతున్నట్లు సమాచారం. దాదాపు అన్ని మండలాల నుంచి 150 నుంచి 200 మంది తెదేపా కార్యకర్తలతో కలిసి తెరాస కండువా కప్పుకోవడానికి బద్యానాయక్ ఏర్పాట్లు చేసుకున్నారు. తెలుగుదేశం పార్టీలో పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రధాన అనుచరుడిగా బద్యానాయక్ కొనసాగారు.



బీర్కూర్‌లో తపస్ కాలమానిని ఆవిష్కరిస్తున్న ఎంఈవో నాగేశ్వర్‌రావు

తపస్ కాలమానిని ఆవిష్కరణ

బీర్కూర్, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో గురువారం తపస్ 2018 కాలమానిని ఎంఈవో నాగేశ్వర్‌రావు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జాతీయ నాయకుల చిత్రపటాలు పిల్లల్లో దేశభక్తి పెంపొదించేలా కాలమానిని ముద్రించిన తపస్ సభ్యులను అభినందించారు. అనంతరం తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్ ఆర్య మాట్లాడుతూ.. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ మండలాధ్యక్షుడు ప్రసాద్, మండల నాయకులు ఆనంద్, శంకరయ్య మంజుల పాల్గొన్నారు.

వేగంగా భూ రికార్డుల నమోదు

బాన్సువాడ పట్టణం: భూ రికార్డుల నమోదులో ఇప్పటికే 76శాతం పూర్తయిందని మరో 15 రోజుల్లో పూర్తిచేస్తామని జిల్లా సంయుక్త పాలనాధికారి సత్తయ్య తెలిపారు. గురువారం బాన్సువాడలో సమీక్ష చేసిన తర్వాత విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో మొత్తం భూమి 8,00,588 సర్వేలు ఉంటే ఇందులో 3,83,702 సర్వేలు సమస్యలులేకుండా ఉన్నాయన్నారు. జిల్లాలో మొత్తం భూమిలో 751 ఎకరాల్లో సివిల్ కోర్టులో వివాదాస్పదంగా ఉందని, మరో 375 రెవెన్యూకోర్టులో, 15వేల ఎకరాల వరకు అటవీశాఖ భూమి అన్యాక్రాంతం అయినట్లు గుర్తించినట్లు తెలిపారు. వక్ఫ్‌కు చెందిన 1090 ఎకరాల్లో 791 ఎకరాలు అన్యాక్రాంతం కాలేదన్నారు. జిల్లాలో గత ఖరీఫ్ పంటలో 11.88 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. ధాన్యం కొనుగోలుతో రైతులకు రూ.299 కోట్లను వారిఖాతాలో జమ చేశామని, కొంతమందికి మాత్రం తప్పుడు సమాచారం ఇవ్వడంతో ఖాతాలో జమకాలేదన్నారు. త్వరలో కంది కొనుగోలు కేంద్రాలను జిల్లాలో ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశంలో బాన్సువాడ ఆర్డీవో రాజేశ్వర్ తదితరులున్నారు.

నేను చిన్న కలెక్టర్‌ను గుర్తు పట్టారా..

బీర్కూర్, న్యూస్‌టుడే: నేను చిన్న కలెక్టర్‌ను గుర్తు పట్టారా పిల్లలూ.. పెద్ద కలెక్టరేమో సత్యనారాయణ.. నేను సత్తయ్యను జిల్లాకు చిన్న కలెక్టర్‌గా పని చేస్తున్నానని అంటూ జిల్లా సంయుక్త పాలనాధికారి విద్యార్థులతో మాటామంతీ చేశారు. గురువారం బీర్కూర్ మండల కేంద్రంలోని బీసీ గురుకుల పాఠశాలను ఆయన సందర్శించారు. తొలుత నిత్యావసర సరకుల నిల్వ గదికి వెళ్లి పప్పులు, గుడ్లు, బియ్యం, నూనెలను పరిశీలించారు. ఒక గుడ్డును తీసుకుని తూకం వేసి బరువు చూశారు. పెసర పప్పు నాణ్యతగా లేదని సరఫరా చేసే వ్యక్తికి పిలిపించి మంచి పప్పు పంపాలని ప్రిన్సిపల్‌కు సూచించారు. వంటగదిలోకి వెళ్లి భోజనం, కూరలను పరిశీలించి వంటను రుచికరంగా చేసి పిల్లలకు పెట్టాలన్నారు. శుభ్రంగా వంట చేసి పెడితే విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని వంట సిబ్బందికి సూచించారు. అనంతరం విద్యార్థులతో సమావేశమై మీలో గుడ్డు, అరటిపండ్లు ఎవరెవరో తినరు చేతులు ఎత్తాలన్నారు. ఎందుకు తినరో కారణం చెప్పాలని ప్రశ్నించారు. మేం చదువుకోనే రోజుల్లో ఇలాంటి నాణ్యమైన భోజనం లేదని ప్రస్తుతం ప్రభుత్వం ఇంట్లో లేని సదుపాయాలను సమకూర్చి మీకు పెడుతుందన్నారు. కష్టపడి చదివి ఉన్నత స్థానానికి ఎదగాలన్నారు. ఆంగ్లంలో ఎంతమంది రోజు మాట్లాడతారని ప్రశ్నించారు. అనంతరం విద్యార్థులతో తెలుగులో కవిత్వం చెప్పించుకున్నారు. మన కోసం తల్లిదండ్రులు, పగలనక, రాత్రనక కష్టపడి చదివిస్తున్నారని వారి నమ్మకాన్ని వమ్ము చేయవద్దన్నారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఆయన వెంట ఆర్డీవో రాజేశ్వర్, తహసీల్దారు కిష్టానాయక్, ఎంపీడీవో భరత్‌కుమార్, సర్పంచి దూలిగ నర్సయ్య, ప్రిన్సిపల్ వసంత్‌రెడ్డి, తెరాస మండల నాయకులు హన్మంతు, రఘు ఉన్నారు.



బీర్కూర్ బీసీ గురుకుల పాఠశాలల విద్యార్థులతో మాట్లాడుతున్న జేసీ సత్తయ్య

సమయ పాలన పాటించాలి

నెమ్లి(నస్రుల్లాబాద్): ఎంతో మంచి ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ వెల్‌నెస్ కేంద్రాలను ఏర్పాటు చేసిందని, సమయపాలన పాటించకుంటే చర్యలు తప్పవని జిల్లా సంయుక్త పాలనాధికారి సత్తయ్య అన్నారు. గురువారం నస్రుల్లాబాద్ మండలం నెమ్లి గ్రామంలోని వెల్‌నెస్ కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వైద్య సిబ్బందితో మాట్లాడారు, రోజు కేంద్రానికి వచ్చే రోగుల వివరాలు, మందుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఆర్డీవో రాజేశ్వర్ ఉన్నారు.

దళిత సంఘాల ధర్నా

కోటగిరి: మహారాష్ట్రలోని బీమా కోరెగావ్ యుద్ధం జరిగి 200 ఏళ్ల పూర్తయిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో అల్లర్లు చెలరేగడాన్ని నిరసిస్తూ కోటగిరి మండలంలోని దళిత సంఘాల నాయకులు గురువారం కోటగిరిలో ధర్నా నిర్వహించారు. దళితులు శాంతియుతంగా జరుపుకుంటున్న కార్యక్రమంలో కొందరు వ్యక్తులు అల్లర్లను సృష్టించడం సమంజసం కాదన్నారు. ఇందులో సాయిలు, పోచిరాం, దిగంబర్, సైదయ్య, రాములు, సాయిలు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభ అపారం

బోర్లం(బాన్సువాడ గ్రామీణం): బాన్సువాడలో నిర్వహించిన తెలంగాణ సాంస్కృతిక సంబరాల్లో విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబర్చారని మార్కెట్ కమిటీ ఛైర్మన్ నార్ల సురేష్ అన్నారు. గురువారం మండలంలోని బోర్లం ఉన్నత పాఠశాల, గురుకుల పాఠశాలల విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ దాగి ఉందని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా వెలికితీయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మీ, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్‌కుమార్, భవాని ప్రసాద్, మోచిగణేష్, రూప్‌సింగ్, పీఆర్టీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, మన్నెసాయిలు పాల్గొన్నారు.

విద్యార్థికి నివాళి

బాన్సువాడ, న్యూస్‌టుడే: విహార యాత్రలో విద్యుదాఘాతంతో మృతి చెందిన విద్యార్థి సందీప్‌కు బీజేవైఎం ఆధ్వర్యంలో గురువారం బాన్సువాడలో నివాళులు అర్పించారు. సందీప్ చిత్ర పటానికి పూలమాల వేసి సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా బీజేవైఎం పట్టణాధ్యక్షుడు రాజ్‌సింగ్ మాట్లాడుతూ విద్యుత్ తీగలు తగిలి విద్యార్థి మృతి చెందడం వారి కుటుంబానికి తీవ్ర దుఖాన్ని కలగజేసిందన్నారు. తమ అభ్యర్థన మేరకు కళాశాల యాజమాన్యం వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకుందన్నారు.



బీజేవైఎం ఆధ్వర్యంలో విద్యార్థికి నివాళి

మూడు ఇసుక ట్రాక్టర్లు సీజ్

వర్ని, (రుద్రూర్): లక్ష్మాపూర్ గ్రామశివారు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులు బుధవారం రాత్రి పట్టుకున్నారు. తహసీల్దార్ హరిబాబు గురువారం వివరాలు వెల్లడించారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను జలాల్‌పూర్ గ్రామ రోడ్డుపై రెవెన్యూ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. వాటిని కార్యాలయానికి తరలించి సీజ్ చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే వాహనాలను సీజ్ చేయడమే కాకుండా కేసులు నమోదు చేస్తామని తహసీల్దార్ హెచ్చరించారు



బీర్కూర్‌లో లూయిస్ బ్రెయిలీ జయంతి నిర్వహిస్తున్న విద్యార్థులు

అంధుల జీవితానికి బ్రెయిలీ ఆదర్శం

బీర్కూర్: అంధుల జీవితానికి లూయిస్ బ్రెయిలీ ఆదర్శంగా నిలిచారని ఉపాధ్యాయుడు నారాయణ పేర్కొన్నారు. గురువారం బీర్కూర్ ప్రాథమిక పాఠశాలలో బరంగెడ్గి గ్రామానికి చెందిన దివ్యాంగుడు సంతోష్ ఆధ్వర్యంలో బ్రెయిలీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సంతోష్ మాట్లాడుతూ.. మూడేళ్లలో కంటి చూపును కోల్పోయి ప్రపంచానికి దూరమయ్యానని తెలిపారు. బ్రెయిలీని ఆదర్శంగా తీసుకుని టీటీసీ పూర్తి చేసి డీఎస్సీకి సన్నద్ధమవుతున్నానని చెప్పారు. ప్రతి అంధుడు నిరాశకు గురి కాకుండా బ్రెయిలీని ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థానానికి ఎదగాలని సూచించారు.

శాల సిద్ధితో పాఠశాలల అభివృద్ధి

బీర్కూర్, న్యూస్‌టుడే: శాల సిద్ధితో పాఠశాలలు మరింత అభివృద్ధి చెందుతాయని మండల రిసోర్స్ పర్సన్ దుర్గాప్రసాద్ అన్నారు. గురువారం బీర్కూర్ మండల విద్యా వనరుల కేంద్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు 'శాలసిద్ధి' కార్యక్రమంపై శిక్షణ ఇచ్చారు.

ఈనాడు దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 8008709959 9959097634
ఈనాడు దినపత్రిక కావలసిన వారు ఈ ఫోన్‌నెంబర్లను సంప్రదించగలరు, 8008550825 9951009452
ఈనాడు టోల్‌ఫ్రీ 1800-425-8888 ప్రతిరోజు ఉదయం 9 గం॥ నుండి సా॥ 5.30 వరకు మీకు ఏ ఖర్చూ లేకుండా మాట్లాడవచ్చు.

(Dwaraka) https://t.me/telugudailynews

బాన్సువాడ

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, శుభస్వీకరణ
లాంటి సమాచారం మీ సంబంధీకులందరికీ
తక్కువ సమయంలో తెలపాలంటే
★ GST వర్తించును తక్కువ ఖర్చుతో ప్రకటన కోసం
ఈనాడు ఏజెంటును సంప్రదించండి లేదా
వివరాల కోసం ఈ నెంబరుకు ఫోన్ చేయండి.
Cell: 84999 98407

ప్రభుత్వ భూముల గుర్తింపు

రాంపూర్(కోటగిరి, న్యూస్‌టుడే): భూదస్త్రాల ప్రక్షాళనలో మండలంలో 1962 ఎకరాల ప్రభుత్వ భూములను గుర్తించినట్లు ఇన్‌ఛార్జి తహసీల్దార్ విఠల్ పేర్కొన్నారు. రాంపూర్ గ్రామంలో సవరించిన 1బీలను గురువారం రైతులకు అందజేశారు. అసైన్‌మెంటు భూములను ఎవరెవరు ఎవరికి విక్రయించుకున్నారన్న విషయాలు సైతం బహిర్గతమయ్యాయన్నారు. రాంపూర్ గ్రామంలోని సర్వే నంబర్ల పరిశీలన పూర్తవడంతో గ్రామసభను నిర్వహించారు. ఇందులో సర్పంచి రెడ్యానాయక్, ఆర్ఐ దత్తు, వీఆర్వో సాయిలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ అభ్యర్థులకు ముఖాముఖి

బాన్సువాడ పట్టణం, న్యూస్‌టుడే: ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్స్, ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకున్న మహిళలకు బాన్సువాడలో సీడీపీవో అనురాధ ముఖాముఖి గురువారం నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్స్ పోస్టులు నాలుగు, మినీ అంగన్‌వాడీ టీచర్ పోస్టులు మూడు, ఆయా పోస్టులు ఎనిమిది ఖాళీలు ఉండటంతో సుమారుగా మొత్తం 100మంది మహిళలు దరఖాస్తు చేసుకున్నారు. వీరికి రెండు రోజులుగా సీడీపీవో అనురాధ ముఖాముఖి నిర్వహించారు. దరఖాస్తు చేసుకున్న మహిళల విద్యార్హత, స్థానిక ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. ఈ వివరాలను ఆమె జిల్లా కలెక్టర్, ఐసీడీఎస్ పీడీకి పంపించనున్నట్లు తెలిపారు.

సిమెంటు రోడ్లపై గోతులు

☛ ధ్వంసం చేస్తున్నా పట్టింపు లేదు ☛ రూ.కోట్ల డబ్బు వృథా



బీర్కూర్‌లో సిమెంటు రోడ్లకు తీస్తున్న గోయి



బీర్కూర్ భగత్‌సింగ్ కూడలి వద్ద



కామప్ప కూడలి వద్దరోడ్డు తవ్వి కంకర పౌడర్‌తో పూడ్చివేత

బీర్కూర్, న్యూస్‌టుడే: గ్రామాల్లోని తాగునీటి ట్యాంకులకు అనుసంధానం చేసేందుకు వేస్తున్న పైపులైను పనులతో ఇష్టారీతిన సిమెంటు రహదారులను తవ్వేస్తున్నారు. బీర్కూర్ మండల కేంద్రంలో గత కొద్ది రోజులుగా ట్యాంకులకు పైపులైను అనుసంధానం పనులు సాగుతున్నాయి. పనులు దక్కించుకున్న గుత్తేదారులు ఆయా పనులు చేపట్టడానికి ఇష్టారాజ్యంగా సిమెంటు రోడ్లను తవ్వేస్తున్నారు. దీంతో రాకపోకలకు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

*బీర్కూర్ మండల కేంద్రంలోని మిషన్ భగీరథ పనులను చేపట్టారు. తాగునీటి ట్యాంకులకు అనుసంధానం చేసేందుకు చేపట్టిన పైపులైను పనుల్లో కొన్నేళ్ల క్రితం వేసిన సిమెంటు రహదారులను యంత్రాల సహాయంతో ఛిద్రం చేస్తున్నారు.

* రూ.లక్షలతో చేపట్టిన సిమెంటు రోడ్లు ఇలా వేసిన కొద్ది రోజులకే పాడవుతున్నాయి.

* అంతర్గత సిమెంటు రహదారులను ఆధునాతన పరికరాలతో ధ్వంసం చేసిన వెంటనే పూడ్చి పైపులైన్లు ఏర్పాటు చేయాల్సి ఉంది. కొన్ని చోట్ల పూడ్చకుండా కేవలం కంకర పౌడర్‌తో పూడ్చి వదిలేస్తున్నారు. పైపులైన్ల కోసం పొడవుగా తవ్విన గుంతలను సక్రమంగా పూడ్చకపోవడంతో బస్సులు, ట్రాక్టర్లు, ఇతరత్రా వాహనాలు అందులో కూరుకుపోతున్నాయి.

*కొన్ని చోట్ల సిమెంటు రోడ్లను ధ్వంసం చేసి మట్టితోనే పూడ్చివేస్తున్నారు. దీనిపై వాహనాలు వెళ్లడంతో అందులో కూరుకుపోయి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తవ్వించిన సిమెంటు రోడ్లపైన తిరిగి సిమెంటుతో చేయిస్తే ఎలాంటి సమస్య తలెత్తకుండా ఉంటుందని ప్రజలు వాపోతున్నారు.

నాణ్యతతో పనులు చేయిస్తాం

చౌదరిబాబు- మిషన్ భగీరథ పథకం, ఈఈ, బాన్సువాడ

సిమెంటు రహదారులు పాడవ్వకుండా పనులు చేయాలి. రహదారులను ఎక్కడైనా తొలగించినా ధ్వంసం చేసినా అక్కడ పనులు పూర్తి కాగానే రహదారిని గతంలో వేసిన మాదిరిగా తిరిగి నాణ్యతగా నిర్మించి ఇవ్వాలి. పనులు చేపట్టిన గుత్తేదారులు ఇష్టానుసారంగా సిమెంటు రోడ్లను ధ్వంసం చేసి వదిలిస్తే గుత్తేదారుడిపై తగిన చర్యలకు సూచిస్తాం. నాణ్యతతో పనులను చేయించి ఇచ్చేలా ఉన్నాధికారులు సూచించారు.

నాట్లు వేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి

బొప్పాస్‌పల్లి (నస్రుల్లాబాద్), న్యూస్‌టుడే: వరి నాట్లు వేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నాగేంద్రయ్య అన్నారు. గురువారం నస్రుల్లాబాద్ మండలం బొప్పాస్‌పల్లి విత్తన క్షేత్రంలో ఆయన నియోజకవర్గంలోని ఏఈవోలకు వరినాట్లు వేసే విధానంపై అవగాహన కల్పించారు. ఒకే వరుసలో నాట్లు వేసుకోవాలని, ఇలా వేయడంతో పాటు పలు జాగ్రత్తలు తీసుకుంటే పంట దిగుబడి పెరిగే అవకాశముందన్నారు. మండలంలోని మీ పరిధిలో ఉన్న కొంతమంది రైతులతో ఇలాంటి ప్రయోగం చేయించి, చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ చంద్రశేఖర్, క్షేత్రం ఇన్‌ఛార్జి ఏడీఏ సుధాకర్, ఏవో నరేంద్ర కుమార్, ఏఈవోలు పాల్గొన్నారు.

అవీ.. ఇవీ.. అన్నీ..

రుద్రూర్, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని ప్రయాణ ప్రాంగణాన్ని మెరుగుపరచాలని స్థానికులు కోరుతున్నారు. సరైన వసతులు లేక ప్రయాణికులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పలుమార్లు ప్రాంగణం గురించి అధికారులకు విన్నవించినా పట్టించుకోవడంలేదని ఆరోపించారు.

వర్ని, (రుద్రూర్): గ్రామాల్లో ఐహెచ్‌ఎల్ మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని మండల అభివృద్ధి అధికారి వేణుగోపాల్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గ్రామాల వారీగా మరుగుదొడ్ల నిర్మాణాల దశను నివేదిక రెండు రోజుల్లో కార్యాలయంలో సమర్పించాలని ఆదేశించారు.

వర్ని, (రుద్రూర్): మండల కేంద్రంలోని సత్యనారాయణపురం గ్రామపంచాయతీ పరిధి కోటయ్యక్యాంప్, వొడ్డెపల్లి, శ్రీనివాసకాలనీలో కుక్కల బెడదతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు.

అయ్యప్ప మాలధారణ స్వాముల ధర్నా

రోడ్డుపై భారీగా నిలిచిపోయిన వాహనాలు
డీఎస్పీ నర్సింహా రావు హామీతో విరమణ



డీఎస్పీతో వాగ్వాదం చేస్తున్న అయ్యప్ప మాలధారణ స్వాములు

నస్రుల్లాబాద్, బాన్సువాడ,న్యూస్‌టుడే: అయ్యప్ప మాలధారణ వ్యక్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వస్తే ఓ హెడ్ కానిస్టేబుల్ ఆ స్వామిపై చేయి చేసుకున్నాడని ఆరోపిస్తూ నస్రుల్లాబాద్ ప్రధాన రహదారిపై అయ్యప్ప మాలధారులు గురువారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ.. తను ఇచ్చిన ఫిర్యాదును ఫొటో తీసుకునే ప్రయత్నం చేయగా ఆ స్వామిపై చేయి చేసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. వెంటనే అతనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఘటన స్థలానికి చేరుకొన్న బాన్సువాడ డీఎస్పీ నర్సింహా రావు స్వాములను నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. హెడ్ కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకుంటామని స్వాములకు హామీనిచ్చిన వారు ధర్నాను విరమించలేదు. హిందువుల మనోభావాలు దెబ్బతినేలా ఆ కానిస్టేబుల్ ప్రవర్తించాడని, వెంటనే చర్యలు తీసుకోవాల్సిందేనంటూ పట్టుబట్టి రోడ్డుపై బైఠాయించారు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అప్పుడే హెడ్ కానిస్టేబుల్ అజ్మత్‌పై చర్యలు తీసుకోవాలని అర్డర్ కాపీ తయారు చేశామని స్వాములకు చూపించడంతో స్వాములు శాంతించి, ధర్నాను విరమించారు. గంటన్నర పాటు సాగిన ఈ ధర్నాతో రోడ్డుకు ఇరు వైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. అంతకు ముందు బాన్సువాడ నుంచి నస్రుల్లాబాద్ వరకు స్వాములు బైక్ ర్యాలీగా వచ్చారు. అనంతరం అయ్యప్ప మాలధారణ స్వాములు హెడ్ కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్సై అనిల్ రెడ్డికి ఫిర్యాదును అంద చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ నర్సింహా రావు మాట్లాడుతూ.. స్వాముల ఫిర్యాదును స్వీకరించామని, హెడ్‌కానిస్టేబుల్‌పై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నీటి ఇబ్బందులు తీర్చాలి



నాచుపల్లి గ్రామసభకు రాని అధికారులు, ప్రజలు

బుడ్మి, చిన్నరాంపూర్(బాన్సువాడ గ్రామీణం), న్యూస్‌టుడే: కాలనీలో నీటి ఇబ్బందులు తీర్చాలని గ్రామసభలో గ్రామస్థులు పేర్కొన్నారు. గురువారం మండలంలోని బుడ్మి, చిన్నరాంపూర్ గ్రామాల్లో సర్పంచులు గంగాధర్, అంజయ్య అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు రాము, రవి ఆదాయ వ్యయాలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు పలు సమస్యలను ప్రస్తావించారు. బుడ్మిలో రెండు సింగిల్ ఫేజ్ మోటార్లు, పైపులైన్ కొనుగోలుకు తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం పద్మ పాల్గొన్నారు.

మిర్జాపూర్(నస్రుల్లాబాద్): గ్రామాల అభివృద్ధికే గ్రామ సభలను నిర్వహిస్తున్నామని సర్పంచి బుద్దె పోశవ్వ అన్నారు. గురువారం నస్రుల్లాబాద్ మండలం మిర్జాపూర్ గ్రామంలో గ్రామసభను నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మంచినీటి సౌకర్యం కల్పించాలని, 9వ వార్డులో తాగునీటి సమస్యను తీర్చాలని ప్రజలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకవచ్చారు. ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను నిర్మించుకోవాలని అధికారులు ప్రజలకు సూచించారు. అంతకుముందు పంచాయతీ కార్యదర్శి యాదగిరి పంచాయతీ ఆదాయ, వ్యయాలను ప్రజలకు చదివి విన్పించారు. ఈ గ్రామ సభలో వార్డు సభ్యుడు బుద్దె గంగాధర్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

నాచుపల్లి(నస్రుల్లాబాద్):నస్రుల్లాబాద్ మండలం నాచుపల్లి గ్రామంలో గురువారం నిర్వహించాల్సిన గ్రామ సభ వాయిదా పడింది. గురువారం ఉదయం 10.30 గంటల నుంచి ప్రారంభం కావాల్సిన ఈ గ్రామ సభకు పంచాయతీ కార్యదర్శి సునీతతో పాటు కారోబార్, ఇద్దరు ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు మాత్రమే హాజరయ్యారు. దీంతో 12గంటల సమయంలో ఈ సభను వాయిదా వేస్తున్నామని పంచాయతీ కార్యదర్శి సునీత తెలిపారు.

జలాల్‌పూర్, తగిలేపల్లి, వర్ని, (రుద్రూర్): సమష్టి సహకారంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజా ప్రతినిధులు పేర్కొన్నారు. మండలంలోని జలాల్‌పూర్, కూనీపూర్, తగిలేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గురువారం గ్రామ సభలు నిర్వహించారు. ప్రారంభానికి ముందు రైతు సమన్వయకర్త ఇందూరు సాయిలు మృతికి సంతాపం తెలియజేస్తూ మౌనం పాటించారు. అనంతరం గ్రామంలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. భూ ప్రక్షాళన గురించి తహసీల్దార్ హరిబాబు తెలియజేశారు.

ఎత్తోండ,కొత్తపల్లి(కోటగిరి): ఉపాధి హామీ పథకంలో పని చేసిన వేతనం చెల్లించలేదని ఎత్తోండ, కొత్తపల్లి గ్రామాల్లోని కూలీలు అధికారుల దృష్టికి తీసుకుపోయారు. గురువారం ఎత్తోండ, కొత్తపల్లి, యాద్గార్‌పూర్, సుంకిని గ్రామాల్లో పంచాయతీ గ్రామ సభలు జరిగాయి. ఉపాధి హామీ పథకం కింద పనిచేసి మూడు, నాలుగు నెలలు కావస్తున్న తమకు కూలీ డబ్బులు చెల్లించలేదని కూలీలు వాపోయారు. తాగునీరు, పారిశుధ్య పనులపై దృష్టి సారించాలన్నారు. ఇందులో కొత్తపల్లి, ఎత్తోండ సర్పంచులు కల్యాని, ఆనంద్, కార్యదర్శులు బాల్‌రాజ్, సాయిలు పాల్గొన్నారు.

WANTED
Required M/F Marketing Executives & Team Leaders for Multi National Real Estate Company preferred. Any Marketing & Sales / Chits, LIC Insurance sector, any Networking Team Leaders, RMP, PMP Doctors Retd. / URS Employees, గృహిణులు మరియు నిరుద్యోగ యువతీ, యువకులు Govt. /PVT ఉద్యోగం చేస్తున్నవారు లేదా ఏదైనా వ్యాపారం చేస్తున్నవారు, పట్టుదల ఆసక్తిగలవారు మాత్రమే సంప్రదించండి.
Part / Full Time, Freshers also apply.
Q: SSC/ఇంటర్/డిగ్రీ/PG/MBA/B.Tech.
Freshersకు ట్రైనింగ్ ఇవ్వబడును.
Cell : 9908700525, 9059446140

(Dwaraka) https://t.me/telugudailynews